# గుప్తవిద్య

## ఒక పరిచయము
## *(COSMOGENESIS)*

H. P. బ్లావెట్స్కీ

Mission R.K
SSS-[illegible]
Phone: [illegible]74

డా॥ యం. శ్రీరామకృష్ణ M. Sc., Ph. D.

గుప్త విద్య - ఒక పరిచయము
డా॥ యం. శ్రీరామకృష్ణ, M. Sc., Ph. D.

ముద్రణ : 1996

ప్రతులు : 1000

వెల : రు. 25-00

ప్రతులు దొరుకుచోటు :—
M. శివరామారావు
21-2-102 Cloth Merchant
GUNTUR - 522 003

ముద్రణ :
నవోదయ ఆర్ట్ ప్రింటర్స్
పాలిమేర రోడ్,
చీరాల - 523 155



ఓం భూర్భువః స్వః

# "సనాతన సన్నిహితుడు"

షోడశ కళాపరిపూర్ణుడు, లీలా మానుషవిగ్రహుడు అవతార పురుషుడు అయి "కృష్ణం వందే జగద్గురుం' అనే జగద్గురు స్థానంలో "యోగ విద్య" ను మానవజాతి కందించిన శ్రీకృష్ణ భగవానుడు –

కులూలోయ అవబడే సూక్ష్మజగత్తు నుండి పరమ గురువులచే అందించబడిన 'గుప్తవిద్య' ను (Secret Doctrine) మానవ సమూహానికి అందించిన H. P. బ్లావెట్స్కీ

అమృతత్వాన్ని భూమి మీదకు దింపే ప్రయత్నమే 'సావిత్రి' గ్రంథ రూపంలో ఆవిష్కరింపజేసిన అరవింద మహర్షి

'ఆత్మకథ' రూపంలో ప్రతి వ్యక్తికీ తన ఆధ్యాత్మిక జీవితంలో చేయవలసిన జీవన సాధనలు – జీవిత లక్ష్యాలన్నీ వివరంగా అందించిన వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ట పండిత శ్రీరామశర్మ ఆచార్యగారు

వీరందరూ అనాటి నుండి నేటి వరకు దేశకాల పరిస్థితులకు అనువైన సాధనాలు, సందేశాలను మానవజాతికి అందిస్తూ ప్రతి వ్యక్తిలోనూ నిద్రాణంగా వున్న 'ఆత్మిక చైతన్యాన్ని' జాగృతపరచే పరమ రహస్యాలను అందించారు.

ఈనాటి యుగ సంధివేళలలో "గాయత్రి మంత్ర వైశిష్ట్యాన్ని" కుల, మత, జాతి జాతి లింగభేదం లేకుండా అందరూ అనుష్ఠానం చేయవచ్చనే పరమ సత్యాన్ని సాక్షాత్ గాయత్రీమాత "పురుషావతారంగా" మన మధ్య వెలసిన వ్యక్తి పేరే "పండిత శ్రీరామశర్మ ఆచార్య" ఆ పూజ్య గురుదేవుల మానస పుత్రుడుగా, నడచివస్తున్న సరస్వతీదేవి అవరపురుషావతారంగా పూజ్యగురుదేవులచే నిర్వహించబడిన "ప్రాణ ప్రత్యావర్తన ప్రక్రియ సాధన అందుకున్న ప్రజ్ఞాపుత్రుడుగా సనాతన సన్నిహితుడుగా, ఆత్మీయుడుగా తన నిష్కల్మషమైన ప్రేమను సర్వ మానవాళికి అందిస్తూ మన మధ్యనే 'ఆత్మలో ఆత్మయైన – చీకటిలో వెలు

గుగా - దుఃఖాలలో సంతోషాన్ని ప్రసాదించే ప్రేమమూర్తిగా ఆంధ్ర మాతకు అందించబడిన ఆధ్యాత్మిక తొలి వెలుగుకిరణంగా శ్రీ రామకృష్ణ మాష్టరు (R. K. గారు) ఈ అమూల్యమైన "గుప్తవిద్య ఒక పరిచయము" అనే గ్రంధాన్ని మనకందించడం మన భాగ్యం డాక్టరు శ్రీ రామకృష్ణ, M. Sc., Ph. D. గారు ప్రస్తుతము గుంటూరులోని T. J. P. S. కళాశాలలో రసాయనశాస్త్ర విభాగములో అధ్యాపకులుగా పని చేయుచున్నారు.

గురుదేవుల ఆత్మకథలో 3వ అధ్యాయంలో "బ్లావెట్స్కీ" చెప్పిన చెప్పినవన్నీ సత్యాలే" అనే వాక్యాన్ని ఉదహరించారు. ఆ సత్యాలు ఏమిటీ? అనే ఉత్కంఠతతో 'Secret Doctrine' పుస్తకమును చదువుటకు R K. గారు ఉపక్రమించారు. పాత్రులైన వ్యక్తులకు పరమగురువుల ఆశీస్సులు నిరంతరం లభ్యమవుతాయనేదానికి నిదర్శనంగా ఒకనాటి సాయంకాలము 'వీరు' శ్రీకృష్ణ దివ్యసమాజంలో (థియోసాఫికల్ లాడ్జి) మాష్టరు E. K. గారి (శ్రీ ఎక్కిరాల కృష్ణమాచారి) 'Secret Doctrine' తరగతులకు హాజరగుట తటస్థించింది. మాష్టరు E. K. గారితో పరిచయం లభించడం అదే క్షణంలో నాకు Secret Doctrine అర్థం కావటం లేదండీ అని వారితో చెప్పడం అలాగా! అని E. K. గారు నవ్వుతూ కరచాలనం చేసి అక్కడ గల వేదిక నలంకరించటం జరిగింది.

అదే రాత్రి శ్రీ మాష్టరుగారు ఇంటికి వచ్చి Secret Doctrine పుస్తకం తెరవటం ఆ అధ్యయనంలో ఒక్కొక్క తెర తొలగిపోతూ దాని లోని అంతరార్థములు బోధపడటం ఆ విధంగా ఆ గ్రంధాన్ని 72 గంటలపాటు నిర్విరామంగా చదవడం జరిగింది. తద్వారా దివ్య దర్శనం లభ్యమైంది. ఈ దర్శనానికి పరమ గురువుల ఆశీస్సులు లభించ డానికి కారకులు E. K. గారే. వారికి సర్వదా హృదయపూర్వక కృతజ్ఞ తాంజలులు అర్పిస్తున్నానని చెప్పారు శ్రీ R. K. గారు.

శ్రీ రామకృష్ణ మాష్టరుగారు భారత దేశములో 38 గురువుల వద్ద విభిన్న సాధనా ప్రక్రియలు ఆధ్యాత్మిక రహస్యాలను అభ్యసించారు. వారిలో శ్రీ పండిత గోపీనాథ్, శోభా మాతస్వామి, రామ్‌కిరణ్ జీ, భైరవ దుర్గా శ్రీ సూక్తి మొదలగు మహానుభావుల పరిచయముతో పాటు హరి



ద్వార్‌లోని శాంతికుంజ్, గాయత్రీతీర్థ్ వ్యవస్థాపకులు పండిత శ్రీరామ శర్మ ఆచార్యగారి దివ్య ప్రేరణలతో అనేక సాధనలు చేస్తూ అన్ని సంస్థలలో పని చేస్తున్న సాధకులకు ఆధ్యాత్మిక రహస్యాలను అందించే భాగంగా ఈ గుప్త విద్యను మేడం బ్లావెట్స్కీ, అనిబిసెంట్, మాష్టరు E. K. గారు ప్రవచించిన వేదికపైనే శ్రీ R. K. గారు కూడ Secret Doctrine గురించి ఉపన్యసించడం జరిగింది. అవతార పురుషులు, మహర్షులు, పరమగురువులు మానవజాతి నుద్ధరించే ప్రయత్నంలో వారందించిన సందేశాలలోని ఆధ్యాత్మిక రహస్యాలు విశ్వాంతరాళంలోని "సత్యం" ఒకటేనని, భాషలు వేరైన భావములు ఒకటేనని, సంస్థలు వేరైన లక్ష్యం ఒకటేనని, గురువులు వేరైన గమ్యం ఒకటేనని, శ్రీ రామ కృష్ణగారు 'గుప్తవిద్య' ను మిగిలిన అన్ని గ్రంథములలో గల సత్యా లతో Correlate చేస్తూ అనగా సమన్వయ పరుస్తూ వారిలోని అద్భుత మైన మేధాసంపదకు ఒక నిదర్శనంగా ఈ గ్రంధాన్ని ఆధ్యాత్మికాను రక్తి అభిలాషులకు అందించటం జరిగింది.

ఇట్లు,
రశ్మి

ఈ పుస్తక ముద్రణకు ఆర్థిక సహాయం అందించినవారు

గాయత్రీ పరివార్ – మార్కాపురం ప్రకాశం జిల్లా

గాయత్రీ పరివార్ – వేటపాలెం ప్రకాశం జిల్లా

శ్రీ Dr. P. సుబ్బారావు,
Retired Head of the Department of Chemistry
Sir C. R. R. Autonamous College, ELURU



## పాఠకులకు ……

నేడు అనేక విభిన్న, వ్యతిరేక అర్థముల నిచ్చే మాట ఆధ్యాత్మికత [Spiritualism] అనేక మంది భక్తులు మహర్షులు మానవజాతిని అభ్యుదయ మార్గమున నడిపించిన మహామానవులు, వైజ్ఞానికులు, సిద్ధపురుషులు మొదలగు వారందరి జీవితాలు మానవజాతికి అందించే సందేశమే ఆధ్యాత్మికత లేక గుప్తవిద్య వారందరి జీవిత విధానాల ని అతి ముఖ్యమైన మౌలిక సిద్ధాంతాలను కనుక తెలుసుకునుటకు ప్రయత్నిస్తే వాటన్నిటిని మూడు రకములుగా వర్గీకరణ చేయవచ్చు. అవే The Theosophical Society యొక్క 3 ప్రధాన లక్ష్యములు. వాటినే మన భారతీయ సంస్కృతిలో వేదాలుగా తెలిపారు అవి —

1) విశ్వ సౌభ్రాతృత్వము కొరకు జాతి, మత, కుల, లింగ వర్ణ భేదములకు అతీతముగా ఒక కేంద్రమును స్థాపించుట దీనినే మన ఋషుల భాషలో విజ్ఞానమయ కోశ జాగరణ లేక అనాహత చక్ర జాగరణ లేక సోహం సాధన లేక అజపా గాయత్రి అంటారు.

2) అన్ని ధర్మ (Religion), దర్శన (Phylosophy), వైజ్ఞానికత (Science) ఏ ఆలోచనా సరళులను తులనాత్మక అధ్యయనము చేసి వాటి మధ్య సమన్వయము స్థాపించుట. దీనినే ఋషులు సూర్యకిరణ విజ్ఞానము లేక గాయత్రీ మంత్రము అన్నారు. మననము లేక ధారణ చేయుటచే రక్షించేది కనుకనే గాయత్రి మంత్రము

3) ప్రకృతిలోనూ వ్యక్తిలోను నిబిడీకృతమైవున్న శక్తులను అర్థము చేసుకుని అభివృద్ధి పరచుకొని సవ్యమైన ఉపయోగం చేసుకొనుట దీనినే మన వేదసంస్కృతి, యజ్ఞము అని తెలిపినది. యజ్ఞవిద్య అనగా సూక్ష్మజగత్తు లేక ఊహలలో ఉన్న సంకల్పములను దృగ్గోచర స్థితికి దీసుకుని వచ్చుట.

హిమాలయాలలోని సిద్ధపురుషుల ప్రేరణతో స్థాపించిన ఈ Theosophical Society యే నేడు ప్రపంచములో చూస్తున్న అనేక మంది సిద్ధపురుషులను, గురువులను, ఆ క్షేత్రీయ అవసరాలను బట్టి పంపిస్తూ ఉంటుంది. కానీ ఏ గురువైనా పైన చెప్పిన 3 లక్ష్యములలో ఒకటినైనా లేక అన్నింటిని తన అనుయాయులకు బోధించ ప్రయత్నము చేస్తూ ఉంటాడు. ఈ పుస్తకము అతి పురాతన ఋషి పరంపర నుండి నేడు మార్గదర్శనము చేస్తున్న ఆధ్యాత్మిక, వైజ్ఞానిక, సామాజిక రంగాలలో నాయకుల యొక్క క్రియాకలాపాల మధ్య సమన్వయము సాధించగలిగే దృష్టికోణము ఏర్పరుస్తుందని ఆశిస్తూ ఉన్నాను.

మీ
శ్రీరామకృష్ణ



# H. P. బ్లావెట్స్కీ – ఒక పరిచయము

హెలేనా పెట్రోవ్నా బ్లావెట్స్కీ 19వ శతాబ్దపు చివరి పాదములో పుట్టిన అద్భుతమైన వ్యక్తిత్వములలో ఒకరు. ఆవిడ అసత్యాన్ని ఛేదించే ధర్మములో కానీ, విజ్ఞానములో కానీ దర్శన మనో శాస్త్రాలలో కానీ, చూపిన అసమాన ధైర్య సాహసాలు ఆనాటి సమాజానికి రుచించలేదు. కానీ మెల్లి మెల్లిగా సంవత్సరాలు గడుస్తున్న కొద్దీ ఆవిడ వాక్యముల లోని, రచనల లోని సత్యము బహిర్గతమవుతోంది.

హెలీన పెట్రోవ్నా హన్ 30/31 అర్ధరాత్రి 1831 జూలై నెలలో ఎకటిరినోస్లోవ్ అనే దక్షిణ రష్యా గ్రామములో జన్మించింది.

హెలీనా చాలా మొండిగా ఉండే పిల్ల ఆవిడ వంశము ఒక విధముగా రష్యా చరిత్ర అని చెప్పవచ్చు. చిన్నతనము నుండీ హెలీనా క్రాంతికారి గుణములను ప్రదర్శిస్తూ సంప్రదాయాలను విరోధిస్తూ ఉండేది. కానీ తన క్రియా కలాపాలు తన కుటుంబ గౌరవానికి ఏ విధమైన హాని కలుగకుండా చూసుకునేది హెలీనా బాల్యము సరాటోవా గ్రామానికి చెందిన తన బామ్మ, తాతల సంరక్షణలో జరిగింది ఫదీఫ్ అనే పేరుగల ఆమె తాత ఆ ప్రదేశానికి గవర్నర్‌గా పనిచేస్తూ ఉండేవాడు.

చిన్నప్పటి నుండీ ఆవిడ అదృశ్య శరీరధారులతో మాట్లాడుతూ ఉండటము అనేక మంది గమనించారు. తన పుట్టిన ఉచ్చ వంశమున కనుగుణముగా ఆమె చదువు సాగింది. సంగీతంలో నిధి, వైజ్ఞానికంగా ఆలోచించే దృక్పథము అలవడింది.

1848 లో 17 ఏళ్ళ వయస్సులో తన కంటే చాలా అధిక వయసు గల జనరల్ నైస్ఫోరే బ్లావెట్స్కీ అనే ఎరివాన్ ప్రాంతపు గవర్నర్‌తో ఆమె వివాహం జరిగింది. దీనికి అనేక కారణాలు చెప్పబడుతున్నా ఈ వివాహము ఆమెకు ఇష్టము లేదని స్పష్టముగా తెలుస్తోంది. 3 నెలల తరువాత తన భర్త గృహము నుండి తప్పించుకుని తన ఇంటికి తిరిగి వచ్చింది. మళ్ళీ జనరల్ బ్లావెట్స్కీ దగ్గరకు పంపించేస్తారేమో అనుకుని

ఆవిడ అనేక సంవత్సరాలతో పాటు దేశసంచారము అనేక క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ చేసింది. ఆమె తండ్రి దానికి కావలసిన అర్థిక సహాయము చేసేవారు.

1851 లో హెలీనా, అప్పుడు మేడమ్ బ్లావెట్‌స్కీ లేక H. P. B. అని పిలువబడే ఆవిడ మొదటిసారిగా తన ఆధ్యాత్మిక గురువును, భౌతికంగా కలుసుకుంది. ఆయన అతి చిన్నతనములో ఆమె చేసే ప్రమాదకర పరిస్థితుల నుండి రక్షించారు. ఆయన సంరక్షణలో అనేక ప్రాకృతిక శక్తులను, రహస్యవాద ఆధ్యాత్మిక సిద్ధులను పొందగలిగింది. హిమాలయాలలో అత్యధిక భాగం గడిపి అక్కడి గుహలలో అతి ప్రాచీన పరమ గురువుల గ్రంథములను చదివి సాధనలు చేసి అనేక అంతర్ తలాల రహస్యాలను జీవితమును అర్థము చేసుకుంది. ఈ సాధనలోని ఆధ్యాత్మిక విద్యను ఆవిడ "The Voice of Silence" అనే పుస్తకములో తెలిపింది.

1873 లో తను దేనికొరకు ప్రశిక్షితురాలైనదో ఆ పని చేయుటకు U. S. A. చేరుకుంది ఒక అపరిచిత రష్యన్ స్త్రీ అమెరికాని మాత్రమే కాక సంపూర్ణ ప్రపంచంలో ఒక ఆధ్యాత్మిక ఉత్తుంగ తరంగము లేవదీయుటానికి వెళ్ళినప్పటికీ అది అసంభవమే అని ఆనాడు అనిపించింది. ఆనాటి వైజ్ఞానికులకు ఆధ్యాత్మిక విషయములలో జరిగే మోసాలను పక్కకుపెట్టి సత్యాన్ని తెలుసుకోవటానికి ఆవిడ రెండు విధానాలు అవలంబించింది.

1. తనకున్న ఆధ్యాత్మిక శక్తులను ప్రదర్శించుట;
2. అతి ప్రాచీన జీవితపు లోతులను తరచి విప్పి చెప్పగలిగే జ్ఞానము పరమ గురువుల చేత రక్షించబడుతూ ఉందని, దానిని సురక్షితముగా పరమార్థ ప్రయోజనముల కొరకు ఉపయోగించే సత్పాత్రులకు మాత్రమే ఇవ్వబడుతుందని తెలిపింది. వారినే Masters అనీ సిద్ధపురుషులనీ, అగ్రజులనీ, చోహాన్స్ అనీ ఆధ్యాత్మిక పరంపరనీ చెప్పబడినది.



తాను చెప్పిన విషయములను నిరూపించుటకు 1877 లో 'Isis Unvailed' అనే రచన, 1888 లో "The Secret Doctrine" అనే గ్రంథము ఆమె గురువుల చేత అందివ్వబడినది.

H. P. B. ని అమెరికాకి పంపించుటలో ఇంకొక ముఖ్యమైన పని ఏమిటి అంటే ప్రపంచాన్ని నడిపించే నియమాల యొక్క జ్ఞానాన్ని ఒకచోటికి చేర్చి అందచేయుట ఈ పనిచేయటానికి అప్పటి సమాజములో విశిష్ట పేరు ప్రఖ్యాతులు గల కల్నల్ హెన్రీ స్టీల్ అల్కాట్ సహకారము తీసుకోమని గురువుల ద్వారా ఆమెకు నిర్దేశము ఇవ్వబడినది. ఆల్కాట్ కూడా H. P. B. లాగే పరమ గురువుల పని చేయుటకు ఎంతటి త్యాగానికైనా వెనుకాడలేదు. 1875 లో 3 ప్రధాన లక్ష్యములతో "The Theosophical Society" స్థాపించబడింది. అది —

1. జాతి, మత, లింగ, వర్ణ, భేదము లేకుండా సంపూర్ణ మానవ జాతి ఒక విశ్వ సౌభ్రాతృత్వ భావనకి కేంద్ర బిందువు అవ్వాలి.
2. ధర్మము, దర్శనము, విజ్ఞానముకు మధ్య సమన్వయము స్థాపించుట
3. ప్రకృతిలోని, మనిషిలోని గహన అంతరాళాలలో దాగిఉన్న శక్తులను బహిర్గతము చేయుట.

వీరిరువురు 1879 లో భారతదేశమునకు వచ్చి తమ సంస్థకు అతి గట్టి పునాదులు వేయగలిగారు. ఈ సంస్థ యొక్క విశాల దృక్పథము సుస్పష్ట ఆలోచనా సరళి, హేతుబద్ధమైన ఆధ్యాత్మిక వివరణ మానవ సేవలో అభిరుచిగల అనేక మందిని అనేక దేశాలలో ఆకర్షించింది. H. P. B. పరమ గురువుల ద్వారా విజ్ఞానాన్ని ఏకత్రితము చేసుకుంటూ పుస్తకరచనలో ముఖ్యముగా "The Secret Doctrine" అనే ఉద్గ్రంథాన్ని రాస్తూ ఉంటే కల్నల్ అల్కాట్ మీద సంస్థను అభివృద్ధి చేసే బాధ్యత పడింది. సహజంగానే వీరు అనేక అభాండాలకు గురి అయ్యారు ముఖ్యముగా H. P. B. కానీ వారిరువురూ పరమ గురువుల కొరకు ఎంత గొప్ప త్యాగమునకు వెనుకాడలేదు. 'The Secret Doctrine' ముందు

మాటలోనే H. P. B ఇలా వ్రాసింది. 'తిట్లకు ఈవిడ అలవాటు పడియే యున్నది. చరిత్ర మీద అపవాదులు ఆవిడకు ప్రతిరోజూ అనుభవము లోకి వస్తూనే ఉన్నాయి. అతి తీవ్ర దూషణ ఈవిడ చిరునవ్వుతో మౌన ముగా స్వీకరిస్తుంది.

1887 నుండి 1891 మధ్య కాలము ఆవిడకి చాలా అనుకూలముగా చెప్పవచ్చు. ఆవిడ మీద అనేక అపవాదులు సమసిపోవటము మొదలు పెట్టాయి. నిరంతర రచనలే కాక, అప్పటి Theosophical Society President కల్నల్ ఆల్కాట్ అనుమతితో Theosophical Society రహస్య సమావేశాలు మొదలు పెట్టి, దానిలో చేరిన 1000 మంది పైగా సభ్యులకు విశిష్ట సాధనలు ఇవ్వబడి తరువాతి కార్యక్రమాలు అందిపుచ్చు కునేట్లు జేసింది.

Secret Doctrine లో 1) విశ్వనిర్మాణ ప్రక్రియ 2) మానవ జాతి నిజమైన చరిత్ర 3) ప్రపంచ పురాణ ఇతిహాసాలలో సాంకేతిక కథ లలోని రహస్యాలను తెలుసుకునే విధానము 4) తీవ్ర బుద్ధి గలవారికి ప్రకృతిలోని ఆధ్యాత్మిక వైజ్ఞానిక రహస్యాలను తెలుసుకొనే మార్గము చెదురు మదురుగా ఇవ్వబడ్డాయి. ఇవన్నీ కూడా మహాత్ముల ప్రస్తుత కాలములో ఇవ్వదగిన రహస్యాలనే ఎన్నుకుని ఇచ్చారు. వీటిని అనుభూతిలోకి పొందలేనంత వరకు ఇవి రహస్యాలే


H. P. B. 1891 May 8న తన శరీరాన్ని వదిలి పెట్టారు. తన వారసత్వముగా ప్రపంచానికి ఎప్పుడూ ఎవ్వరూ ఇవ్వని అత్యద్భుత ఆలోచనా సముదాయాన్ని అంద చేసింది. అనేక వేల సంవత్సరాల బట్టి మూసి ఉన్న రహస్య ద్వారాలను తెరిచింది. మానవునికి, ప్రకృతికి ఉన్న అనుబంధాన్ని తెలిపింది. పృథ్వి గ్రహమును పరిరక్షిస్తూ నిరంతరము మార్గదర్శకులుగా పనిచేస్తోన్న సిద్ధ పురుషుల మండలికి ఆమె ప్రత్యక్ష సాక్షి కొన్ని వేల మందికి ఆమె జ్యోతిని చూపించే ఆదరణీయ మైన వ్యక్తి



# ముఖచిత్ర వివరణ




పై నక్షత్రము (నక్షత్రము) ను పరిశీలించిన, దానిలో ఐదు త్రిభుజములు వాని మధ్య (సంరక్షణలో) ఒక పంచ భుజిని గమనించ వచ్చును. ప్రతి త్రిభుజములోవున్న మూడు రేఖలు మన జీవితములో త్రిపుటీకరణ (ఆధిభౌతికము, ఆధిదైవికము, ఆధ్యాత్మికము లేక దేవ మాత, వేదమాత, విశ్వ మాత) యొక్క అవసరాన్ని తెలుపుతాయి. ప్రతి త్రిభుజములో




A = ప్రధానశీర్షము
(పరబ్రహ్మ స్థానము)
A B = ఆధిభౌతికము
A C = ఆధిదైవికము
B C = అధ్యాత్మికము

A పరబ్రహ్మ స్థానమును, A B, A C లు వరుసగా ఆధిభౌతిక (దేవమాత) అధిదైవిక (వేదమాత), ఆధ్యాత్మికము (విశ్వమాత) అను

తెలుపుతాయి. A నుండి B కి, మరియు C కి వచ్చేదిశ సృష్టిని తెలియ జేసే; B నుండి మరియు C నుండి A కి వేరే దిశ లయాన్ని తెలియ జేస్తాయి. B C రేఖ పై రెండు శక్తులను (అ భౌ, ఆ. దై.) వినియోగించుకొనుటను తెలియ చేస్తుంది. అట్లు జరిగినంతకాలము యీ విశ్వ సంచాలనము జరుగుతూ వుంటుంది. పైన చూపబడిన ఐదు త్రిభుజాలు విశ్వము యొక్క 5 అక్షాలలోను వ్యాపించియున్నాయి. లేక 5 అక్షాలను సూచిస్తాయి. ఒక 6వ వటమైన పంచభుజ (పృథ్వీలోకము) తన చుట్టునావరించియున్న 5 అక్షాలు-అంటే 5 దిశల నుండి ఐదు అంశములను (పంచీకరణము) గ్రహించి; తన పరిధిలోవున్న మన జీవితాలను ప్రభావితం చేస్తుంది. అందువలన మానవుడు యీ పృథ్వీలోకము నుండి ఉద్ధరింపబడుటకు తప్పనిసరిగా పంచకోశ సాధనను చేసి; తనకు ఊర్ధ్వ ముఖముగా (కొట్టవిలువుగా) వున్న 1వ త్రిభుజ మార్గములో ప్రయాణించి; తిరిగి పరబ్రహ్మను చేరుతాడని పై పటము తెలియ చేస్తుంది. అయితే ఆ మార్గంలో (ఉత్తరాయణమార్గము) ప్రయాణించవలెనంటే, మన ఆలోచనలను ఉన్నతంగా ఉంచుకోవలసిన అవసరాన్ని తెలియ చేయడానికే 1వ త్రిభుజము ఆ దిశలో వుంటుంది.

పైన చెప్పినట్లు ఉన్నతమైన ఆలోచనలు కలగాలంటే మానవుడు ఉన్నతాదర్శాలతో జీవితాన్ని నడపాలి అట్టి ఆదర్శాలు కల్గిన ఒకే ఒక విషయం; యీ విశ్వంలో "అగ్ని" మాత్రమే. అగ్ని అనగానే మనకు గుర్తు వచ్చేది అగ్నిసూక్తం. అందులో అగ్ని = సూర్యుడు అని నిరూపింపబడినది. కాబట్టి అట్టి ఉన్నత ఆదర్శంతో జీవితాన్ని గడపాలి అంటే మన లోనికి ఆ అగ్ని లేక సూర్యుని లక్షణాలను దింపుకోవలసివుంటుంది సూర్య విజ్ఞానమును బాగుగా అర్థము చేసికొని; ఆ సూర్యోపాసన చేయడం వల్లనే యిది సాధ్యమౌతుంది. సూర్యోపాసననే సవితోపాసన అని కూడా అంటారు. సూర్య విజ్ఞానము ద్వారా సూర్యోపాసన అంటే తిరిగి "గాయత్రీ విద్య" లోనికి వస్తాము. సారాంశముగా పై పటము గాయత్రీ విద్యను బోధిస్తుంది. మాష్టర్ ద్వాలాకూల్ తన "Treatise on cosmic Fire" అనే గ్రంధంలో From son to sun అనే సూక్తి ద్వారా యిదే విషయాన్ని లోకానికి తెలియజేశారు. పుత్రుడు



(జీవుడు) సూర్య (అగ్ని) డంతటివాడు కావలెను. దానికి యేకైక మార్గము "గాయత్రీ మంత్రోపాసన"

ఉన్నతాదర్శాలతో జీవితాన్ని గడుపుట, అనే విషయాన్ని వివరించడానికే పరమపూజ్య గురుదేవులైన వందిత శ్రీరామశర్మ ఆచార్యగారు కూడా యీ అగ్నిని (గాయత్రిని) సద్బుద్ధిదాయిని అని యన్నారు. అట్టి సద్బుద్ధిని ప్రతి ఒక్కరు అలవరచుకుంటే, యీనాడు మనలో యేర్పడిన మానసిక కాలుష్యమంతా నివారింపబడి, విశ్వకల్యాణం జరుగుతుందని; ఉపన్యాసాల ద్వారా, అనేకమైన రచనల ద్వారా తమ జీవితకాలమంతా ఘోషించారు.

మేడమ్ బ్లావెట్స్కి కూడా తన Secret Doctrine (గుప్తవిద్య) లో గాయత్రీ విద్యను ప్రబోధించారు. అట్టి గాయత్రీ విద్యతో తన సాధనా ఫలితాన్ని "సమన్వయము" చేస్తూ సాంకేతికంగా పైన చూపబడిన నక్షత్రపటమును మనకు అనుగ్రహించారు.

జగద్గురువైన శ్రీకృష్ణుడు గూడా యీ గాయత్రీ విద్యను "ఊర్ధ్వ మూల మధశ్శాఖం ...." (గీత 15 అధ్యా॥ 1వ శ్లో॥) అనే శ్లోకము ద్వారా మానవాళికి బోధించారు.

అట్టి ఆధ్యాత్మిక గురువులంతా యీ గాయత్రీ విద్య యొక్క ప్రాముఖ్యాన్ని వారివారి కాలాలలో తాము ఆచరించి,ప్రచారం చేశారు.

పాఠకులంతా, పై పటము:నకు యివ్వబడిన వివరణను బాగుగా అర్థము చేసికొని, దానిని గాయత్రీ విద్యతో అన్వయము జేసికొని, తమ సాధనా తీవ్రతతో ఆధ్యాత్మిక ఉన్నత శిఖరాలను అధిరోహింతురు గాక!

— స్వస్తి —

– B. G. M. ప్రసాద్
గాయత్రీ పరివార్, పేటపాలెం

ఓం

# అవతారిక

కృష్ణం వందే జగద్గురుమ్ :-

విజ్ఞానము అనగా పదార్థము గురించి అధ్యయనము, ఈనాడు చాల ప్రముఖ పాత్ర వహించటమే కాక, వైజ్ఞానిక దృష్టి కోణములేని ఏ విషయమును స్వీకరించలేని స్థితికి వచ్చాము. కేవలము నమ్మకము మీద ఆధారపడ్డ ఆధ్యాత్మికత తన అస్తిత్వాన్ని కోల్పోయే విషమ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఆధ్యాత్మికత తిరిగి మానవజాతి జీవిత విధానం మార్గదర్శక సూత్రంగా (Guiding Principle) తిరిగి ప్రతిష్ఠాపించబడాలంటే ఆధ్యాత్మికత తన విలువలను, గౌరవాన్ని చాల పెంచుకోవాలి.

ముందుగా ఆధ్యాత్మికత అంటే ఏమిటో తెలుసుకుందాము. ఆధ్యాత్మికత ప్రకారంగా ప్రకృతిలో రెండు శక్తులు పని చేస్తుంటాయి.

1) జీవితము (Life) 2) పదార్థము (Matter)

జీవితము తన పరిధిని పరిమితం (సీమంతం) చేసుకుంటూ, చేరుకునే అత్యంత చివర దశను "పదార్థము" అని అన్నారు. ఒకే వస్తువు యొక్క ఒక ధృవము జీవిత సూత్రము (Life Principle) అయితే రెండవ ధృవము పదార్థము. పదార్థము పూర్తిగా Life Principleగా మారక ముందు జరిగే క్రమిక వికాసాన్ని చేతనత్వ వికాసము (Evolution of Consciousness) అని అంటాము. జీవితం ప్రకటీకరించబడితే చేతనత్వం వికాసం చెందుతూ వుంటుంది.

మన ఆధ్యాత్మికత ప్రక్రియలోని 'అవతార' ప్రకటీకృతమైన జీవితం యొక్క చేతన, తన వికాస శ్రేణిలో కీలకమైన 10 క్రమగత మెట్లు గలవని తెలుపుతోంది. వీటిలో 7వ మెట్టు వరకు చేతనత్వంమీద పదార్థము తన అధికారాన్ని నెరపుతూ చేతనత్వానికి దిశను ఇచ్చే బాధ్యతని ప్రకృతే

గైకొంటుంది. (అనగా పదార్థములో వికాసము చెందుతున్న చేతనత్వము పూర్తిగా ప్రకృతి ఏర్పరచని మూసతోనే ( Mould లోనే) జరుగుతుంది) కృష్ణావతారం వచ్చేసరికి జీవితంయొక్క ప్రకటీకరణ[Manifestation]లో పదార్థము, చేతనత్వము సంతులనమొంది వికాస ప్రక్రియా ఒకసక్రియ సమతా స్థితిని చేరుకుంటుంది. (Dynamic Equilibrium) అందువలన లోపల నుండి జీవితము నూతన ప్రేరణలకు కల్గించక పోతే ఈ సమతా స్థితి అనంతకాలంపాటు కొనసాగుతూనే వుంటుంది. దీనికి అంతు వుండదు పరిధిని వుండదు. ఈ స్థితినే "జన్మ మృత్యు చక్రము"ని Life - death Cycle) చెబుతూ వుంటాము. తొలి-తుది బిందువులను పట్టుకోలేము. ఈ స్థితి రామావతారంలో, రాముని, శరీర త్యాగముగా చెప్పబడింది. అందువల్లనే మానవ శరీరంలో ఈ జన్మ-మరణ చక్రము నుండి బయట పడుట పరమావధిగా తెలియచేయబడినది.

పదార్థము నుండి మార్గదర్శకత్వాన్ని పొందుతున్న జీవితం కృష్ణావతార ప్రక్రియలో మొట్ట మొదటిసారి తన నుండి తాను ప్రేరణను పొందుతుంది.

"మనయేవ మనుష్యాణాం కారణం బంధ మోక్షయోః" - అనగా సంతులనంలో నున్న జీవిత శక్తులలో ఒక మహాభారత సంగ్రామం మొదలయ్యి క్రమ క్రమంగా ప్రకృతిని జీవితం స్వాదీన పరచుకోవాలి దీనికి కావలసిన దిశా నిర్దేశిక సూత్రాలనిచ్చే కేంద్రానికి (Conscious Centere) పరిపూర్ణ అవతారమని (Sree Kirshna Conscious) పేరు రామావతారం వరకు ప్రకృతికి లొంగిన జీవితము మొట్ట మొదటిసారి ప్రకృతిలోని చీకటిని దూరం చేసుకోవటానికిప్రయత్నాలు మొదలుపెడు తుంది. అందువల్లనే "కృష్ణం వందే జగద్గురుం" అనేమాట అవతారం అనేమాటతోపాటు మొట్ట మొదటిసారి గీతలో కనిపిస్తుంది.

సుమారు 5000 సం॥ క్రిందట జరిగిన ఈ అద్భుత చేతనత్వ వికాసంలోని మెట్టు (Step) తన కార్యక్రమాన్ని అప్పటి వరకూ ప్రచారంలోనున్న 'అస్త్ర విద్యను' నిర్మూలించటంతో ప్రారంభించింది. 'అస్త్ర విద్య' అనగా వాక్ శక్తే. ఈనాడు యంత్రాలతో చేసుకుంటున్న చమ



త్కారాలన్నీ ఆనాడు వాక్ శక్తితోనే జరిగి పోయేవి. వాక్శక్తియొక్క సార్వజనీనమైన ప్రయోగాన్ని అరికట్టక పోతే (Life Principle) జీవితంయొక్క స్పర్శ అవ్యక్త మనోమయ పరిధి నుంచి (From the Plane of Formless Mind) స్థూల జగత్తుకు దిగలేదు. అందువల్ల అస్త్ర విద్యను కీలితం చేయవలసిన అవసరం ఏర్పడింది. కీలితం చేయడమే తప్ప విద్యను నాశనం చేయడమనేది గురువుల సాంప్రదాయం కాదు. అందువల్ల భగవద్గీతలో దైవ ప్రకృతి నిర్మాణము, తద్వార తిరిగి అస్త్ర విద్యను పొందే మార్గాన్ని స్పష్టంగా నిర్దేశించలేదు.ఇంగితం మాత్రమే చేశారు. దీనికి కర్మ, జ్ఞాన, భక్తియోగాల సమన్వయమే మార్గమని చెప్పి వదిలేశారు. ఆనాటి నుండి ఈనాటి వరకు ఏ స్థాయిలో ఏ దేశంలో నైనా ఆధాత్మిక గురువుల చేతనత్వాలన్నీ కూడ శ్రీ కృష్ణ చేతనత్వం తోనే ప్రేరణను పొందుచున్నవి. అందుచేత గురువులు ఏ మార్గాన్ని నిర్దేశించినా, ఏ విధి విధానాన్ని అవలంబించమని తన శిష్య బృందాలకు ఆజ్ఞాపించినా, తెలిసో తెలియకో ఉద్దేశం మాత్రం ఒక్కటే. అవ్యక్త మనోమయ క్షేత్రంలో ఉన్న ఆ "ఆదిశక్తి" భూమి వరకు దిగి వచ్చి ఈ ప్రకృతిని దైవీ ప్రకృతిగా మార్చడమే లక్ష్యం

ఈ లక్ష్యాన్ని మనం మూడు అంచెలలో పొందుతాము.

1. తమసోమా జ్యోతిర్గమయ ।

అంధకారంలో నుండి వెలుగులోనికి తీసుకొని వెళ్ళు

క్రీ॥ శ॥ 17వ శతాబ్దంలో కాంతియొక్క అధ్యయనము, కాంతి యొక్క వికాస స్వభావాన్ని తెలుసుకునే ప్రయత్నాలు. అగ్నియొక్క విభిన్న ఉపయోగాలు,అగ్నిని ఉపయోగించి ధాతువులను శుద్ధిచేయుట, కొత్త కొత్త పదార్థాలను తయారు చేయుట. ఆ ఆత్మశక్తి వెలుగుయొక్క అభివ్యక్తీకరణే. అందువల్ల మన మందరము కూడా ఒకే అగ్నిశిఖలోని విభిన్న వెలుగులుగా గుప్తవిద్య (Secret Doctrine) తెలుపుతుంది.

"Lift thy Head O LANOO, Dust thow See One,or Count less light above thee; burning in the dark mid-night Sky?"

"I sense one flame, O Gurudeva, I see Countless undetached sparks shining in it........"

మెల్ల మెల్లగా ప్రకృతిలోకి, జడములోకి దిగి వస్తున్న ఆ ఆత్మ శక్తి ప్రభావము ఈనాడు ప్రతిరోజు రాత్రి వెలుగుతున్న అనేక దీపాలలో గమనించవచ్చు. మహాభారతంలో ప్రకృతిలోకి ఈ అగ్నితత్వ అవతరణకు ద్రోణాచార్యుడు చేసిన కృషిని బహుకొద్దిమంది మాత్రమే గుర్తించి వుంటారు.

మహాభారతంలో ద్రోణాచార్యుని అసలు పాత్ర :-

పంచ తత్వాలకు (పాండవులు), పంచ తత్వాలలో నిబిడీకృతమై యున్న అనేక కుసంస్కారాలకు (కౌరవులు) ద్రోణాచార్యుడు గురుత్వం వహించాడు. శ్రీకృష్ణుని సమకాలీకుడైన ఈ గురువు సహజంగా నే శ్రీకృష్ణుని కార్యక్రమంలో తన పాత్రను పూర్తిగా వహించాలి. అందువల్ల అగ్నివిద్య నుండి (యజ్ఞకుండము నుండి) ఉత్పన్నమైన దృష్టద్యుమ్న, ద్రౌపదిల కృషి, పంచ తత్వములలో నున్న కుసంస్కారాలను పెకలించి వేయుటకు చేసే ప్రయత్నములలో, శిఖండి కథలోను, దృష్టద్యుమ్నుని చేతిలో చనిపోవుటకు అస్త్రాలను సన్యసించుటలోను, ద్రౌపది అర్జునుల పరిణయంలోనూ, ఏకలవ్యుని అస్త్రవిద్యను నిషేధించుటలోను కుంభ సంభవుడైన ద్రోణాచార్యుని అతి విశిష్టపాత్ర జగద్గురువు కార్యక్రమాలకు ఎలా తోడ్పడిందో తెలుపుతుంది.

ఈ ప్రక్రియ, యజ్ఞవిద్య, అగ్నివిద్య అన్నీ కూడా అంధకారంలోని ప్రకృతిని వెలుగులోనికితీసుకొనివచ్చే సామూహిక ప్రయత్నాలు (Group Efforts) అప్పటి నుండి ఇప్పటి వరకు Edison ద్వారా విద్యుద్దీప పరిశోధన - అది ఈనాడు సామూహిక ఉపయోగములకే కాకుండా ప్రపంచమంతా వ్యాపించుట, తమ సోమా జ్యోతిర్గమయం క్రిందకి దిగి వచ్చే ప్రక్రియయే.



2. అసతోమా సద్గమయా :-(Leed me from unreal to real)

ప్రకృతిలోని అనేక పదార్థాలు భిన్న భిన్న గుణాలు, ధర్మాలు, కలిగినట్లు అనిపించినా ఇవన్నీ గూడ ధన (Postive) ఋణ (Negative విద్యుదావేశాల విభిన్న నిష్పత్తులో కలయిక మాత్రమేనని ఆధునిక విజ్ఞానం (Modren Science) నొక్కి చెపుతుంది. గుప్తవిద్య ఈ సంపూర్ణ భువనావళి నిర్మాణానికి Cosmic Electri City (Fohat) కారణమని ఈనాడు వైజ్ఞానికులు పట్టుకున్నారు. ఈ విరాట్ విద్యుత్ చేతనత్వపు అతిసూక్ష్మ కణమని తెలుపుతోంది. 19వ శతాబ్దపు విద్యుత్‌శాస్త్ర చమత్కారాలన్నీ ఆత్మశక్తియొక్క అవతరణ ప్రకృతిలో జరుగుట వలన అసతోమా సద్గమయ వేపు వెళ్ళే శక్తిధారను తెలియ చేస్తోంది. దాని భౌతిక అవతరణ తెలుపుతోంది.

3. మృత్యోర్మా అమృతంగమయ : (Lead me from death to Immortality)

నిస్త్రాణంగా, నగణ్యంగా, శక్తిహీనంగా ఎందుకూ పనికిరాని అతి సూక్ష్మకణంలో నుండి స్వచ్ఛందంగా ఏ బాహ్య పరికరము యొక్క సహాయము లేకుండా నిరంతరము వెదజల్లబడుతున్న Radio ధార్మిక కిరణాలు ప్రతి పరమాణువులో నున్న అనంత శక్తి సామర్థ్యాలు కీ॥ శ॥ 20వ శతాబ్దపు తొలిదశలో ప్రకటీకృతమయ్యాయి. ఆత్మశక్తియొక్క అవతరణవల్ల ప్రకృతిలోని కణాలు పరిమాణం చెంది అనంతశక్తిని పొందటం దీని ద్వారా గుర్తించ వచ్చునేమో?

తమసోమా జ్యోతిర్గమయ, అసతోమా సద్గమయ, మృత్యోర్మా అమృతం గమయ అనే దిశా నిర్దేశిక సూత్రాలకు ప్రకృతి స్పందనగా కనిపిస్తున్నప్పటికీ వ్యక్తియొక్క చేతనత్వంలో (Psycholog cal make up లో) విధేయాత్మక మార్పులు (Positive Changes) కన్పించక పోవటమే గాక, ఒక విధంగా ప్రకృతిలో "స్వీయ ఆత్మశక్తి" యొక్క సమతుల్యం పొందని మానవుడు క్రిందకు దిగజారి పోతున్నాడు. అని అనిపిస్తుంది. దిగజారడ మనేది వాస్తవమే అయినా తథ్యాలన్నీ అటు వైపే చూపిస్తున్నా, ప్రబుద్ధ వ్యక్తులు (Intelligentia) మానవ జాతికి

ఇక మనుగడ లేదని చాటిచెపుతున్నా, శ్రీకృష్ణ చేతనత్వపు, శ్రీకృష్ణావతారపు రహస్యాన్ని తెలిసిన వ్యక్తులకు పరిస్థితులు మంచి మలుపు తీసుకుంటాయనే దాంట్లో ఏ విధమైన అనుమానము లేదు. ఇపుడు జరుగుతున్నదంతా చేతనత్వ వికాసపు ఒక భాగమేనని ఒకప్పుడు పురాతన కాలంలో అర్జునుడిలాంటి మహత్తరమైన దీక్షితుడు (Initiatee) కృష్ణునితో అతి దగ్గర సంబంధం కలవాడు. కూడా మహాభారతం తర్వాత ఏర్పడ బోయే [భగవద్గీత ప్రథమాధ్యాయంలో వర్ణించిన] పరిస్థితులు శ్రీకృష్ణునికే చెప్పుట. అవతారతత్త్వం అర్థంచేసుకోలేకపోవుటయే కదా! ఈనాడు మన కంటి ముందు అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అందువల్ల ఈనాటి పరిస్థితులను రూపుమాపి [మహాభారతము : మహా Great గొప్ప; భా= Light or illum nation వెలుతురు లేక జ్ఞానము : రతము- Liking ఇష్టము] సృష్టించ దలచుకున్న వారందరూ జగద్గురువు గీతలో చెప్పిన భక్తి, జ్ఞాన, కర్మల సమన్వయమును' నిత్య జీవితంలో అనుక్షణము ఆచరణలో పెట్టగలిగే అద్భుతమైన మానసిక ధైర్య సాహసాలను చూపించాలి. ఆ విధంగా అనేక మందిలో సామూహికముగా దిగిన జగద్గురు ప్రజ్ఞ నవయుగ నిర్మాణానికి బాటలు వేయగలరు. ఈ సామూహిక జగద్గురు ప్రజ్ఞావతరణ ప్రకృతిలో అవసరమైన స్థాయికి చేరుకున్నపుడు మాత్రమే కల్క్యవతార ప్రాదుర్భావము జరుగుతుంది. అందువల్ల అటు అవతారానికి [గురువులకు] ఇటు శిష్య సముదాయాలకు కూడ నేటి చిత్ర విచిత్ర పరిస్థితులు ఊహించనివికావు. కాని చేయవలసినది, జరుగవలసినది, ఏమంటే, భౌతిక స్థాయిలో దిగిన ఆత్మశక్తిని, దాని పరిణామాలను సవ్యమైన శాస్త్రీయమైన, అవతారం కోరుతున్న దిశలో ప్రేరణ నొసగుట ఇది ఎటుల చేయవలెనో, అందుగల సాధక బాధకాలు, ప్రకృతిలో మనం ఉపయోగించుకొనగల శక్తులు వాటిని ఉపయోగించుకొనేటప్పుడు గైకొనవలసిన జాగ్రత్తలు, ఏస్థాయిలో ఏవిధమైన ఫలితాలను ఆశించవచ్చునో చాల విశదంగా తెలుపుతుంది. మేడమ్ హెలీనా, పెట్రోవ్నా, బ్లావెట్స్కి రచించిన "గుప్తవిద్య" [The Secret Doctine]



## గుప్తవిద్యను చదువుటలో ఎదురయ్యే సమస్యలు :-

సాధారణంగా ఏదైనా ఒక విషయాన్ని అవగాహన గావించుకునేటప్పుడు దాని గురించి ఇతిహాసిక క్రమంలో మొదలు పెట్టి ఈనాడు దానికి వున్న పరిస్థితిని గూర్చి లేక దాని పరిసమాప్తి ఏ పరిస్థితులలో ఎలా జరిగిందో తెలుసుకుంటాము. అంటే కాలంలో మనం చర్చించుకొనే విషయం ఎలా మొదలయ్యి ఎలా అంతం అయిందో తెలుసుకుంటాము. వంద వంద సంవత్సరాలుగా కాల విభజన చేసినపుడు ప్రతి శతాబ్దపు చివరి దశకము, దానిలోని చివరి ఏ సం॥లు అత్యద్భుత సంఘటనలకు బీజాలుగా పని చేస్తాయని గణాంక శాస్త్రం [Statistics] తెలుపుతుంది. ఒక విషయమే అయితే ఫలానా శతాబ్దపు చివరిలో మొదలైనదని తర్వాత శతాబ్దాలలో ఇలా పరిణతి చెందిందని మనం అర్థం చేసుకోవచ్చును. కాని జీవితమే చర్చ నీయాంశమైనపుడు ఎక్కడ నుండి మొదల పెట్టాలో తెలియదు. గుప్తవిద్యను మనం అర్థం చేసుకోడానికి మొట్ట మొదటి అవరోధం ఇదే. కాలం [Time] కానీ ఎక్కడ నుండో అక్కడ నుండి మొదలు పెట్టాలి. కనుక బ్లావెట్స్కి ద్వారా గుప్తవిద్య [Secret Doctrine] ఎలా వ్రాయబడిందో తెలుసుకుందాము.

## ఈ గ్రంధ రచనకు పూర్వము బ్లావెట్స్కి

ఐసిస్ అన్‌వీల్డ్ [Isis Unveiled] వ్రాసినది. దాని ద్వారా ఆనాడు ఆధ్యాత్మికత గురించి ప్రపంచంలో నున్న దురభిప్రాయాలను తొలగించుటకు ప్రయత్నించింది. కాని ప్రతి ఆధ్యాత్మికతను చర్చించే పుస్తకం లాగానే ఈ పుస్తకాన్ని గూడ అనేకులు చదివి చాలా గొప్పదని కానీ ఏమీ అర్థంకావటం లేదని అన్నారు.

శ్రీకృష్ణుని భగవద్గీత నుండి శ్రీ అరవిందుల 'సావిత్రి' వరకు ఈ విధమైన విమర్శన పొందిన గ్రంధములే దివ్యజ్ఞాన సమాజ [Theosophical Society] స్థాపకులైన కల్నల్ అల్కాట్, H. P. బ్లావెట్స్కి "ఐసిస్ అన్‌వీల్డ్" ను విశదీకరిస్తూ దాని మీద వ్యాఖ్యానంలో కూడిన పుస్తకాన్ని వ్రాయాలనుకున్నారు. కానీ పరమ గురువుల జోక్యంతో సంపూర్ణ మానవజాతి ఆర్తివల్ల "ఐసిస్ అన్‌వీల్డ్" కి వ్యాఖ్యా

నాలా రావలసిన పుస్తకము మానవ జీవితాన్ని సమగ్రంగా విశదపరచే అద్భుత గ్రంధంగా పరిణతి చెందింది. అదే "గుప్తవిద్య" దీనినే కాల ప్రభావం అంటారేమో। [Chcrononissity]

త్రయీ విద్య : [Trinity] ప్రపంచాన్ని అర్థం చేసుకునే ప్రయత్నాలలో తరచుగా 2 పదాలు వాడుతుంటాము. 1) జడము 2) చేతనత్వము కానీ చేతనత్వము జడపదార్ధములో నుంచి అభివ్యక్తీకరణ చెందుతున్న జీవితము [Life Principle]యొక్క విభిన్న పరిణామదశలు. అందువల్ల గుప్తవిద్యను" అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేసే ముందు మూడు పదాలను మనం సంపూర్ణంగా అవగాహన చేసుకోవాలి.

1) జీవితం (Life Principle) : దీని మీద కాల ప్రభావం వుండదు. ఇది దేని ప్రభావం వల్ల మారదు.

2) జడత్వము (Matter) [Life Principle] (జీవితం) పదార్థం ద్వారా అభివ్యక్తీకరించబడుతుంది. ఒక విధంగా పదార్ధము "జీవితం" కి వాహకం [Vehicle] గా పనిచేస్తుంది. అందువల్ల కాలప్రవాహంలో పదార్థం క్రమ క్రమంగా జీవితం యొక్క అనేక కోణాలను అభివ్యక్తీకరించ గలిగే స్థాయికి పరిణతి చెందుతుందని అనుకోవచ్చును. Rupert Sheldrake [ర్యూపర్ట్ షెల్డ్రేక్] అనే నేటి ప్రసిద్ధ భౌతిక శాస్త్రవేత్త రెండు పుస్తకాలు వ్రాశాడు, A New Science of Life:The Hypothesis of farmative censation (1981) ఆ తర్వాత 1988 లో దానిలో చెప్పబడిన విషయాలకు ఇంకా స్త వైజ్ఞానిక నిరూపణ ఇస్తూ చిన్నవి "The presense of the past, Morphic Resonance and the habits of nature." ప్రచురణచేశారు. దానిలో పరమాణువులు అణువులు, జీవకణాలు, విశిష్ట సంక్లిష్ట జీవకణాలు ప్రత్యేక లక్షణాలు గల ప్రాణిసముదాయాలు, గ్రహాలు, మరియు పాలపుంతలు [Galaxies] అన్నీ కూడా Morphic Fields అనే విశిష్ట క్షేత్రాలలో నిర్మించబడతాయి. ఈ Morphic field అటువంటి "పదార్థము లేక వస్తువు" చిరపురాతన కాలం నుంచీ ఏర్పడిన నాటి నుండి ఈ నాటి వరకు ఉన్న ఒక విధమైన సామూహిక జ్ఞప్తి (Collective memory)



నుంచీ ఉద్భవిస్తాయి. ఉదాహరణకి ఏస్పరిన్ స్ఫటకములుగానీ, లేక ప్రతి ఓక్ (దేవదారు) వృక్షముయొక్క నిర్మాణాలు ఈ అనంత కాలము నుంచి ఏర్పడిన ఆ జాతుల చిర పురాతన కాలము నుంచీ సామూహిక జ్ఞాపకపు పొరల నుంచీ నిర్మితమౌతాయి ఈ Morphic Fieldప్రభావము ఈనాడే కొత్తగా స్ఫటికీకరించ బడిన పదార్థము మీద చాలా స్వల్పంగా ఉండి అతికష్టముగా ఎక్కువకాలము తీసుకొని స్ఫటికీకరింప బడుతుంది. కొంతకాలం తర్వాత ప్రపంచంలోని మిగతా ప్రయోగశాలలో ఇది చాల తొందరగా అతి సులువుగా జరుగుట కన్పిస్తుంది ఒక ప్రయోగశాలలోని ఎలుకలకు ఒక క్లిష్టమైన విధానము (అలవాటు) నేర్పించినపుడు, వేలాదిమైళ్ళ దూరములో వున్న అదే జాతి ఎలుకలు దానిని వేరొక ప్రయోగశాలలో చాల సులువుగా నేర్చేసుకుంటున్నాయి. ఈ Morphic Field ప్రభావం వల్లనే మానవజాతి గత రెండు శతాబ్దాలుగా పరిణామ క్రమంలో విజ్ఞానములో అతి త్వరిత గతిని మార్పులు చెందగలుగుతున్నది.

విశ్వములోని అన్ని జాతుల సామూహిక Morphic Fields ని (ఖనిజ, వృక్ష, జంతు, మానవ, అతిమానవ) గుప్తవిద్యలో "అరూప మానసిక స్థాయి" (Abstract mind) అన్నారు. మానవ జాతికి మాత్రమే విశిష్టముగా ఏర్పడి త్వరలో అత్యద్భుత లక్షణాలను అభివ్యక్తపరచే Morphic Field నే "మనువు" అన్నారు. నేటి మనువుయొక్క పేరు వైవస్వత మనువు.

## 3. చేతనత్వం లేక మనస్సు (Consciousness or Mind)

పదార్థం మీద జీవితపు ప్రభావాన్ని "మనస్సు"గా గుర్తిస్తాము. లేదా ఒక విశిష్ట పదార్థం ద్వారా ఎంత జీవితము ఎంత పరిణామములో అభివ్యక్తీ గావించ బోతున్నదో దాన్ని "మనస్సు" అనవచ్చును. గత 200 సం॥రాలుగా మనస్సును సామూహిక, బోధనా పద్ధతుల ద్వారా జీవితముయొక్క అభివ్యక్తీ కరణకు తీవ్ర ప్రయత్నాలు జరుగుచున్నాయి. అందువలన గుప్తవిద్యను తెలుసు కొనుటకు అనేక త్రిపుటుల్ని (Trides) తెలుసుకోవలసి వుంటుంది.

| | | | |
|---|---|---|---|
| 1 | జీవితం (Life) | 2. చేతనత్వము (Mind) | 3. పదార్థం Matter |
| 2 | బ్రహ్మ [Generater] | విష్ణు [Operater] | 3. మహేశ్వరుడు Destroyer |
| 1 | చీకటి | 2. సంధ్య | 3. వెలుతురు |
| 1 | సుషుప్తి | 2. స్వప్న | 3. జాగ్రత |
| 1 | రజోగుణం | 2. సత్త్వగుణం | 3. తమోగుణం |
| 1 | స్వః | 2. భువః | 3. భూర్ |
| 1 | ఆగామి | 2. ప్రారబ్ధ | 3. సంచిత |
| 1 | ఆత్మిక | 2. దైవిక | 3. భౌతిక |
| 1 | God | 2. Sun | 3. Holy spirit |
| 1 | మనస | 2. వాచ్య | 3. కర్మణ |
| 1 | బ్రహ్మగ్రంధి | 2. విష్ణుగ్రంధి | 3. రుద్రగ్రంధి |
| 1 | కారణ శరీరం | 2. సూక్ష్మ శరీరం | 3. స్థూల శరీరం |
| 1 | సాలోక్య | 2. సాయుజ్య | 3. సారూప్య |
| 1 | ప్రియ | 2. భాతి | 3. అస్తి |
| 1 | చూచేవాడు | 2. చూచేప్రక్రియ | 3. చూడబడినపదార్థం |
| 1 | దర్శనం Phylosophy | 2. మతములు Religions | 3. శాస్త్రము Science |

గుప్తవిద్య నేర్చుకొనడానికి ముందుగా తీసుకొనవలసిన జాగ్రత్తలు



పైన కొన్ని త్రిపుటుల్ని పేర్కొనడం జరిగినది. వాటన్నిటిలో కూడా మూడవది చాలా కనిష్టస్థాయికి చెందినది. మొదటది అతి ఉచ్ఛ స్థాయికి చెందినదని గుర్తించుకోవాలి. ఉదాహరణకు సుషుప్తి, స్వప్న, జాగ్రత స్థితి త్రిపుటలో మనకి జాగ్రదవస్థ చాలా ప్రముఖమైనదిగాను, అందులో జరుగుచున్న క్రియా కలాపాలన్నిటికీ ఒక నిర్దిష్టమైన, నిశ్చితమైన ఏక సూత్రత ఉన్నట్లు గోచరిస్తుంది.

ఒకరోజు తర్వాత ఇంకొకరోజు జాగ్రదవస్థలో ప్రణాళికా బద్ధమైన, నిరంతర లక్ష్యం వైపు కొనసాగ గలిగే క్రియాకలాపాలు చేపట్టగలమని అనిపిస్తుంది. అదే స్వప్నావస్థలో క్షణ క్షణానికి మారే పరిస్థితులు, ఒక దానికి ఒకటి సంబంధం లేని సంఘటనలు ఉండి, దానిలో ఒక వ్యవస్థీకృతమైన జీవితము పరస్పర సంబంధములు లేవని అనిపిస్తుంది. నిద్రావస్థలో అయితే అసలు ఏ సంఘటనలు లేకపోవడమే కాకుండ, కాలము ప్రపంచము కూడ అంతరించి పోయాయి. మొత్తము ఘనీభవించిన అంధకారమే మిగులుతుంది.

సహజంగానే మనం జాగ్రదవస్థకి ఎక్కువ ప్రాముఖ్యత నిస్తాము. అది ఉచితమేమో కూడ కాని ఆధ్యాత్మికతలో నిద్రాస్థితికి కారణ జగత్తుని ఈ మొత్తం ప్రపంచానికి, విశాల విశ్వానికి నిద్రాస్థితి కారణమని తెలుపుతుంది. పైకి ఈ విధంగా తెల్పుట అసంబద్ధతగా నున్నప్పటికీ, అనేక మంది శాస్త్రజ్ఞుల జీవిత చరిత్రము, వారు జాగ్రదవస్థలో పడిన కష్టాలు, అధ్యయనాలు ప్రయోగాలకు ఒక సవ్యమైన దిశా నిర్దేశం స్వప్నావస్థలోనే పొందారని తెలుస్తున్నది. ఉదాహరణకు Bohr యొక్క పరమాణు రచన, Kekulin బెంజిన్‌రింగ్ నిర్మాణము Wermen సంయోజకత సిద్ధాంతము [Valency Theory] కుట్టుమిషన్‌ను కనిపెట్టినవారు స్వాప్నికస్థితిలో ప్రేరణను పొందిన వారే! ఆధునిక విజ్ఞానానికి ప్రేరణ స్వాప్నిక స్థితి యైనపుడు రాజవిద్యారాజ గుహ్యం అయిన గుప్తవిద్యకు ప్రేరణ నిద్రా స్థితి అగుటలో ఆశ్చర్యమేమున్నది.

"యానిశా సర్వ భూతానాం, తస్యాం జాగర్తి సంయమీ
యస్యాం జాగ్రతి భూతాని, సానిశా పశ్యతే మునేః

గీత 2వ అధ్యాయం, 69వ శ్లోకం

సామాన్యులకు రాత్రి చీకటిగా ఉంటుంది. కాని జ్ఞాని దానియందు మెలకువలో వుంటాడు. సామాన్యునకు మెలకువలోనుండు ప్రపంచములు స్థిత ప్రజ్ఞునకు అంధకారమైన రాత్రితో సమానం. ఇంద్రియ లోలుర చీకటి ఆత్మజ్ఞానికి వగలుగాను, ఆత్మజ్ఞానియొక్క అంధకారము భోగాసక్తునకు వెలుతురుగాను కనబడును. త్రిషటిలలో ప్రముఖమైన దాన్ని తెలుసుకున్న తరువాత దాన్ని అర్థము చేసుకునే స్థాయికి వెళ్ళుటకు కూడ పై శ్లోకమే చెబుతోంది. ఆ మార్గము "సంయమము"లో చేరవలసినది. యోగవిద్యలో 'సంయమన' మనే పదానికి ఒక విశిష్టమైన అర్థం వున్నప్పటికీ ప్రస్తుతం మనము ఒక విశిష మానసిక స్థితిగా గుర్తించుకోవచ్చు.

ఆ మానసిక లక్షణాలలో మొదటిది ఏకాగ్రత లేక 'తల్లినత' [Concentration] ఈ మానసిక స్థితి సాధారణంగా ఆద్యాత్మిక సాధకులలో వుండటము అరుదు. ఎందువల్లనంటే ఆఫీసు పనిని లేదా వంటపనిని చేస్తూ నామజపం చేస్తారు. నామజపం, ఉపాసన చేయవలసి వచ్చినపుడు ఆఫీసు పనులు, ఇతర అవసరమైన ఆలోచనలు గుర్తుకు వస్తాయి. అనగా చేస్తున్న పనిమీద ఏకాగ్రత వుండటంలేదు.

సంయమనంతో అలవరచుకోవలసిన రెండవ మానసిక లక్షణము ఏ విధమైనటువంటి మానసికమైన వ్యవధానాలు లేకుండా చదువుతున్న లేక వింటున్న విషయాన్ని సమగ్రంగా గ్రహించుట అనగా చదువుతున్న దాన్ని కాని వింటున్న విషయాన్ని కాని ముందే మనం ఏర్పరచుకొన్న అభిప్రాయాల ద్వారా లేక ఆ చెబుతున్న వ్యక్తి ఏవిషయాన్ని చెప్పబోతున్నాడో ముందే ఊహించుకో కూడదు. అనగా ఏ విధమైన పూర్వగ్రహములు [Pre-Conceived notions] వుండగూడదు.

స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలు – వాటిని వుపయోగించుట :–

పైన చెప్పిన జాగ్రత్, స్వప్న, సుషుప్త్యావస్థలలో మనం వుపయోగించుకోవలసిన వాహనాలు స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలు, స్థూల శరీరానికి 11 ఇంద్రియములు ఉంటాయి. ఇది జాగ్రదవస్థలో



పని చేస్తుంది. (5కర్మేంద్రియాల + 5జ్ఞానేంద్రియాలు + 1మనస్సు=11) ఈ 11 ఇంద్రియాలను ఎంతో క్రమబద్ధంగా ఉపయోగించుకొనుట ఒక రోజులో రాదు కనీసం 5 సంవత్సరాలైన దీనికి పడుతుంది. ఈ5సం॥రాల కాలంలో వ్యక్తియొక్క నిరంతర శ్రమ, సంరక్షకులు, సమాజంయొక్క ప్రేరణ ఎంతో ప్రముఖపాత్ర వహిస్తాయి. ఈ విధమైన ప్రయాససూక్ష్మ జగత్తులో నున్న సంరక్షకులు, సమాజంయొక్క ప్రేరణ, సూక్ష్మ శరీరంలోని 11 ఇంద్రియాలు వుపయోగించుకోవడానికి చాలా అవసరం ఉపాసనా విధానాలన్నీ కూడా ఈ సూక్ష్మ శరీర యొక్క 11 ఇంద్రియాలను క్రమానుగతం చేసుకునే విధానమే.

కారణ జగత్తులో ఉపయోగించుకొనే కారణ శరీరాన్ని ఆ ప్రపంచానికి అనుగుణ్యంగా మలచుకోవడానికి సమిష్టి స్థితిలో చిత్తవృత్తుల నిరోధం తర్వాత చాల విశిష్టమైన Step by Step విధానాలు యోగ శాస్త్రంలో లభిస్తాయి.

జంతుస్థాయి : Instinct (Group soul)
వ్యక్తిస్థాయి : Intelligence (Individucl soul)
మహామానవుడు : (లు) Intention(Group efforts for a Commen Caure

(వసుధైక కుటుంబము Ultimate కవే సంఘ శక్తి; సమిష్టిగత ప్రయోగాలన్నీ కారణ జగత్తులో మార్పులు తెస్తాయి. కలియుగంలో ఆత్మశక్తి (Fohat) మొదట భౌతికత యొక్క అతి నిమ్నస్థితికి వ్యక్తిగత చేతనత్వ వికాసమునకుతోడ్పడుతుంది. Individual Consciousness

మహాభారత ప్రయోగం సమిష్టి గత చేతసను వికసించడానికి కృష్ణ చేతనత్వము [Krihna Conciousness] చేసిన ప్రయోగము అందువల్ల గీతలో వ్యక్తిగత సాధనకు మార్గము వెతుక్కోకూడదు. సమిష్టిగా జీవించడానికి వ్యక్తిగత నియమాలు గీతలో దర్శించాలి.

Secrect Doctrine లోని మొదటి మూడుStangesలోపూర్వపు

సృష్టి లయం చెంది నిద్రాస్థితిలో వున్నపుడు నూతన సృష్టికి ముందు కారణ జగత్తులో జరిగే ప్రక్రియ యొక్క Step by Step వర్ణన వున్నది.

గుప్తవిద్యను అర్థం చేసికొనుటకు కావలసిన 2 షరతులు :—

ఆధ్యాత్మిక విద్యకు సంబంధించినంత వరకు సాధకుడు చెప్పిన సూత్రాలను నిరంతరం అభ్యాసంలో పెట్టడం నేర్చుకోవాలి. అభ్యాసంలో పెడుతున్నపుడు ప్రతి వ్యక్తి జీవితంలోను ఒక పొరపాటు జరుగుతుంది. అదేమంటే అలవాటు అయిన లేక అభ్యాసంలో వున్న పనిని జాగరూకతతో చేయడు. కాని సాధకుడు అవుదామనుకునే ప్రతి వ్యక్తి ప్రతి చిన్నపనిని అత్యంతజాగరూకతతో [Complete Awencess]తో చేయాలి మెలకువగా వున్న క్షణాలలో ఒక్కక్షణం కూడా ఏమరుపాటుతో గడవ కూడదు. ఈ విధమైన జీవితాన్ని అభ్యాసంలోకి (Practise) తీసుకు రావాలి.

సాధకుడు అలవరచుకోవలసిన రెండవ అతి ముఖ్యమైన విషయం (అలవాటు)

చేస్తున్న పనులలో వివేక పూర్ణమైన ఔచిత్యాన్ని గుర్తించాలి. (D. scriminative Krowledge) జీవితంలో ఒకేసారి అనేక పనులు చేయడానికి వీలు కలుగుతుంది. అప్పుడు మనకి వీలున్న అన్ని పనులలోనూ వివేక పూర్ణమైన బుద్ధిని ఉపయోగించి వాటన్నిటితో అతి ముఖ్యమైనది అప్పటి దేశకాల పరిస్థితులతో తక్షణ కర్తవ్యాన్ని గుర్తించి చేయాలి.

వీటినే గీతలో 1) అభ్యాసము 2) వైరాగ్యము అని అన్నారు. గుప్తవిద్య లాంటి విషయములు చదువవలసి వచ్చినపుడు అర్థం చేసుకోవలసి వచ్చినపుడు The Minds Eye దివ్యచక్షువులను ఉపయోగించాలి. సాధారణముగా సాధకులకు ఈ దివ్య చక్షువు ఆ పరమేశ్వరుని అనుగ్రహముగా లభిస్తుంది. భగవద్గీత-10వ అధ్యాయంలో



మచ్చిత్తా, మద్గతప్రాణా, బోధయన్తః పరస్పరం,
కథయంతశ్చమాం నిత్యం, తుష్యంతి చ, రమంతి చ,
తేషాం సతత యుక్తానాం భజతాం ప్రీతి పూర్వకం
దదామి బుద్ధి యోగంతం, యేన మాముపయాంతితే

దివ్యప్రజ్ఞ అవతరణకు షరతులు Conditional for devine dep--cent

జ్ఞానులు తమ ప్రాణాలను, మనస్సును నాయందే నిలిపి, ఇంద్రియ నిగ్రహులై ఎల్లపుడు నా గురించే భావన చేసుకుంటూ నా విషయములు ఒకరిలో ఒకరు ముచ్చటించు కుంటూ (ఏకరువు పెట్టుకుంటూ) నిత్య సంతోషులై వుంటారు.

ఎల్లప్పుడూ నిశ్చల మనస్సుతో ప్రీతి గలిగి నన్ను సేవించే వారికి, నన్ను చేరగలిగే విజ్ఞానం నేనే కలుగ చేస్తాను.

తేషామే వాను కంపార్థం అహమజ్ఞాన జంతమః
నాశయామ్యాత్మా భావస్థో, జ్ఞాన దీపేన భాస్వతా ॥భ. గీ. 10/॥

వారియందు గల కరుణ చేతనే నేను వారి బుద్ధి యందు వుండి జ్ఞానమనే దీపంతో అజ్ఞానమనే చీకటిని పోగొట్టి వివేకం కలిగిస్తాను.

పై శ్లోకాలలో అభ్యాసం ఎలా చేయాలో దాని ఫలితం స్పష్టంగా చెప్పబడింది. కావలసిన లక్షణాలు ఇలా చెప్పబడ్డాయి.

1) ఇంద్రియ నిగ్రహము 2) ప్రాణాలు [Vitelలేక astral body] మనస్సు [Mental body] చదువుతున్న విషయంపై ఏకాగ్రత 3) చదివిన విషయం గురించ నిరంతర భావన [Visualisation, imagination, and Meditation] 4) ఆ స్థాయిలో వున్న వ్యక్తులు పరస్పరం చర్చించుకుంటూ వుండుట. 5) చర్చించు కున్నపుడు వివాదాలలో పడకుండా నిత్య సంతోషులుగా ఉండాలి. అప్పుడు ఉచ్ఛ లోకాలలో వుండే కరుణ తన ప్రతిస్పందన నిచ్చి [Descent of Grace] అక్కడికి చేరగలిగే విజ్ఞానము అదే కలుగచేస్తుంది.

కాని సాధకునిలో తమ "సాధకుడు"అనే అహంకారం వుంటే Egoism ఆ అనుగ్రహానికి అవసరమైన అతిముఖ్యమైన లక్షణం పోగొట్టుకుంటాడు Humility అణుకువ) అనేది ఏ శాస్త్రము నేర్చుకోడానికి ఉద్యమించినా కావలసిన అతి ముఖ్య లక్షణము న్యూటన్ లాంటి శాస్త్రజ్ఞుడు నేను మహా మహుల భుజస్కంధాల మీద నుంచుని ఈ దర్శనము పొందగలిగాను. అయినా విజ్ఞానము అనే మహా సముద్రము ముందు ఇసుకలోని రెండు మూడు ''గులకరాళ్ళను'' మాత్రమే తెలుసుకో గలిగాను అంటాడు. గీతలో కూడా అర్జునుడిలాంటి మహా తపస్వి ఆ అణుకువ తనాన్ని ప్రదర్శిస్తున్నాడు.

"మనసేయది తచ్ఛక్యం మయాద్రష్టుమితి ప్రభో
యోగేశ్వరః తతో మేత్వం దర్శయాత్మాన మవ్యయమ్" భ గీ॥/4

ప్రభో! యోగేశ్వరా నీ దివ్యరూపం చూచే అర్హత నా కుందనుకుంటే ఒక్కసారి నీ అవ్యయరూపం చూపించు.

బ్లావెట్స్కి కూడా Secret Doctive వ్రాస్తున్నపుడు, ఆమెకళ్ళ ముందు ఒక తాళ పత్ర గ్రంధం వుండవి అది హిమాలయాలలో, అతి రహస్య ప్రదేశములో పాంచ భౌతిక పదార్థాలు దీనివల్లకూడ నశింపబడదని చెప్తుంది. దానినే The Book of Dygam అని తెలిపి అందులోని 7 శ్లోకాలకు మాత్రమే Secret Doctive మొదటి భా గం లో వివరణ ఇస్తుంది.

గుప్తవిద్యేకాక ఆధ్యాత్మికమైన స్తోత్ర పురాణాలు, ఉపనిషత్తులు యోగులు వ్రాసిన చిన్న చిన్న వాక్యాలను కూడా దివ్య చక్షువునుపయోగించే చదవాలి. అభ్యాస వైరాగ్యాల సాధన, తప్పమాని వేశాము. సినిమాలు చూడటం మానివేశాము. తల క్రింద పెట్టి, కాళ్ళుపైన పెట్టి భౌతిక జగత్తులో చిత్ర విచిత్ర వేషాలు వేస్తూ మనస్సునుపైన చెప్పిన స్థాయికి తీసుకు రాకుండా, ఇంకా స్త దిగజార్చేసుకుని, ప్రపంచంలో అంతటా పరవింద చేయడానికి అనుకూల పరిస్థితులు వున్నాయనే స్థాయి నుంచీ సాధకుడు బహు జాగరూకతలో తప్పించుకోవాలి. ప్రపంచంలో జరిగే ప్రతిచిన్న సంఘటన దైవ సంకల్పం అని స్పష్టంగా గుర్తించాలి



ఇక్కడ వైరాగ్యం అనే పదానికి సమ్యమైన అవగాహన వుంచుకోవాలి నిరంతర ఏకాగ్రతతో, లక్ష్య శుద్ధిలో ఏ కార్యక్రమము చేపట్టిన వాడైనా మిగతా విషయాలలో విరాగి అవుతాడు. శాస్త్రజ్ఞులు చిత్రకారులు రచయితల, జీవితాలలో వారి మనస్సులు ఈ విషయము మీదనే లగ్నం అవటం వలన సహజంగా మిగతా విషయాలలో వైరాగ్యం ఏర్పడుతుంది బాహ్యలక్షణాలలో కనుపించే ఈ వైరాగ్యాన్ని పులిని చూచి నక్క వాత పెట్టుకున్నట్లు తమ అద్భుత వైరాగ్య స్థాయిని లక్ష్యం ఏమీ లేకుండా ప్రదర్శించటం తప్పు కదా। సహజ వైరాగ్యం రాలేదంటే లక్ష్యశుద్ధి లేదనే అర్థం ప్రయత్న పూర్వకంగా వైరాగ్యం, వైరాగ్యం కొరకు అభ్యసించ కూడదు.

గుప్తవిద్యను అర్థం చేసుకొనుటకు కావలసిన మనోభూమి :-

వివేకానంద కొన్ని విశేష పరిస్థితులలో ఆధ్యాత్మికత వైపు మొగ్గు చూపిస్తాడు. దీని మీద కోరిక కలగగానే కనిపించిన గురువు దగ్గరకు వళ్ళు, పూవులు తీసుకెళ్ళి ఆయన కాళ్ళమీద పడిపోయి అన్యథా శరణం నాస్తి అనలేదు. అతని అందుబాటులో నున్న అనేక మంది గురువుల దగ్గరకెళ్ళి Direct గా ఏ విధంగా మొహమాటం లేకుండా ''నీకు భగవద్దర్శనం అయిందా? అయితే నాకు చూపించగలవా?" అని రెండు ప్రశ్నలు వేసేవాడు. ఇది నిజమైన గురువుకోసం తపన పడటం అనేక మంది మౌనంగా ఉండి పోయారు. ఒకే ఒక వ్యక్తి శ్రీరామకృష్ణ పరమహంస, "అవును, నేను నిన్ను చూస్తున్నట్లే భగవంతుని చూస్తున్నాను. నీకు కూడా చూపించ గలను." "అయితే చూపించండి" అన్నాడు. వివేకానంద. నీళ్ళలో మునిగిపోతున్న వాడికి గాలి ఎంత అవసరం అని పిస్తుందో అంత తపన నీలో వుంటే నేను చూపించే దేంటి ఆయనే కన్పిస్తాడని జవాబిచ్చారు పరమహంస. ప్రక్కనే వున్న కాళికాలయానికెళ్ళి నీ భౌతిక కష్టాలను తీర్చమని వివేకానందుని అడగమన్నపుడు, అతను తనకు జ్ఞానం ప్రసాదించమని కాళికాదేవిని ప్రార్థిస్తాడు. అన్ని దుర్భర పరిస్థితులలో కూడ కేవలం జ్ఞానం కొరకు మాత్రమే తపన వుండాలి.

## యజ్ఞమయ జీవితము :-

యజ్ఞాలు చేయడమంటే కొన్ని వేల రూపాయలు ఖర్చుపెట్టి చేసే సామూహిక ప్రక్రియ అనుకుంటాము, కాని మహాభారతంలో ముంగిస కథ నిజమైన యజ్ఞానికి కావలసిన మానసిక స్థితిని తెల్పుతుంది. 12 సం॥ము నుండి కరువులో బాధపడుతున్నపుడు వారము నుండి భోజనము లేక అల మటిస్తున్న కుటుంబ పెద్ద నాలుగు రొట్టెలకు సరిపడే పిండిని సంపాదించాడు. కుటుంబ సభ్యుల ఆహారం తీసుకునే ముందు ఒక సన్యాసి రావడంవల్ల మొత్తం ఆహారం ఇచ్చివేస్తే, ఒక ముంగిసకి క్రింద పడిన ఆహార కణాలు శరీరానికి తగులుట వల్ల ఆ భాగం బంగారంగామారింది అప్పటి నుండి ఆ ముంగిస ఎక్కడ యజ్ఞాలు జరిగినా మిగతా శరీరాన్ని బంగారంగా మార్చుకోవాలని ప్రయత్నిస్తుంది చివరి ప్రయత్నంగా స్వయంగా ఆ పురాణ పురుషుడు శ్రీకృష్ణుడే వేదవ్యాసుడు తదితరుల సమక్షంలో జరిగిన ఈ యజ్ఞంలో అయినా ఫలితం రాదా! అని వస్తుంది కాని ఫలితం లేక పోయింది. యజ్ఞకర్మ అంటే వ్యక్తికి చాలా అవసరం అయినది అది లేకపోతే నాకు మనుగడే లేదు. అనే పదార్ధాన్ని కూడా నీకంటే అది ఎక్కువ అవసరమైన వారికి ఆనందంగా ఇచ్చివేయ గల్గడం సహజంగానే ఈనాడు ఇచ్చే దానాలు ఈ పరిధిలోకిరావు.

ఈ కాలంలో కూడా Edger Caycee అనేటువంటి ఒకమహనీయుడు 1945-50 సంవత్సరాలలో అమెరికాలో మన మధ్యలో వుండేవారు, తన అతీంద్రియ సామర్ధ్యం వల్ల రెండవ ప్రపంచయుద్ధంలో అనేక మందికి మార్గదర్శనం చేయటమే కాకుండా, భరించలేని మానసిక, శారీరక కష్టాలలో వుండేవారికి, ఆ బాధలు రావడానికి పూర్వజన్మ కారణాలు తెలుపుతూ, మానవ జన్మ ఎలా వుపయోగించుకోవాలో తెల్పాడు. మీకు ఈ అద్భుతమైన అతీంద్రియ శక్తి ఎలా లభించింది. అన్న దానికి ఆయన క్రిందటి జన్మసంఘటన ఒకటి వివరించాడు. యజ్ఞమయ జీవితం అనేదానికి ఇది ఒక ఉదాహరణ.కొన్ని వందల సంవత్సరాల క్రిందట, ఒక యుద్ధానంతరం కొంత మంది ఒక పడవ ఎక్కి తప్పించుకుని పారిపోతున్నారు. ఆహారం తక్కువగా వుంది. మనుష్యులు ఎక్కువగా వున్నారు. చివరకు ఆ పడవలో Edger Caycee ఒక చిన్న కుర్రాడు మిగులుతాడు,



ఆహారం ఒకరికి మాత్రమే మిగిలివుంది. Edger Caycee తన వంతు ఆహారాన్ని ఆ పిల్లవాడికి ఇచ్చివేస్తారు. ఆ పిల్లవాడి ముందే ఆకలితో ప్రాణాలు విడుస్తారు. తమాషా ఏమిటంటే ప్రస్తుత జన్మలో ఒక మంగలి షాపులో వారు ఇరువురూకలుసుకొని, కొన్ని వందల సంవత్సరాల క్రిందట జరిగిన విపత్కర స్థితిని గుర్తుకు తెచ్చుకుంటారు. ఈకథను చెప్పడంలో ఉద్దేశ మేమిటంటే, తనకు చాలా అవసరమైన ఆహారాన్ని జీవితం ఇంకా చూడని పిల్లవానికి (ఇంకా ఎక్కువ అవసరమని గుర్తించి) తనకి అవసరమైన ఆహారాన్ని తనకంటే ఎక్కువ అవసరమైన వారికిఇచ్చి వేస్తాడు. అదీ యజ్ఞమంటే

Edger Caycee ద్వారా వెల్లడించ బడిన కర్మ సిద్ధాంతము పునర్జన్మ సిద్ధాంతములు ఋషులు అందించిన వివరాలతో పూర్తిగా సరిపోతాయి. అభిరుచి కలవారు Edger Caycee పుస్తకాలను చదువవచ్చును

## మన శరీరాలను ప్రయోగశాలగా ఉపయోగించు కొనుట :-

5000 సం॥ల క్రిందటి వరకు ప్రకృతిలోని మార్పులను, ధర్మాలను గురించి మామూలు స్థాయి వ్యక్తికి సమగ్ర అవగాహనలేదు. అందువల్ల ఎప్పుడెప్పుడు ధర్మగ్లాని జరిగిందో అప్పుడు భగవంతుడే స్వయంగా దిగి వచ్చి ఆ పరిస్థితులను సవరించే వాడు రామావతారము వరకు చేతనతము కంటే, పదార్ధము యొక్క ప్రభావము ఎక్కువగా వుండేది. కాని కృష్ణావతారం వచ్చేటప్పటికి, మానవ శరీరంలో పదార్ధ చేతనత్వ ప్రభావాలు ఒక ప్రక్రియ సమతాస్థితికి చేరుకున్నాయి. Dynamic Equilibrium ఇటువంటి సమతాస్థితిలో వున్న గొప్ప బాధేమిటంటే ఆ సమతా స్థితిని తప్పించుకు పోతే (Disturb చేయకపోతే) అనంత కాలము వరకు ఇది కొనసాగుతూనే వుంటుంది. ఏ మార్పురాదు. అందువల్ల కృష్ణావతారంలో పాటు, జగద్గురు స్వరూపము కూడ భూమి మీద అవతరించింది. ఈ జగద్గురు తత్వము కల్కి అవతారము వరకు ఎన్ని రూపాలుగా, ఎన్ని దేశకాల పరిస్థితులలో ఆవిర్భవించి నప్పటికి లక్ష్యముఒక్కటే. ఆలక్ష్యము వ్యక్తి తన స్థూల, సూక్ష్మ, కారణ శరీరములను ప్రయోగించి, పిండాండము, బ్రహ్మాండముతో సంబంధము స్థాపించుకొన గలిగే పరిశోధనాశాలగా మలచుకొని వుపయోగించుట.

ఈ ప్రక్రియలో (a) నిద్రాస్థితి, కారణ జగత్తు, కారణ శరీరము, విత్తనములు నాటే స్థలముగా (b) స్వప్నావస్థ, సూక్ష్మజగత్తు, సూక్ష్మ శరీరము, కలుపు మొక్కలుతీసివేసే స్థలముగా (c) జాగ్రదావస్థ స్థూల జగత్తు-స్థూల శరీరము, చేసిన ప్రయోగాల ఫలితాలు తీసుకునే క్షేత్రముగా గుర్తించాలి.

ఈ మొత్తం ప్రక్రియ కర్మ సిద్ధాంతము లేక నాటుకోసుకో (As you Sow, So Shall you Reap) అన్నారు. మొత్తం సృష్టి ఈ ఒక్క నియమము మీదనే నడచుచున్నది. ఇప్పటి వరకు అన్ని క్షేత్రాలలో (వైజ్ఞానిక - మానసిక - ఆధ్యాత్మిక) కనిపెట్ట బడిన నియమాలు ప్రతిపాదించబడే సిద్ధాంతాలు, భవిష్యత్తులో దర్శించబడేవి. అన్నీ ఈ కర్మ సిద్ధాంతము యొక్క అనేక రూపాంతరములు [Doctrine of Karma]

మానవునకు అవగాహన వున్న 3 స్థితులలో (జాగ్రత్, స్వప్న, సుషుప్తి) అతను చాల ఇరుక్కునిపోయి (Conjested) అస్వతంత్రుడిగా (Dependent on Externals) అతి సంకుచితమైన (Narrow)కాల ప్రవాహ దిశలో [Only towards Future] మాత్రమే జీవించ గలిగే స్థితి, జాగ్రదవస్థ [Wake full Cousciousness] అతిస్వల్ప చేతనత్వ పరిధి మాత్రమే కలిగి వుంటుంది.

నేడు మనం మెలకువగా వున్న ఒక్క స్థితినే సర్వం అనుకుని, దానికి ఒక్క దానికి మాత్రమే గుర్తింపు ఇచ్చి అక్కడ మార్పులు ఎలా తెచ్చుకోవాలో తెలియక బాధపడుతున్నాము. మెలకువకు వేర్లుగా వుండి Roots దానికి కావలసినవి అందజేసే (Souree Material)స్వప్నిక (Dream) సుషుప్తి (Deep Sleep) స్థితులను, వాటిని ఉపయోగించే విధి విధానం గురించి అసలు ఊహ కూడ రావటంలేదు.

గుప్తవిద్య నిద్ర, స్వప్న, స్థితులను అర్థం చేసుకోవడమే కాక అక్కడవున్న అలౌకిక శక్తులను ఉపయోగించి వ్యక్తి, ముందు తను, తన చుట్టూవున్న పరిస్థితులను ఆనందమయం చేసుకని తర్వాత ఈ భౌతిక ప్రపంచాన్ని కూడా స్వర్గంవలె తీర్చిదిద్దే మార్గం తెలుపుటయే



కాక, అది పృథ్వి యొక్క భవిష్యత్తులో నియతి [Determined fact] అని నొక్కి చెప్తుంది.

ఒక ఆది పుస్తకం నుండి [S. D. P. 64, 465] అన్ని జాతుల, మతాల, పుస్తకాలు ఆవిర్భవించాయి. Chaina దేశపు Bible అనతగిన మతాల, పుస్తకాలు అవిర్భవించాయి. Chaina దేశపు Bible అనతగిన గ్రంథ ర్యూకింగ్ Egyptian పరమ గురువు Hermes యొక్క పవిత్ర గ్రంథములు, భారతదేశములోని పురాణాలు, Chaldeans యొక్క book of members pentatench మొదలగు అన్ని ప్రాచీనగ్రంథములకు మూలము ఈ చిన్న పుస్తకమే!

దేవతల లోకం నుంచి "ఈ చిన్న పుస్తకం (ఆది పురాణం) Senzar అనే రహస్య దివ్య భాషలో వ్రాయబడినది.ఒకప్పుడు ఈ Senzar భాష, ప్రతి [Initiate] దీక్ష తీసుకున్న వారికి తెలుసు.

దానిలోని విషయాలు మొదటి పరిభ్రమణ, రెండవ పరిభ్రమణ (Ist and 2nd rounds of earth chain) లోని దేవతల నుండి మూడవ పరిభ్రమణలోని ఋషులు [మానిషి] నేరుగా [Direct] గా నేర్చుకున్నారు. ఈ పుస్తకంలోని II పరిభ్రమణంలో శ్రీకృష్ణ నిర్యాణం వరకు అనగా కలియుగ ప్రారంభం వరకు వివరాలు ఇవ్వబడ్డాయి.

ఇంకొక పుస్తకం వుంది. దీనిని ఎవ్వరూ పురాతనమైనదని అనరు ఎందుకంటే దాని వయస్సు 5000 సంవత్సరాలే. ఇంకొక 3 సం॥లలో [1897 AD] కలియుగపు 5000 సం॥ల [Ist cycle of dark age] పరిసమాప్తి అవుతుంది. అప్పుడిక ఈ పుస్తకంలో ఇవ్వబడిన చివరి భవిష్యద్వాణి ఫలిస్తుంది. Nostradamas వీరబ్రహ్మంగారు తదితర అనేక భవిష్యద్దర్శులు ఈ గ్రంథమును దర్శించిన వారే.

దాని తర్వాత జరిగే సంఘటనల వివరాలు భవిష్యద్వాణులు తెలియజేసే గ్రంథం తయారుగావుంది. ఈ గ్రంథం బుద్ధుని యొక్క అతి గొప్ప వారసుడు (Grend suceessar of Buddha) అయిన శంకరాచార్యుల కాలం నుంచీ తయారులో వుంది. ఈ కాలంలో (నూతన

యుగంలో) అనేక జాతుల మధ్య మానవులు మాత్రమే కాక మానవజాతి క్రింద ఉన్న ఖనిజ, వృక్ష, జంతువులు పైనవున్న అతిమానవుల (Supermen), దేవతల [divine] పరమ గురువులు [adepts] మధ్య ఇచ్చి - పుచ్చుకోవలసిన అనేక సామూహిక కర్మ పద్దీకలు వ్యవస్థీకృతము [Settle] అవుతాయి. ఇది 20వ శతాబ్దము నుంచీ మొదలు అయింది. శాస్త్రజాగ్రత్తగా (సూక్ష్మదృష్టిలో) పరిశీలిస్తే ఖనిజ జగత్తులు రేడియో-ధార్మికత పరమాణుశక్తి కనుగొనుట వృక్ష జగత్తులో వాటికి గూడ ప్రాణులవలె స్పందన వుంటుందని, పుష్పముల ద్వారా వ్యాధి నివారణ, సంకరజాతిరకముల తయారీ వాటికి కావలసిన ఖనిజములు మందులు ఎరువులుగ వేయుట.

జంతువులలో :-

ఎద్దు, గుఱ్ఱములు, మేకల కొన్ని విశిష్ట జంతు సముదాయము మానవ జాతికి దగ్గర అగుట, అతి మానవ స్థాతికి ఎదిగే ప్రయత్నాలలో Hitler, నీత్సే భారతదేశంలోని అనేక మహనీయుల పాత్ర మొదటి, ద్వితీయ, ప్రపంచపు యుద్ధముల పాత్ర – దేవతల నిజ స్వరూపాలను గుర్తించి వాటిని మానవుల వద్దకు చేర్చే శ్రీ రామకృష్ణపరమహంస పాత్ర పరమగురువులు తమ ఉనికిని తెలిపే అనేక సంఘటనలు ఈ వంద సంవత్సరాల కాలంలో [1901 to 1994 AD] జరిగిన అద్భుతాలు, 1994 – 2025 AD వరకు – అతి మానవ, దేవతల, పరమ గురువుల మధ్య జరిగే కర్మ సంబంధమైన ఇచ్చి పుచ్చుకొనుట మనం చూడబోతున్నాము. అది ఎంత అద్భుతంగా వుంటుందో, దాని ప్రభావం కొన్ని కోట్ల సంవత్సరాల వరకు ఏ దిశలో ప్రయాణిస్తుందో కూడ గుప్తవిద్య తెలుపుతుంది.

H. P. B. Dec. 1890 లో వాహన్ అనే పత్రికలో ఇలా వ్రాసింది. "నీవు నిజంగా ఆ గొప్ప కారణానికి సహాయం చెయ్యదలిస్తే ఇప్పుడే చెయ్యాలి. ఇంకొన్ని సంవత్సరాలు గడిస్తే నీ యొక్క శ్రమ వృధాయే గుప్త విద్యను సురక్షిత ఆధ్యాత్మిక శక్తి ధారలవైపు తీసుకురావాలి. లేక పోతే గుప్తవిద్య అనంతమైన అగాధంలోకి కొట్టుకుపోయి దాని మీద



విస్మృతి (మరపు) అనే సముద్రం పేర్పడి కెరటాలు నాట్యం చేస్తూ వుంటాయి.

20వ శతాబ్దపు చివరిలో, ఇంకా ఎక్కువ తెలుసుకున్న, ఇంకా బాగా చెప్పగలిగే శిష్యులను పరమ గురువులు, గుప్త విద్య యొక్క ఉనికిని 'కాదు' అనలేని సాక్ష్యాలతో పంపిసారు. అందువల్లనే మన మందరం, ముఖ్యంగా గుప్తవిద్య మీద గౌరవం ఉన్నవారు దీనిలోని విషయాలను ఎంత ఎక్కువగా ప్రచారం చేస్తే ఉన్న విషయం (ఉన్న విషయం ఉన్నట్లు) దాని గురించి చెప్పడానికి వచ్చిన వ్యక్తికి చాల సహాయము చేసిన వారము అవుతాము. దీనిని మనం అధ్యయనం యయడమే కాక సామూహిక అధ్యయన మండలి [Study Group] తయారు చేసుకుంటే, ఈనాడు పక్రియగా ఉన్న ఆధ్యాత్మిక సంస్థలు, సూక్ష్మజగత్తులో తయారు చేస్తున్న పరికంజనాలు, పరమ గురువులు ఏ ఉద్దేశంతో ఏర్పాటు చేస్తున్నారో దివ్యప్రణాళికను వీటిని ఎలా వుపయోగించుకోవాలో తెలుసుకోవచ్చు.

గుప్తవిద్య గురించి చెప్పే అతి ప్రాచీన గ్రంథంలో ఇలావుంది

ప్రశ్న : ఎల్లపుడు ఉన్నది ఏది? [What is that ever is]

జవాబు : ఆకాశం అదే శాశ్వత అనుపాదక తత్వము [Parentless]

ప్రశ్న : ఎప్పుడో వుండేది ఏది [What is that even was]

జవాబు : వేరులోని బీజ [The germ in the root]

ప్రశ్న : ఎప్పుడో వస్తూ పోతూ వుండేది ఏది?
[What is that even coming and going

జవాబు : మహాశ్వాశ

ప్రశ్న : అంటే మూడు శాశ్వతాలు వున్నాయా?
[Then there are three eternels ?]

జవాబు : కాదు మూడు ఒకటే. పైన చెప్పిన మూడింటికి చేతనత్వ భాషలో సుషుప్తి, స్వప్నజాగ్రదావస్థలు అంటాము.

ఇక గుప్తవిద్యలోని, Book of Dzyam లోని Stanza లోకి వెళ్ళి, క్రమ క్రమంగా క్రిందటి సృష్టి ఎలా ప్రళయ స్థితిలోకి [నిద్ర] వెళ్ళి తిరిగి ఇప్పటి వైవస్వత మనువు కాలం వరకు ఎలా పరిణామక్రమం జరిగిందో తెలుసుకుందాము.

ఈ Stanze ని మనం "as above so below" ప్రకారం, వ్యక్తి పరంగా, మొత్తం మానవజాతిపరంగా, పృథ్వీపరంగా, పృథ్వీశృంఖల పరంగా, పృథ్వి యొక్క పరిణామ పథకం పరంగా, సౌర కుటుంబ పరంగా అన్వయించుకోవచ్చు. ప్రస్తుత వివరణ, ఈ Stanze కి సాధ్యమైన పుడు, వ్యక్తిగతంగా ఎలా ఉపయోగించుకోవాలో తెలుసుకుందాము.

## STANZA - I

మొదటి Stanza లో ఈ సృష్టి ప్రారంభించక ముందు, పూర్వప సృష్టి ప్రళయ స్థితిలోకి వెళ్ళుట (లయమగుట) తెలుపబడినది. ఈ విధ మైన ప్రయత్నము ఎంత కష్టమో మనము అర్థము చేసుకొనవచ్చును. ఎందుకంటే లయస్థితి లేక నిద్రాస్థితి గురించి నిషేదాత్మకమైన వివరణ [Negative Exlanation) ఇవ్వగలము. తప్ప విధేయాత్మకంగా ఏమీ చెప్పలేము. ఆధ్యాత్మిక జగత్తులో అతిముఖ్యమైన మార్గదర్శక సూత్రము "As Above So Below" ప్రకారము సృష్టియొక్క లయ సితిని, లయ సితిలోకి వెళ్ళే ప్రక్రియను మనము ప్రతిరోజూ రాత్రి నిద్రలోకి వెళ్ళే సంఘటనతో పోల్చవచ్చు.

మొదటి Stanza ను, దానిలోని శ్లోకాలను ఒకదాని తర్వాత ఒకటి విశ్లేషణ చేసుకుంటూ వెళ్ధాము.

---

1. THE ETERNAL PARENT WRAPPED IN HER EVER-INVISIBLE ROBES HAD SLUMBERED ONCE AGAIN FOR SEVEN ETERNITIES

దృగోచరము కాని వసనములు (Invisible Robes) చుట్టబెట్టి శాశ్వత జగత్పితరులు మళ్ళీ ఏడు అనంతముల వరకు సుషుప్తిలోనికి వెళ్ళారు.

---



ఇది ఏకమేవ- అద్వితీయము (One all state) స్థితి - ప్రళయ కాల స్థితిని వర్ణిస్తుంది. సహజంగా ఇటువంటి స్థితిని సంకేతాత్మకంగా, నకారాత్మకంగా మాత్రమే వర్ణించగలము.

(A) శాశ్వత జగత్ - పితరులు : ఆకాశం

(B) దృగ్గోచరము కాని బట్టలు : మూల ప్రకృతి

ప్రతి దృగ్గోచర పరిస్థితికి కారణము ఉపాధిగా పనిచేసేది. దీని నుంచీ ఆకాశం "వికిరణ" చెంది అనేక రూపాలు (తన్ మాత్రలు) దాలుస్తుంది.

(C) 7 అనంతాలు :-

అంటే పూర్వపు సృష్టి - స్థితి నుంచి లయం నొందుటకు పట్టిన 7 మన్వంతరాల కాలము అనగా బ్రహ్మ యొక్క 100 సంవత్సరాల కాలము.

[ 311040 × 10 ⁹ )సంవత్సరాలు ]బ్రహ్మయొక్క పగలు 437 × 10 ⁷ year అతి ఉచ్ఛ అరూపస్థితిలో (Abstract) గుప్తవిద్యలో 4 అనే సంఖ్య లేక రూపము పురుష సంకేతము. కాని భౌతిక అభివ్యక్తి చెందినపుడు 3 పురుష శక్తికి, 4 స్త్రీ శక్తికి సంకేతాలు. కాని వ్యక్తి గతంగా దీన్ని రాత్రి పడుకునే ముందు నిద్రలోకి జారుకునే విధంగా గుర్తించాలి వ్యక్తి తన (3) ఆది, అనుపాదకె, ఆత్మ + బుద్ధి, మనో, కామ, స్థూల (4) కోశాలనే బట్టలను జారవిడిచి వాటి బిందు స్థానాలలో దృగ్గోచరము కాని బట్టలను చుట్టపెట్టకొని లయస్థితిలో వుంటాడు.

2. Time was not for it way asleep in the infinite bosom of duration.

కాలము లేదు. ఎందువలన అంటే అనంతము యొక్క హృదయములో కాలము నిద్రించుచున్నది.

కాలం అనే భ్రాంతి, మనము ఒక చేతనత్వ స్థితి నుండీ ఇంకొక చేతనత్వ స్థితిలోకి అనంతంలో ప్రయాణిస్తున్నప్పుడు కలుగుతుంది. భ్రాంతి కలుగచేయు చేతనత్వము లేకపోతే కాలము తెలియదు. అది నిద్ర లేస్తూనే ఉంటుంది. నిజానికి వర్తమానము, భూత, భవిష్యత్తులను వేరుచేసే ఒక గణనాత్మకమైన ఊహారేఖ.

వర్తమానము అనగా :-

ఆదర్శములను (Idealisme) భవిష్యత్తు గర్భంలో మానసిక అరూపస్థితి నుంచి, (absract level) క్రిందికి దిగి భూతకాలంలో గుర్తులు [Memories] గా మారే ప్రక్రియ.

ఉదాహరణకి :- సముద్రములోకి వడవేసిన లోహపు ముక్క ఆకాశం నుంచి వదలినపుడు ఉద్భవించిందని, నీటిలోకి ప్రవేశించిన తరువాత తన ఉనికిని కోల్పోయిందని అనము కదా!

అవ్యక్తాని భూతాని వ్యక్త మధ్యాని భారత
అవ్యక్త నిధనాన్యేవ, తత్రకా పరి దేవనా॥ [గీత 26, 28 శ్లో]

ఈ ప్రపంచంలో కనబడే సర్వభూతాలు ఇంతకు ముందు లేవు. మధ్యలో కనబడుచున్నవి చనిపోయిన తర్వాత ఎవరు ఎట్టి రూపము పొందుదుమో తెలియదు. దానిని గూర్చి విచారమేల? అదే విధముగా వ్యక్తులు, గ్రహాలు సృష్టి అంతా ఒక భవిష్యత్‌లో నుంచి "పడి" భూత కాలంలో "సమసి" పోతారు. వర్తమానములో కాలము- జాగాగా (పదార్థముగా) మన ఇంద్రియాలు గోచరిస్తాయి.

[భగవద్గీత 11వ అధ్యాయము, విశ్వరూప సందర్శనము ఈ దృష్టి కోణంతో చదవండి.]

పై వాక్యాన్ని, వ్యక్తిగతంగా అన్వయించుకుంటే నిద్రలోకి వెళ్తున్న వ్యక్తి ముందు తన 7 కోశాలయొక్క Permanent atomsను సృజిస్తారు. అనగా బీజ రూపంలోకి వెళ్తాడు. ఆకాశం లేదు. గనుక చేతనత్వం నిద్రిస్తుంది. కాల విస్మృతి కలుగుతుంది.



3. Universal mind was not, for there were no Ah-Hi to contain it.

విరాట్ మనస్సు లేదు. దానిని ఉపయోగించుకొనడానికి అహ-హి లేదు.

సంకల్పము, ఆలోచన, కోరికల సమన్వయ చేతనత్వమునకు "మనస్సు" అని పేరు.

అహ-హి సంకల్ప ఆలోచనలకు వాహకములుగా పనిచేసే శక్తులు దైవీ శక్తులు. ఇవి తమదైన విశిష్ట చిత్‌శక్తి (Intelliegence) కలిగి, ప్రకృతి తన నియమాలకు అనుగుణ్యంగా ప్రవర్తించేటట్లు చేస్తాయి. కాని వీటిని రూపు దాల్చిన ప్రాకృతిక శక్తులుగా భావించరాదు.

వ్యక్తిగతంగా దీనిని సాధకుడు నిద్రాస్థితిలో బాహ్యదేశకాలస్థితిని దాటి, తన అంతరంగంలో ప్రవేశించి, సాధన యొక్క పటిమతో ఆ మానసిక శక్తులను ఉపయోగిస్తాడు. దానికి ఉదాహరణగా వివేకానంద నిద్రపోయేముందు, భృకుటిలో చూసే 'జ్యోతి'గా అనుకోవచ్చు. (అర్థం చేసుకోవచ్చు)

సాధారణ వ్యక్తి అయితే ఈ స్థితిలో అనవసర ఊహాగానాలు చేస్తాడు. అ నిద్రకు (Sleep lessness) లోనవుతాడు.

అహ-హి ని శ్వాసగా గుర్తించి, నిద్ర ముందు శ్వాసలోని మార్పు గమనించవచ్చు.

4. The seven ways to bliss were not, the great causes of misery were not, for there was no one to produce and get Ensnared by them

ఆనందానికి 7 మార్గాలు లేవు. (ఇ) దుఃఖానికి మహాకారణాలు లేవు. ఎందుకంటే వాటిని తయారుచేసి బంధింపబడే వారు లేరు.

(a) సత్, చిత్ ఆనంద స్థితికి చేరుకొనే 7 మార్గాలు లేవు. ఎందువల్లనంటే ప్రపంచం లయస్థితిలో ఉన్నది.

(b) 12 నిదానములు :- ఉనికి యొక్క కారణాలు లయస్థితిలో ఉన్నవి. కనుక, సృష్టికి కారణము అయిన ద్వాదశ రాశిచక్రము కూడా పనిచేయుటలేదు. అందువల్ల దాని ప్రభావము వల్ల బాధపడేవారు లేరు. వ్యక్తిగతంగా, సాధకుడు ఇక్కడ అంటె, నిద్రయొక్క ఈ స్థితిలో తన ఆ రోజు జీవితాన్ని Rewinding Process (అనపాన పతి యోగము) లో చూచుకుంటూ, ద్వాదశ రాశులకు తన శరీరానికి గల సంబంధం ఇతర వ్యక్తులతో సంబంధాలలో గల దోషాలను (వారివి కాదు, తన దోషాలు మాత్రమే) గమనించి, వాటికి నిదానాలను (దోష సవరణ) గమనించి, తగిన ప్రాయశ్చిత్త విధానాలను నిర్ణయించుకోవాలి. సాధ్యమైతే ఆ రోజు సంఘటనలను Ego (ఆత్మ-సాక్షి) స్థాయిలో చూడగలగాలి.

> 5. Darkness alone filled the boundless all for father, mother and son were once more one, and the son had not awakened yet for the new wheel, and his pilgrimage thereon.
>
> అసీమిత మంతా (Boundless All) చీకటితో నిండి ఉంది. (a) ఎందువల్లనంటే తండ్రి, తల్లి, పుత్రుడు మళ్ళీ ఒకటి అయ్యారు. పుత్రుడు మళ్ళ కొత్త చక్రమునకు మేల్కొలేదు. తన యాత్ర మొదలు పెట్టలేదు.

(a) చీకటి తల్లి + తండ్రి, కాంతి వారి పుత్రుడు నిజానికి చీకటి అంటే ఇంద్రియాతీత వెలుగు. ఏది కన్ను దర్శించలేదో అదే చీకటి, ఏది చెవులు వినలేదో అదే నిశ్శబ్దము. ప్రకృతి అంతా ఒకే మూల తత్త్వముతోనే లయమైనపుడు, ఇంద్రియ గోచరములన్ని (మనస్సు కూడా ఒక ఇంద్రియమే) చీకటి తోడి, లయంతోడి వెళ్ళిపోతాయి. కారణము మాత్రమే మిగులుతుంది.



గుప్తవిద్య ప్రకారం బ్రహ్మమే తల్లి, తండ్రి, తనయుడు లేక జీవితము - చేతనత్వము - శరీరము. బ్రహ్మాండములో ఆది సృష్టి - గ్రహ శృంఖల (Planetary Chain) పృథ్వీ, ఆత్మిక భాషలో పేరు చెప్పలేని దైవము (Unknown Diety) గ్రహము యొక్క ఆత్మ-మనిషి

మనిషి - ఆత్మ పదార్థముల కలయిక లేక ఈ ఇరువురి నుండి ఉత్పత్తి అయినవాడు.

అతని చరిత్ర మొదలు కాలేదు. చక్రం తిరగడం మొదలవలేదు.

వ్యక్తిగత సాధనలో, నిద్రలోకి జారుకుంటున్న సాధకుడు తన శ్వాసను గమనిస్తూ, శ్వాస యొక్క ప్రక్రియ గమనము [ఉచ్ఛ్వాస - నిశ్వాసములను) పరిశీలించాలి.

[Note :- లాహిరీ మహాశయుల జీవిత చరిత్ర ఒక యోగి ఆత్మకథ; క్రియా యోగం తరచి తరచి చదవండి.]

> 6. The seven sublime lords and the seven truths had ceased to be, and the universe the sun of necessity was immersed in para nishpanna, to be outbreathed by that which is and yet is not naught was.
>
> ఏడు సత్యములు, ఏడు అత్యున్నత శక్తులు తమ ఉనికిని కోల్పోతాయి.
>
> (a) అవసరపు - పుత్రుడు (Son of necessity) అయిన విశ్వం పరానిష్పన్నలో మునిగి ఉంది.
>
> (b ఏదయితే ఉన్నా లేకుండా ఉన్నదో - దాని నుండి బహిర్గత మగుటకు ఏదీలేదు.

౬. ఏడు అత్యున్నత శక్తులు :-

పంచభూతాలు, మనో, బుద్ధి అనేవి ఇంకా రాబోయే రెండు భూతములు Elements లేక తత్వములు) మొత్తం కలిపి ఏడు అత్యున్నత శక్తులు ఇవి సప్తభూతముల యొక్క సర్వోచ్ఛ అధిపతులు. వీరే 7 లోకాలను, ఆ తత్వములకు కావలసిన స్వభావాలను లక్షణాలను దేశ-కాలాన్ని బట్టి ఇస్తారు.

ఇప్పటికి నాలుగు సత్యములే-నాలుగువేదాలే బహిర్గతమయ్యాయి, అయిదవ వేదం రాబోతుంది. పృధ్వి, జలము, అగ్ని, వాయువు ఈ నాలుగు తత్వముల యొక్క సత్యదర్శనం ఇపుడు చాలా సులభం.

ఆకాశతత్వం (అనగా శబ్దములు) ఇప్పుడు నెమ్మదిగా క్రిందకు దిగుతున్నది "పరానిష్పన్నస్థితి" ప్రతి సృష్టి ఒక మహా కల్పాంతరపు, నిరపేక్ష పూర్ణత [Absolute Perfection]స్థాయిపొందుతుంది అక్కడ విశ్రాంతి తీసుకొని, మళ్ళీ"అవసర-పుత్రుడు" (Son of nece--ssity) గా ఏ పరిపూర్ణతా స్థాయి (Perfection) లక్ష్యముగా పెట్టుకున్నచో, దానికి అవసరమైన నూతన పరిస్థితులు మలచుకుంటాడు.

అందువల్ల పరానిష్పన్న స్థితి :-

ఒక నిష్క్రియ, తామసిక స్థితికాక తర్వాత వికాస క్రమానికి కావలసిన పనిముట్లు, వాతావరణం తయారు చేసుకొనుటయే కాక, ప్రస్తుత లయస్థితిలో ఇది వరకు ఉన్న [లయస్థితికి చేరుకున్న స్థితి] ప్రపంచంలోని లోపాలను సరిచేసి, తీసుకురావలసిన పూర్ణతలను (Perfection) పోల్చి చూసుకొని, దానికి కావలసిన ముడి పదార్థములను, పరిస్థితులను నిర్మించు కుంటుంది.

ఈ మార్పులు ఆది-అనుపాదక-ఆత్మ- స్థాయిల్లో జరుగుతుంది. కనుక ఇదిఅత్యంత ప్రముఖమైన మెట్టు సృష్టినిర్మాణ కార్యంలో అయినా సంపూర్ణ నిష్క్రియతగా కనిపిస్తుంది.



వ్యక్తిగతంగా సాధకుడు ఈ స్థితిని తన లోపాలను సవరించాలని అతీంద్రియ శక్తులను ప్రార్థించవచ్చు. లేక అగోచర సహాయకుడుగా అనేక మందికి ఉపయోగపడవచ్చు.

7. The causes of existence had been done away with the visible that was and the invisible that is, rested in eternal non-being the one being.

ఉనికికి కారణాలన్ని చెరిపి వేయబడ్డాయి. ౬) దృగ్గోచరమైన భూతకాలం, ఇప్పుడు దృగ్గోచరము కానిది, అంత ఆశాశ్వత ఉనికి-రహిత స్థితిలో విశ్రాంతి తీసుకుంటున్నాయి. అదే ఉన్న ఒక స్థితి

ఉనికికి-కారణాలు :-

అనగా విజ్ఞానానికి తెలిసిన కారణాలే గాక, ఆధ్యాత్మిక కారణాలు కూడా ముఖ్యమైనవి. "ఉండాలి" అనే కోరిక, (The desire to exi-st) ఇది మాయా - నిదానము ప్రక్రియ వల్ల ఏర్పడుతుంది. "జీవించాలి" అనే కోరిక ఒక పరమాణువు నుంచి సూర్యుని వరకూ కనిపిస్తుంది. ఇది "సృష్టి యొక్క ఉనికి ఉండాలి." అనే దైవీ ఆలోచన యొక్క ప్రేరణ, ప్రకృతి నియమాలుగా ప్రతిబింబిస్తుంది. గుప్తవిద్య ప్రకారము కోరిక అనబడే దాని వెనకాల ఉన్న అసలు కారణము అసలు ఉనికికి వెనకాల ఉన్న అసలు కారణము ఎప్పుడూ దాగే ఉంటుంది. దాని సుదూర మొట్టమొదటి పరిచయము కూడా మానవ మేధస్సు అతి కష్టముగా అందుకొనగలిగే Abstraction. ఈ Abstraction క్రింద మానవ స్వరూపము ధరించే దేవతల ప్రపంచము [Anthropomorp-hized] వస్తుంది. కారణము లేకుండా దీని ఉత్పత్తి అయినా మనస్సు గ్రహించలేదు. అలాంటి స్థితిలో అది Blank అ యి పో తు ం ది. చివరకు విజ్ఞానము, ఆ ధ్యా త్మి క త ఆ స్థితికి చేరుకోవలసిందే [యతోవాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ] కాని మ న సు ను

ఆ స్థితికి తీసుకు వెళ్ళకుండా చాలా ముందే ఆగిపోతున్నాము, ఈ ఆధ్యాత్మిక Abstractions (అరూప స్థితి) ఆవిరి నుంచి నీరు, నీటి నుంచి మంచువలె దింపుకోనవచ్చును.

వ్యక్తిగత సాధనలో నిద్రకు కారణము : వ్యక్తిగత ఉనికిని తాత్కాలికముగా మరచిపోవుట" అనే స్థితి [అదే "Eternal man deing the being] పట్టుకొనుటకు ప్రయత్నించాలి.

8. Alone the one form of existence stretched boundless, infinite, causeless, in dreamless sleep: and life pulsated unconscious in universal space, throughout that all - presence which is sensed by the opened eye of the dangma.

ఒంటరిగా ఒకే రూపము గల ఉనికి a) సీమ రహితముగా, కారణ రహితముగా స్వప్నరహిత నిద్రలో విస్తరించింది b) తానే ఉనికి_అంతా_అయిన దానిలో, విశ్వాంతరాళములలో జీవితము మూర్ఛస్థితిలో స్పందిస్తూనే ఉంది. దీనిని Dangma యొక్క తెరువబడిన కన్ను మాత్రమే తెలుసుకుంటుంది.

a) ఒకే రూపము గల ఉనికి :- ప్రాచీన పాశ్చాత్య [ఎక్కడి నుంచి అయితే అన్ని ఉద్భవించి ఎక్కడికి అన్నీ చేరుకుంటాయో] ఆధునిక శాస్త్రజ్ఞులు కూడా ఆ దారిలోనే ఒక మూల పదార్థము [Hydrogen atom ఒకే శక్తి, విద్యుత్ అయస్కాంత తరంగాల వైపు ప్రయాణిస్తున్నారు.

స్వప్న రహిత స్థితి :- 7 చేతనత్వ స్థాయిలలోను, ప్రతి స్థితిలోనూ మనస్సు యొక్క కొంతభాగం వ్యక్తమవుతుంది. అందులోని ఒక స్థితి



స్వప్న రహిత స్థితి DANGMA యొక్క తెరువబడిన కన్ను దీనినే శివుని తృతీయ నేత్రం అంటారు. లేక జీవన్ముక్తుని ఆధ్యాత్మిక కేంద్రం.

వ్యక్తిగత సాధనలో శ్వాసచూస్తూ నిద్రకు ఉపక్రమించిన సాధకుడు తన గడిచినరోజును విలోమక్రమములో ఆరోజు ప్రొద్దునవరకు గమనిస్తాడు జరిగిన తప్పులను దేశకాలాతీత శక్తులను ఉపయోగించి సవరించుకుంటూ ఆ క్రిందటి రోజు స్వప్నరహిత నిద్రాస్థితిలోకి జారుకుంటాడు.

9. But where was the dangma when the alaya of the universe was in paramartha and the great wheel was anupadaka?

ప్రపంచము యొక్క ఆలయము పరమార్థములో ఉన్నప్పుడు Dangma ఎక్కడ ఉంది? [a] పెద్ద చక్రము అనుపాదకము అయి ఉన్నది.

ఆలయ : మనస్సుకు ఆలయము పదార్థము, అనగా మనస్సు యొక్క అభివ్యక్తి పదార్థము ద్వారానే జరుగుతుంది. అలాగే ఇంకా ఉచ్ఛస్థాయికి వెళ్ళినపుడు మనస్సు ఆత్మకు ఆలయముగా మారుతుంది. మొత్తం జీవితానికి ఆలయమైన ఆ విరాట్ మనస్సుని ఎవరు గమనిస్తున్నారు?

అనుపాదక :

అనుపాదక అనగా తల్లిదండ్రులు లేనటువంటి స్థితి సాధారణముగా ఈ పదాన్ని విశిష్టమైన దేవతా గణాలకు ఉపయోగిస్తారు. ఈదేవతా గణాలను "స్వయం భూలు" అంటారు. అందువల్ల స్వప్నరహిత నిద్రలో ఈ విశాల చక్రము [ప్రపంచము] అనుపాదక స్థితిలో ఉన్నది.

వ్యక్తిగతంగా ఈ స్థితిలో సాధకుడు గాఢ నిద్రలో ప్రవేశిస్తాడు. కాని పూర్వజన్మ సంస్కార విశేషముల వల్ల ఆ స్థితికి సాక్షిగా కూడా ఉండగలడు.

## STANZA - II

రెండవ Stanzaజాగ్రత్తగాగమనించకపోతే మొదటి Stanzaలో చెప్పబడ్డ విషయాలే చెప్పబడ్డాయి అనిపిస్తుంది. కానీ మొదటి Stanza కి, రెండవ Stanza కి మధ్యనున్న తేడా తెలువడానికి ప్రయత్నిస్తే అది ఒక ఉద్గ్రంధమౌతుంది. అందువల్ల ఈ తేడాలను గమనించే బాధ్యత చదివేవారి యొక్క [Intuition] బుద్ధికి తేక Wigher faculties[ఉచ్ఛ ఇంద్రియములకు] వదలి వేయబడింది. నిజానికి ఇక్కడ చెప్పబడుతున్న Stanzaలు అన్ని కూడా భౌతిక మేథస్సుతో కాక, ఉచ్ఛ మేథస్సు ద్వారానే గ్రహించాలి.

మొదటి Stanza గాఢ సుషుప్తి గురించి తెలుపుతుంది. రెండవ Stanza గాఢ సుషుప్తిలో, లయస్థితిలో, ఆత్మపరిధి చేరుకున్న తరువాత జరిగే మార్పులను వివరిస్తుంది.

1. Where were the builders, the luminous sons of manvantaric dawn? In the uuknown darkness in their AH-HI paranishpanna. The producers of form form no form-the root of the world-the devamatri and svabhavat, rested in the bliss of non-being.

మన్వంతరం, ఉషోదయాల యొక్క దివ్యపుత్రులేరి, నిర్మాణకర్తలేరి [a] పరానిష్పన్న స్థితిలో ఉన్నవారు, అంతుతెలియని చీకటిలో అహ-హిలో ఉన్నారు. అరూపస్థితిలోని ఆనందములో, దేవమాత్రి, స్వభావములు, ప్రపంచానికి మూల కారణములు, రూపరహితము నుంచి రూపము తెచ్చే కారణాలు విశ్రాంతి తీసుకుంటున్నాయి.



[a] ఉషోదయము యొక్క దివ్యపుత్రులు. వీరు సృష్టి నిర్మాణ కర్తలు. మన Planetary System వరకూ Earth Chain లోని 7 గ్రహాలకు నిర్మాణ కర్తలుగా గుర్తించాలి. ప్రళయం అనే పదాన్ని అన్ని రకములైన ప్రళయములకు వ్యక్తిగత నిద్రలోని ప్రళయము [ఒకరోజు నుంచి] మహా కల్పాంతములోని ప్రళయము అనే అర్థము వరకు తీసుకొనవచ్చును. ఆ స్థాయిల్లో వివరించుకొనవచ్చును.

[b] పరానిష్పన్న ! అనగా పరానిష్పన్న స్థితి ఇప్పుడుగానీ, తరువాత గానీ, ఎప్పుడో అప్పుడు కనిపించే పదార్థములన్నీ ఈ స్థితికి చేరుకుంటాయి. పరమార్థము లేని పరానిష్పన్న స్థితి అనందాన్ని. ఇవ్వదు కేవలం లయ స్థితి ని మాత్రమే తెలుపుతుంది. వ్యక్తిత్వపు బరువు (Weight of Individuality) లేని స్వచ్ఛమైన మనస్సు, అనేక జన్మల సంస్కారములను ఆత్మగతం చేసుకున్నప్పుడు ఏర్పడే సామూహిక ఉనికి (Creative Consciousness) వ్యక్తిగత అనుభూతులను పక్కకు నెట్టి, అనంత పారమార్థిక (Infinite Devine) అనుభూతికి దారి తీస్తుంది.

వ్యక్తియొక్క నిద్రాస్థితిని వివరించే ఈ స్థితి ఉచ్ఛ మానసిక స్థాయిలలో, సామూహిక చేతనత్వం పొందటానికి చేసే ప్రయత్నాలు తెలుపుతుంది.

2, Where was silence? Where the ears to sense it? No, there was neither silence for sound; naught save ceaseless, eternal breath, which knows it self not.

నిశ్శబ్దము ఎక్కడ ఉన్నది? దానిని అనుభూతి పొందే చెవులు ఎక్కడ ఉన్నవి? లేవు. అక్కడ నిశ్శబ్దము లేదు. శబ్దము లేదు. [a] నిరంతర శాశ్వత శ్వాసతప్ప ఇంకా ఏమియూ లేదు. అది తనను తాను తెలుసుకోలేదు.

[a] వస్తువులు తమ భౌతిక ఉనికిని కోల్పోయినా, తమ అస్తిత్వమును కోల్పోలేదు. అనే ఆలోచన భారతీయ మనోశాస్త్రానికి ఆధారభూతమైనది. పదాలమధ్య కనుపించే ఈ విరోధాభాసము వెనుక ప్రకృతిలోని ఒక నిగూఢ సత్యము ఉన్నది. దీనిని గురించి వాదించుకోవటం కంటే, మనస్సు ద్వారా అర్థం చేసుకోవడం మంచిది. లయస్థితిలో ఉనికిని కోల్పోయిన వస్తువులు, మళ్ళీ సృష్టి ఆదిలో ప్రకటితం అవటం ఈ సత్యాన్ని నిరూపిస్తున్నాయి.

"శ్వాస" అనేకార్థములు గల మాట. శ్వాస సంస్కారాలను నిర్మించటానికి చాలా ప్రముఖపాత్ర వహిస్తుంది. గాఢ నిద్రలో కూడా, శ్వాస నిరంతరం శ్రమిస్తూ, తన పని తాను చేసుకుంటూ పోతుంది. వ్యక్తిగత సాధనలో ఈ స్థితిలో జరిగే మనోమయకోశ మార్పులు (ఎలా చేయాలి?) శ్వాసలోని మార్పులుగా రూపొందుతాయి.

> *3.* The hour had not yet struck; the ray had not yet flashed into the germ; the matri. padma had not yet swollen.
>
> ఇంకా సమయము ఆసన్నము కాలేదు. విత్తనములోనికి కిరణము ఇంకా మెరవలేదు. [a] మాతృపద్మము ఇంకా ఉబ్బలేదు.

[a] లయము చెందిన విత్తనములన్నీ కూడా మన్వంతరాంత కాలములో నిద్రాణమయి ఉన్న గ్రహగోళకములు దాని. మీద లయస్థితికి ముందు అభివ్యక్తి చెందిన జీవితములు కూడా విత్తనములే. కాలము ఆసన్నమవలేదు. కనుక అవి అన్నీ తమ తమ లక్షణాలన్నింటినీ నిగూఢ పరచుకొని విత్తన రూపములోనే ఉన్నాయి.

వ్యక్తిగత జీవనములో, ఆ ముందురోజు జరిగిన సంఘటనల స్వరూప స్వభావములను నిద్రాస్థితిలో దైవశక్తులకు అందచేసిన తర్వాత



ఆ దైవ శక్తులు రెండవరోజు రూపుదాల్చబోయే సంఘటనలకు ఈ "ముడి సరుకులు" ఉపయోగించి కావలసిన, తగిన స్వరూపాల్ని ఇస్తున్నప్పటికీ, ఈ పరిణామక్రమమును అందరూ గుర్తించలేక పోతున్నారు. అందువల్లనే సమస్యలకు పరిష్కారము దొరకనపుడు "Let us Sleep over it" అనే నానుడి వచ్చిందేమో!

[b] ప్రకృతిలో ద్వివిధాత్మకమైన సృజనాత్మక శక్తికి సంకేతం "పద్మము" ఆ సృజనాత్మక శక్తులు భౌతికజగత్తులో పదార్థము Matter మరియు శక్తి (Energy) వేడి మరియు నీరు పద్మము వేడి (Fire) వల్ల, మరియు నీరు వల్ల ఏర్పడుతుంది. ఏ విత్తనము అయినా ప్రోధి చెందటానికి అగ్ని, జల తత్వాలు కావాలి. "మాతృపద్మం ఇంకా ఉబ్బలేదు. అంటే లయస్థితిలో ఉన్న సంస్కారాలు (Permanent atoms on different planes) అవసరమైన పదార్థ-ఊర్జ ఉనికిలోకి రాలేదు. ఇవి ఆయా తలములలో ఉనికిలోకి వచ్చినప్పుడే కదా, పరిస్థితులను మార్చగలము.

వ్యక్తిగత సాధనలో ఈ నిద్రాస్థితిని (లయస్థితిని) తనకు అవసరమైన స్థూల, కామ, మనోమయ పరికరములలో బాహ్య ప్రపంచంలోని వాతావరణం (Environment) మార్చడానికి కావలసిన పరిస్థితులు నిర్మించుకొనటానికి ఉపయోగించాలి. శ్రీ రామకృష్ణ పరమహంస జీవిత చరిత్ర గుప్తవిద్య యొక్క ఈ వాక్యానికి అద్భుతంగా సరిపోతుంది. ఆయన చేసిన సాధనలు (మాతృ పద్మములు) ఇంకా ఉబ్బటం మొదలు పెట్టలేదు. ఆయన తర్వాత రూపుదాల్చిన అవతారం అయిన పూజ్య శ్రీరామ శర్మ ఆచార్య "నేను బ్రహ్మ కమలముల బీజాలు తయారు చేశాను. (మాతృ పద్మములు) మీరందరూ నాటుకొని వాటిని పుష్పింపచేయకపోతే, నా మహత్తర సాధన వృధా అయిపోతుంది." అని అనేక సార్లు తన ఆవేదనను తెలిపారు. [మాతృ పద్మములు వికసించుట మొదలిడలేదు.]

4 Her heart had not opened for the one ray to enter, thence to fall, as three into four, into the lap of maya.

ఆ ఒక కిరణము ప్రవేశించడానికి ఆమె హృదయం ఇంకా తెరచుకొనలేదు. అక్కడ నుంచి దిగి, అది మూడు నుంచి నాలుగుగా మారి, మాయ యొక్క ఒడిలోకి ఇంకా రాలేదు.

లయస్థితిలో ఉన్న సృష్టి మెల్ల-మెల్లగా నూతన సృష్టి కార్య క్రమానికి సంసిద్ధత తెలుపుతుంది. ముందు జరగబోయే సంఘటనలు నిద్రాస్థితిలో ఆ భాసగా (Feeling) కనిపిస్తాయి.

[అనేక మంది జీవితాలలో స్వప్నాలలో భవిష్యత్ దర్శనం ఈ వాక్యంలో చెప్పబడిన చేతనత్వ కార్య పద్ధతి [Mechanism]వల్లనే సాధ్యమవుతుంది.]

Fohat [నూతన సృష్టికి కావలసిన అన్ని తలములలో [Planes] ఏర్పడిన మూల ప్రకృతి] మీద ముద్రింపబడిన దైవ ఆలోచన [పురుషులు] యొక్క ఆశయము [వాహకము]హృదయం. హృదయం [ఏ కేంద్రము నుంచి సంకల్పముల ఉత్పత్తి అవుతుందో భౌతిక హృదయం కాదు.] నుంచి మొదటి కిరణం ఇంకా బహిర్గతం కాలేదు. కాని లయస్థితిలో - బీజరూపంలో, కారణ రూపంలో దాని ఉనికి ఉంది. ఆ కిరణం బహిర్గతమైనపుడు తండ్రి-తల్లి-కొడుకు లేక జీవితము-మనసు-శరీరము అనే మూడు అక్కడనుంచి బుద్ధి-మనో-కామ-స్థూలశరీరాలుగా (నాలుగుగా) మారుతుంది. అప్పుడు ఇవి ౩ + 4 మాయ యొక్క ఒడిలో తన పరిణామ క్రమాన్ని కొనసాగిస్తాయి.

ఇక్కడ గుప్తవిద్యలోని ఈ వాక్యం 'ఆ భాస' [Possibilities] గురించి వివరిస్తోంది. ఇక్కడ ౨వ Stanza లోని 4వ వాక్యం లయస్థితిలో మధ్య బిందువుని సూచిస్తుంది. గాఢ నిద్రలోని అతి ప్రగాఢస్థితి



వ్యక్తిగతంగా సుషుప్తిలోని ఈ స్థాయిలో భవిష్యత్ దర్శనం అంటే తీర్చుకున్న సంస్కారాలు నూతన ప్రక్రియ క్రమానికి కావలసిన 'అగ్ని-జలము' పొంది క్రొత్త బీజాలుగా రూపొందబోతున్నాయి. మార్పులు, చేర్పులు ఇక్కడే జరగాలి. ఈ బిందువు దాటితే ఇంకా ఆ సంఘటన జరిగి తీరవలసిందే. అందువల్ల మనకి తెలిసిన అనేక మంది గొప్పవారి జీవితంలో, భవిష్యత్ తెలిపినవారు, ఆ సంఘటనలు జరగకుండా ఆపాలని ప్రయత్నించినా సాధ్యపడలేదు. పడదు కూడా.

5. The seven sons were not yet born from the web of light. Darkness alone was father-mother, svabhavat and svabhavat was in darkness.

వెలుతురు యొక్క సాలెగూడు నుంచి ఆ ఏడుగురు ఇంకా ఉత్పన్నం కాలేదు. చీకటి ఒకటే తండ్రి, తల్లి స్వభావముగా ఉన్నది, స్వభావాత్ చీకటిలో ఉన్నది,

ఏడు అనే పదము - సప్త ప్రజాపతులకు సంకేతము. బ్రహ్మ నుంచి వెలువడిన మొదటి సంతానము సంతానోత్పత్తికి నిరాకరించింది. అంటే అవి ఏ విధమైన కోరికలు లేనిస్థితిలో ఉన్నాయి. అప్పుడు బ్రహ్మ తన 'మనస్సు' నుండి సప్త ప్రజాతులను ఉత్పన్నం చేశాడు. వారు మరచి, అత్రి, అంగీరస, పౌలస్త్య, పులహ, క్రతు, వశిష్ట చాలా చోట్ల వశిష్ఠ అనే పేరు దక్షతో మార్పిడి చేయుతుంది. మూడవ మన్వంతరంలో ఈ వశిష్ఠ దక్షుని ఏడుగురు కుమారులే సప్త ఋషులుగా చెప్పబడ్డారు. సప్త ఋషుల భార్యల పేర్లు అనేక రకాలుగా ఇవ్వబడ్డాయి. [అంబా, మాలా, నిలాన్ని, అభ్రయంతీ, మాఘయంతీ, వర్షయంతీ, చుపనిక]

ఇంద్రియాతీత స్థితి చీకటి. అందులో బీజరూపంలో తల్లి స్వభావాత్ [గుణములు లయం చెంది ఉండుట]

వ్యక్తిగత సాధనలో చీకటి (సహస్రారము) తల్లి (ఆజ్ఞచక్రముగా) సప్తప్రజాపతులు, శిరస్సులో ఏడు శక్తి కేంద్రాలు - అనగా పంచేంద్రియాలకు శిరస్సులో నిర్ణయించబడిన క్షేత్రాలు, మనస్సు, బుద్ధి, నిద్రాస్థితి యొక్క 'మధ్య బిందువు' దాటగానే ఇవి మెల్ల మెల్లగా స్పందించడం మొదలు పెట్టుతాయి. వ్యక్తి సుషుప్తి నుండి, స్వప్న నుండి జాగ్రత స్థితివైపు రావడం మొదలు పెడుతాడు.

---

6. These two are the germ, and the germ is one. The universe was still concealed in the divine thought and the divine bosom.

ఇవి రెండు విత్తనాలు. ఆ విత్తనం ఒకటే. ప్రపంచం ఇంకా దైవీ హృదయాల్లో, దైవీ ఆలయముగా నిగూఢమై ఉన్నది

---

ఇక్కడ వివరిస్తున్న స్థితి ఆత్మ తలానిది, అది, అనుపాదక నుండి అనగా ఆనంద (ఆది), చిత్ (అనుపాదక) స్థాయి నుండి సత్ (ఉనికి) స్థాయికి చేతనత్వము దిగుచున్నది.

నిద్రాస్థితిని మూడు స్థాయిలుగా విభజిస్తే అన్నిటికంటె పైవార "సత్ [ Existance ]" ఇంకా లోపలికి వెళితే "చిత్ [Consciousness]" చరమ స్థితి 'ఆనంద' [bliss] ఈ వాక్యము ఆ రెండు ఆనంద చిత్ స్థాయిలో ఒకటే, ఇంకా ప్రపంచం సత్ (ఉనికి)కి తయారుగా లేదు. అని తెలుపుతుంది.

★

## STANZA - III

మూడవ Stanza సృష్టి ప్రళయ స్థితిలో ఉన్న మేల్కొనబోతున్న స్థితి (Just before awakening) తెలుపుతుంది. ఒకే చేతనత్వము (Single homogenours state) లో లయమై ఉన్న గ్రహముల చేతనత్వము వివిధ స్థాయిలను గ్రహించే కేంద్రములు - Receiving Center of different states of consciousness అతి సూక్ష్మ తలములలో (ఇంద్రియాతీత స్థాయిలలో) ప్రపంచ నిర్మాణము ఈ Stanza తెలుపుతుంది.

---

1. The last vibration of the seventh eternity thrills through infinitude. The mother swells; expending from within without, like the bud of the lotus;

అనంతమంతటా ఏడవ అనంతము యొక్క చివరి ప్రకంపనములు వ్యాపించినాయి. [a] పద్మం యొక్క మొగ్గవలె, "తల్లి" లోపలి నుండి బయటకు వచ్చినది,

---

అనంతకాల చక్రములో, క్రమగతిలో ఏర్పడిన ఖండకాలములను కూడా "అనంతము" అనే విశేషణముతో తెలుపుట ఒక రివాజు. లయస్థితికి మూడు వికాస క్రమానికి లోనై ఉన్న చివరి ఏడు ప్రకంపనాలు [7వ గ్రహ శృంఖలయొక్క ఏడు పరిభ్రమణాలు 7Rounds of the 7th chain] మళ్ళి నూతన సృష్టి మేల్కొల్పుటకు కారణమవుతాయి.

వ్యక్తిగత సాధనలో ఈ వాక్యంలోని "ప్రకంపనలు" శ్వాసను సూచిస్తాయి. నిజానికి శ్వాస వాయువు కాదు. ఆకాశం యొక్క స్పందన వల్ల ఏర్పడిన ప్రభావం The effect of pulsation in space is breath) గీతలోని 6వ అధ్యాయం ఈ రహస్యాలను చాలా స్పష్టంగా తెలుపుతుంది.

అంత కాలేచ మామేవ, స్మరన్ ముక్త్వా కళేబరం
యః ప్రయాతి సమద్భావం, యతినా త్యత్ర సంశయః ॥5॥

మరణ సమయమున (నిద్రపోయే ముందు)నన్నే తలచుకొనుచు శరీరమును (కోశముల మీద మమకారము వదలాలి.) విడిచినవాడు తప్పక నా స్వరూపాన్ని పొందును.

యం యం వాపి స్మరన్ భావం, త్యజత్యంతే కళేబరం
తం త మేవైతి కౌంతేయః సదా తద్భావ భావితః ॥6॥

కౌంతేయా! అంత్యకాలమున ఎవడు ఏ భావముతో (భావాల ఉత్పత్తి స్థానము హృదయం - శరీరం యొక్క స్పందనంలో ఇక్కడ నుంచే మొదలు అవుతుంది. గుప్తవిద్య యొక్క పై వాక్యంలో దీనినే ప్రకంపనములు అన్నారు. ప్రకంపనలు సృష్టించుటకు, అక్షరములు కారణములు లేక బీజాలు అందువల్లే ఈ అధ్యాయమునకు 'అక్షర పర బ్రహ్మయోగము" అని పేరు. అక్షరముల (నామజపము)వల్ల భావములు ఏర్పడుతాయి.)మరణిస్తాడో (నిద్రలోకి చేరుకుంటాడో) వాడు ఆ భావాన్ని అనుసరించి అట్టి స్థితినే పొందుతాడు. (రెండవ రోజు మేల్కొన్నప్పుడు ఈ మార్పును చూడగలగాలి.)

అభ్యాస యోగ యుక్తేన, చేతసా నాన్యగామినా
పరమం పురుషం దివ్యం, యాతి పార్థాను చింతయన్ ॥8॥

పార్థా! (స్థూల శరీర చేతనత్వము- State of awareness of having a physical body, జాగ్రదావస్థ) నిరంతరము ఈ 'నామజప' స్పందనలను అభ్యసిస్తూ ఉంటే ఆ చేతనత్వమే, (నామజపము ఏ చేతనత్వ స్థాయిని తెలుపుతుందో) సిద్ధిస్తుంది.

అంతేగాక సాధకుడు "ఆ బ్రహ్మ భువనాల్లోకాః" ఈ బ్రహ్మాండలో ఏ లోకముతోనైనా, ఏ చేతనత్వముతో నైనా శ్వాస (స్పందనలో) లో మార్పు తెచ్చుకొని సంపర్కం సాధించవచ్చు.



సహస్ర యుగ పర్యంతం, అహర్యత్ బ్రహ్మణో విదుః।
రాత్రిం యుగ సహస్రాంతం, తేనహో రాత్ర విదో జనాః

కాల తత్వం అంతా సంఖ్యలలో నిబిడీ కృతమైన శక్తుల లో ఉంది.

| బ్రహ్మ యొక్క పగలు | | వ్యక్తి యొక్క పగలు (12 గం.) |
|---|---|---|
| కలియుగం | 4. 32. 000 సం॥ | 4. 320 సెకనులు |
| ద్వాపర యుగం | 8,64,000 సం॥ | 8, 640 సెకనులు |
| త్రేతా యుగం | 12,96,000 సం॥ | 12, 960 సెకనులు |
| కృత యుగం | 17,28,000 సం॥ | 17, 280 సెకనులు |
| | 43 20,000 సం॥ | 43, 200 సెకనులు |

శ్వాస యొక్క "కాలము" (Time of taking a breath) బట్టి జీవ జంతువుల ఆయుః ప్రయాణం (చేతనత్వము) ఎలా మారుతుందో పరమహంస యోగానందగారు "ఒక యోగి ఆత్మకథ" లో వివరించారు. శ్వాసను మార్చుకొనుట ద్వారా వి భి న్న స్థా యి ల ను చేరుకొనుట (Change in consciousness) లాహిరీ మహాశయులు పొందిన "క్రియా యోగం" వివరిస్తుంది.

[b] ఈ ప్రకంపనాలు అగ్ని-జల తత్వములతో (మన స్వ-ప్రాణము) తన ప్రభావాన్ని చూపించినపుడు నిద్రాణమై ఉన్న సంస్కారములు "ఉబ్బటం" మొదలు అవుతుంది. ఇదంతా నిద్రాస్థితి లోనే జరుగుతున్నది. అని మనం జ్ఞప్తికి ఉంచుకోవాలి.

2. The vibration sweeps along, touching with its swift wing the whole universe and the germ that dwelleth in darkness: The darkness that breathes over the slumbering waters of life.

ఆ స్పందన ముందుకు కొనసాగుతుంది. [Sweeps along] తన రెక్కలు (శ్వాస) యొక్క తీవ్ర వేగంతో మొత్తం ప్రపంచాన్ని చుట్టు కుంటుంది. విత్తనం చీకటిలోనే నివసిస్తుంది. నిద్రాణమై ఉన్న ప్రాణ-జలముల [Water of life] మీద చీకటి తన శ్వాసను ఆవరింప చేస్తుంది.

ఇక్కడ నిద్రాణమైన ప్రాణ జలములు నారాయణ తత్వంగా గుర్తించాలి. ఇంకా బ్రహ్మ, విష్ణువు నాభి నుండి ఉత్పత్తి కాలేదు. అందువల్ల చీకటి 'అతీంద్రియ స్థాయిలో' ప్రాణ జలముల మీద నూతన సృష్టికి ఏర్పడిన అవ్యక్త స్థాయిలో ఉన్న మూల [ప్రకృతి మీద] స్పందనలు ఆవరించుకున్నాయి. వ్యక్తిగత స్థాయిలో ఈ ప్రాణ-జలాలను-'సజల శ్రద్ధ'గా ఉపయోగించుకోవాలి.

3. Darkness radiates light, and light drops one solitary ray into the mother-deep. The ray shoots through the virgin - Egg; the ray causes the eternal egg to thrill, and drop the non-eternal germ, which condenses into the world-Egg.

చీకటి కాంతిని ప్రసాదిస్తుంది. కాంతి తల్లి యొక్క లోతులలో ఒంటరి కిరణాన్ని దింపుతుంది ఆ కిరణము Virgin Egg (ఇంకా సృష్టి ప్రకంపనలకు లోనుకాని అండము)ను ఛేదిస్తుంది. శాశ్వత అండమును ]Eternal Egg] ఆ కిరణము పులకింప చేస్తుంది ఆ శాశ్వత విత్తనము క్రిందకు దిగుతుంది. అది బ్రహ్మాండము [World Egg] గా ఘనీభవిస్తుంది.

విష్ణువు నాభి నుండి ఒంటరి కిరణము (బ్రహ్మ) బహిర్గతం అయింది ఒంటరి కిరణం తల్లి యొక్క లోతులలో పడడం అనగా దివ్య ఆలోచన లేక బుద్ధి మూల ప్రకృతిని స్పందింప చేయడం.



Virgin-Egg - కన్య లక్షణములు గల అండము - అనగా తపించుట చేత, లేక వేడి చేయుట చేత ప్రోది చెందగలిగే స్వభావము ఏర్పడుట.

బ్రహ్మకు ఆ అనంత జలరాశిలో (Virgin egg) ఎలా సృష్టి మొదలు పెట్టాలో తెలియక పోతే, జలముల కదలిక వల్ల శబ్దము వికశించింది. తప-తప అని రెండు మాటలు వినిపించింది. ఈ నిరంతర స్పందన వల్ల వేడి పుట్టి, మెల్లగా అందున్న "విత్తనము' అశాశ్వత్వమగు లోకాలలోకి దిగుతుంది. అది బ్రహ్మాండముగా (అశాశ్వతలో అనగా కాలానికి బద్ధమై ఉండుట) ఏర్పడుతుంది.

గుడ్డు (Egg) ఒక అద్భుతమైన సంకేతము (Symbol) గుడ్డు ఏ విధంగా లోపల ఉన్న జీవితము [Life principal] యొక్క స్పందనల వల్ల పగిలి, అశాశ్వత భౌతికరూపం, వేడివల్ల దాలుస్తుందో, సృష్టి కూడా అదే పద్ధతిని అనుసరిస్తుంది. గుడ్డు ప్రపంచము యొక్క సంకేతముగా, ఏర్పడుటకు ప్రతిజ్ఞగా, మరియు శక్తిగా [Potency] గా ఉపయోగపడుతుంది. అంతేగాక ఇది అంతయు లేని వృత్తముగా అనంతానికి సంకేతముగా ఉపయోగపడుతుంది. అండము యొక్క సంకేతము విద్యలో అభివ్యక్తీకరణ[expression of lifeపరమాణువునుంచి గ్రహము వరకు మనిషి నుండి దేవతల వరకు, వృత్తాకారములో ఉంటుంది. అని తెలుపుతుంది. అన్ని దేశాలలో, మతాలలో, అనంతము, సనాతన్వము యొక్క సంకేతాన్ని తన తోకను నోటితో పట్టుకున్న సర్పము ద్వారా సూచిస్తారు. దీని అర్థమును స్పష్టముగా తెలుసుకొనుటకు గోళము లేక వృత్తము యొక్క కేంద్రము నుండి చూస్తున్నట్లు భావించాలి. అప్పుడు దృష్టి యొక్క క్షేత్రముగానీ, ఆలోచనలుగానీ, వ్యాసార్థములవలె"తాము' కేంద్రము నుండి అనంత విశ్వములోకి అన్ని వైపులా అవధులు లేనట్లు విస్తరిస్తుంది. ఈ సంకేతికమైన వృత్తాన్నే Whose centre in every where and circumference no where అని అంటారు.

బ్రహ్మాండము-భౌతిక, విశ్వనిర్మాణాత్మక, ఆధ్యాత్మిక పరంగా చాలా విశిష్టమైన సంకేతము. ఇది ఎక్కడెక్కడ ఉపయోగించబడుతుందో అక్కడక్కడ శాశ్వతత్వము, అనంత తత్వము, పునరుజ్జీవింపబడుట, పునర్నిర్మించబడుట అనే ప్రజ్ఞను సూచిస్తుంది.

స్వీయ శక్తితో, స్వయం ఉత్పత్తి యొక్క రహస్యం ఏ విధంగా అండములో వేడి, తేమ మరియు కనిపించని సృజనాత్మకత శక్తి వల్ల జరుగుతున్నదో అదే విధానం బ్రహ్మాండములో జరుగుతుంది. కనుక అండమును సృష్టికి సంకేతముగా ఉపయోగించుట చాలా ఉచితము.

హిరణ్యగర్భుడు ఏడు సహజ భూతముల ద్వారా ఆవరింపబడి వుంటాడు. అందులో మూడు అదృశ్య రహస్యమయ స్థితిలో, నాలుగు భౌతిక అభివ్యక్తి (ఇంద్రియముల ద్వారా గోచరించగలిగే) గలిగి వుంటాడు. అవి 1. పృధ్వి 2. జలము 3. అగ్ని 4. వాయువు

విష్ణు పురాణంలో అహంకారము అనేది ఇంకొక రహస్యమయ భూతంగా [element] చెప్పబడినది.

వ్యక్తిగత సాధనలో "అండము" రెండవరోజు సాధించవలసిన లక్ష్యపరిధి అనుకుంటే (తాను అనే కేంద్రము నుంచి విభిన్న దశలలో) విభిన్న సంకల్పాలు) దానికి తగిన వేడి (ఆలోచనలో) తేమ (వనరులు సమీకరించి దానిని ఉపయోగించే ప్రాణశక్తి) అభివృద్ధి చేసుకొని, వాటి కార్యసిద్ధి అయ్యే వరకు నిరంతర సంకల్పములతో ప్రేరణ ఇస్తూ ఉండాలి. అండమును పక్వానికి తేవాలి.

ఇంకా నిద్ర మత్తు వదలక ముందే. పర్యాలీనమైన సాధనను ఇక్కడ పొందు పరుస్తున్నారు. వేడి. తేముల కలయిక, సంకల్పముల స్ఫూర్తి అవసరమును బట్టి పొందు పరచుకోవాలి.

నిద్ర మత్తు వీడక ముందే ప్రక్కమీద కూర్చొని ముందు తన భౌతిక శరీర రేఖాకృతి [Out lines of the body contours] వరకు తెల్లని, చల్లని ధవళ కాంతిలో ప్రతి అణువు స్పందిస్తోందని భావించాలి.

ఈ ధవళకాంతి అవసరము ఉన్నచోట ఎక్కువసేపు ఉపయోగించుకోవాలి. [అన్నమయ కోశం] స్థూల శరీరం నుండి మూడు అంగుళముల దూరం వరకు, శరీరాకృతిని అనుసరిస్తూ ఒక గులాబీ రంగు



[Pink] మెరుస్తున్న ఆవరణ ఉన్నదని స్పష్టంగా దర్శించాలి [ప్రాణమయకోశం] తదుపరి మూడు అడుగుల వరకు ఒక కోడిగ్రుడ్డు ఆకృతి గల పసుపురంగు ఆవరణ కూర్చొని వున్న సాధకుని ఆవరించి ఉన్నదని ఊహించాలి. శిరస్సుపైన మూడు అడుగులు, చుట్టూరా మూడు అడుగులు మఠం వేసుకొని కూర్చున్నప్పుడు భూమి క్రిందకు కూడా మంచం మీద కూర్చొంటే మంచం (క్రిందకు) మెరుస్తున్న పసుపు ఆవరణను దర్శించాలి (మనోమయ కోశం) పిమ్మట సుమారు 16 అడుగుల వృత్తాకార పరిధి – స్థూల, ప్రాణ, మనోమయ కోశం, ధవళ, గులాబి, పసుపు ఆవరణల మీదగా ఆకుపచ్చ రంగులో ఆవరించి ఉందని భావించాలి. (విజ్ఞానమయ కోశం) తర్వాత సుదూర అనంతం వరకు ఆకాశం తనని ఆవరించి ఉందని ఊహించాలి. అంటే తన కేంద్రంగా, నీలాకాశం ఒక గ్రుడ్డుగా తనని ఆవరించి ఉందని భావించాలి. (ఆనందమయ కోశం)

ఈ విధమైన రంగుల భావన నిరంతరం ఉంచుకుంటూ, వెన్నుపూస మీద చక్రములలో, మూలాధారం వల్ల గంధం [Smell] స్వాధిష్టానం వద్ద రుచి [Taste] మణిపూరకము వద్ద రూపము Shape అనాహతం వద్ద స్పర్శ [Touch] విశుద్ధ వద్ద శబ్దము [Sound] ఆజ్ఞ-సహస్రారములలో సంకల్పము [will] యొక్క భావనలు చేసుకోవాలి.

4. Then the three fall into the four. The radiant essence becomes seven inside, seven outside. The luminous egg, which in it self is three, curdles and spreads in milk-white curds throughout the depths of the mother, the root that grows in the depths of the ocean of life.

అప్పుడు మూడు, నాలుగులో అవతరిస్తాయి. ఆ కాంతి సత్యము (Radiant essence) లోపలి ఏడు బయట ఏడుగా మారుతుంది. [a] ఆ కాంతి మయ అండము [Luminious egg.] ఏది తనలో తాను మూడుగా ఉన్నదో, గడ్డ కడుతుంది. మరియు తల్లి యొక్క లోతులలో "పాలవలె తెల్లని పెరుగు"గా వ్యాపిస్తుంది. జీవితపు సముద్ర లోతులలో వేరు [Root] పెరుగుతుంది.

రహస్య విద్యలో జ్యామితీయ రేఖలకు, సంఖ్యలకు, చాల ప్రాముఖ్యత వుంది. ప్రస్తుతము Book of Dzyan లో రెండు రకాల సంఖ్య గూర్చి అధ్యయనం చేయవలసి వుంటుంది.

[a] అంకెలు సాధారణంగా కొన్ని భావనలకు తెరలుగా Blinds ఉపయోగ పడ్తాయి. రెండవ రకమైనవి పవిత్ర సంఖ్యలు. వీటి విలువలు అర్థములు ప్రపంచములో నున్న రహస్య విద్యా దీక్షితులు [Initiates] అందరికి తెలుసు సూక్ష్మంగా చెప్పాలంటే మొదటి రకమైనవి పరిశుద్ధమైన భౌతిక సంఖ్యలు, రెండవ రకమైనవి పూర్తిగా ఆధ్యాత్మికమైనవి. ఈ రకాల సంఖ్యల మధ్యగల సంబంధం పదార్థము-ఆత్మకు మధ్యగల సంబంధం.

[b] కాంతి సత్యము ......... పెరుగుతుంది. ఖగోళ శాస్త్రంలో దీనిని పాల-పుంతగా తెలుపుతారు. ప్రపంచం ఏర్పడుటకు కావలసిన పదార్థము ఇక్కడ నుంచే వచ్చినది, గుప్తవిద్య ప్రకారం ఇందులో అనంత రహస్యాలు నిక్షిప్తీకృతం అయివున్నాయి. భారతీయ ఋషులు దీనిని సముద్ర మధనంగా వర్ణించారు. ఈ మధనం వల్ల ఏర్పడ్డ 14 రత్నాలు పై వాక్యంలో లోపల 7 బయట 7 గా వర్ణించబడ్డాయి.

వ్యక్తిగత సాధనలో సముద్ర మధనము అనగా సంస్కారాలను మార్పుట [స+ముద్ర = with seal] ప్రక్క నుండి దిగకముందే



తాను చేయదలచుకున్న పనులను విశిష్ట ధ్యాన పద్ధతుల ద్వారా అరూప స్థాయి నుండి సరూప స్థాయికి దింపే విధానమే "పెరుగు" దీనిని మనీ భవించిన ఆలోచన స్వరూపములు (లక్ష్మీం క్షీరసముద్ర రాజతనయాం) లేక Crystalized thought forms అనుకోవచ్చు. చంద్రుని కళలతో సంబంధం పెట్టుకొని రకరకాల ప్రయోగాలు గాలించుకొని ఈ ధ్యాన పద్ధతులను వికసింప చేసుకోవాలి.

5. The root remains, The light remains, The curds remain and still eaohooi is one.

మూలము వుండి పోతుంది. కాంతి వుండి పోతుంది. పెరుగు బిళ్ళలు ఉండి పోతాయి. అయినా Oeaohoo [a] ఒకటే [b]

(a) Oeaohoo ......... దేవతల తల్లితండ్రిగ అభివర్ణించ బడుతుంది. దీనినే Six in one గా సప్తవర్తిగా తెలుపుతారు. సప్తస్వరాల మీద (పైన ఈయబడిన అక్షరాలు 7) ఒత్తిడితెచ్చే భేదాలను బట్టి దానిని 1 లేక 3 లేక 7 అక్షరముల శబ్దమువలె ఉచ్చారించవచ్చు. ఉచ్చారణలో వీలు కొరకు చివరి E అనే అక్షరాన్ని చేరుస్తారు. ఈ రహస్య నామాన్ని ఎందుకు బహిర్గతం చేశామంటే దీని యొక్క త్రివిధ ఉచ్ఛరణల మీద అధికారత్వం లేకుండా ఇది ఎందుకూ వుపయోగపడదు.

(b) ఒకటే ......... సక్రియ స్థితిలో కానీ, నిష్క్రియ స్థితిలోకాని అన్ని ఒకదాని కొకటి సంబంధం కల్గివుంటాయి.

మూలము (Root) అనగా విశుద్ధ జ్ఞానము నిత్యసత్యమైన పరబ్రహ్మము కాంతి అనేది అరూప (చీకటి) స్థితి నుండి బ్రహ్మాండమును జొచ్చి దీనిని Fecundate (ఫలవంతము) చేసిన సర్వాంతర్యామియైన కిరణము.

పెరుగు గడ్డలు అనగా మూల ప్రకృతి, వివిధ తత్వాలలో ఆ స్థాయికి అవసరమైన విశిష్ట నిర్మాణము గల అణువులు దీనిని నక్షత్రములు ఏర్పడే ధూళి (Star stuff) అనవచ్చు.

6. The root of light was in every drop of the ocean of immortality, and the ocean was radiant light, which was fire and heat, and motion Darkness vanished and was no more. It disappeared in its own essence, the body of fire and water, or father and mother.

అమృతత్వపు సాగరపు ప్రతిచుక్కలోను జీవితపు మూలము ఉన్నది. ఆ సముద్రము మెరపుల కాంతి, అది అగ్ని మరియు వేడి మరియు గతి చీకటి మయమై తన ఉనికిని కోల్పోతుంది. అది తన సత్వము (Essence) లోనే విలీనమై పోయింది. అగ్ని జలములో కూడిన శరీరము లేక తల్లి మరియు తండ్రి

చీకటిలో నుండి వెలుతురు ఉద్భవిస్తుంది. మెల్లి మెల్లగా నూతన సృష్టి కాంతిని సంతరించు కుంటుంది. అనగా స్పష్టమైన నిర్దిష్టమైన ఆకృతి ఏర్పడ్తుంది.

అగ్ని, వేడి, గతి... ...... ఈ పదములు అరూప స్థితి యొక్క ఉచ్ఛస్థాయిలో సంకల్పము, దాని యొక్క తీవ్రత దాని యొక్క దిశను తెలుపుతాయి. ఆ గ్రహము (అగ్ని) దానిమీద జీవించబోయే జీవితాలు (వేడి) పరిణామ క్రమంలో వాటి స్థాయి (గతి)

వ్యక్తిగతంగా ఆ రోజు తీసుకున్న సంకల్పము అగ్ని దానిక్కావలసిన ఆలోచనా సరళి వేడి, ఆలోచనలకు దిగి ఇచ్చుట గతి, నిత్యాగ్ని హోత్రము ఈ మూడింటి కలయికే. [ధుని అందులకే పెట్టుకునే వారు]

7. Light which was fire and heat and motion Darkness vanished and was no more. It disappeared in its own essence. The body of fire and water or father and mother



ఓలాను! (దీక్షితుడైన శిష్యుడు) జాగ్రత్తగా గమనించుము. ఇరువురి కాంతి వంతమైన శిశువు, అసమానమైన కాంతిలో పొందిన గౌరవము కాంతి వంతమైన ఆకాశము, చీకటి యొక్క పుత్రుడు అది గహనాంధకార జలముల లోతుల నుండి ఉద్భవిస్తుంది. అదే Oeaohoo యొక్క చిన్న రూపము అది .... (a) అతడు కొడుకువలె ప్రకాశిస్తాడు. అతడు మిరుమెట్లు గొలిపే దివ్యప్రజ్ఞ, ఒకటే నాలుగు మరియు నాలుగు తనకి తాను మూడును తీసుకుంటుంది. మరియు ఈ కలయిక 7ను తయారు చేస్తుంది. ఈ 7 ఎందులో వున్నదో త్రిదశగా మారుతుంది. (ఇదే దేవతల మరియు వాటి సమూహాలు)

(b) తెరతీసి అతడు తూర్పు నుండి పశ్చిమానికి తొలగిస్తున్నాడు. అతడు పైనున్న వాటిని మూసివేస్తున్నాడు. క్రిందనున్న దానిని మహామాయగా కన్పేడేటట్టు చేస్తున్నాడు. దేవతలకు స్థలములను నిర్దేశిస్తునాడు పై భాగాన్ని తరుమలేని అగ్ని స ము ద్ర ం గా మారుస్తున్నాడు. మరియు వ్యక్తమైన దాన్ని మహాజలముగా ........ ....

(a) ప్రకాశవంతమైన చోటు, చీకటి యొక్క పుత్రుడు అనగా దీనికి ముందు గ్రహాలలో ఏర్పడిన జీవితపు కాంతిరేఖ నూతన సృష్టిగా మారుట. దీనినే చిన్న Oeaohoo అన్నారు. ఇది అరూప స్థితి నుండి సరూప స్థితికి దిగే ప్రక్రియలో వున్నది. కనుక దానిని మండుతున్న దివ్య ప్రజ్ఞగా వర్ణించారు.

(b) ఏక - ఆ ఒకే ప్రజ్ఞ నాల్గుగా మారింది. అనగా వాక్కు యొక్క నాల్గు స్థాయిలు ఈ నాల్గు మళ్ళీ త్రిపుటిని తీసుకుని 7 స్థాయిలలో 49 రకాల (త్రిదశగా) కర్మ దేవతలుగా మారుతారు.

(c) తీరములేని అగ్ని సముద్రము : మనోభూమికి సంబంధించిన అగ్ని తత్త్వము నుండి ప్రాణమయ జీవితానికి సంబంధించిన జల తత్త్వపు మూల ప్రకృతి ఏర్పడ్తుంది. దీనినే Super Astral light అంటారు.

వ్యక్తిగత స్థాయిలో మంత్ర శక్తి యొక్క ఉపయోగము. ఈ వాక్యం తెలుపుతుంది. సంస్కృతంలోని 16 స్వరాలు మహాశక్తి బీజా లని "క" వర్గము పృథ్వీతత్త్వము "చ" వర్గము జలతత్త్వము, "ట" వర్గము అగ్నితత్త్వము, "త" వర్గము వాయుతత్త్వమని "ప" వర్గము ఆకాశ తత్త్వమని జ్ఞప్తిలోనుంచుకోవాలి.

తూర్పునుండి పశ్చిమానికి ప్రయాణము అంటే అరూప స్థితి నుండి అభివ్యక్తమై మళ్ళీ అరూప స్థితికి చేరుకొనుట.

8. where was the germ and where was now darkness? where is the spirit of the flame that burns in thy lan p, O lanoo? the germ is that, and that is light, the white brilliant son of the dark hidden father.

విత్తనము ఎక్కడ వున్నది? మరియు ఇప్పుడు చీకటి ఎక్కడ వున్నది? ఓ లామా! నీ దీపంలో మండుచున్న అగ్నియొక్క ఆత్మ ఎక్కడ వున్నది? విత్తనము అదే, కాంతి కూడా అదే, దాగియున్న చీకటి తండ్రియొక్క తెల్లని మిరుమిట్లు గొలిపే కొడుకు కూడా అదే

పైన ఈయబడిన 'అదే' అన్న పదానికి గుప్తవిద్య అనేక సమానార్థకాలను ఇస్తుంది. అందులో కొన్ని తత్ అంతుతెలియని చీకటి, సుడి గుండము, కాలహంస మొదలగునవి.

ఇక్కడ విత్తనము కాంతిగా మారి అంటే ఆత్మికతలంలో వున్నది. మనోమయ తలంలోకి దిగి అక్కడే ఇంద్రియ స్థితిలోనున్న 'చీకటి తండ్రి' నుండి సరూప స్థాయిలో ధవళా కృతిదాల్చిన పుత్రునిగా మారుతాడు. అనగా మొట్ట మొదటిసారి శబ్దోత్పత్తికి తగిన వాతావరణము ఏర్పడుతుంది.

సాధకుడు మెల్ల మెల్లగా నిద్రాస్థితి నుండి జాగ్రదావస్థ వైపుకు ప్రయాణిస్తున్నాడు.



9. Light is cold flame, and flame is fire, and fire produces heat, which yields water, The water of life is the great mother.

కాంతి చల్లని జ్వాల, మరియు జ్వాలయే అగ్ని అగ్ని వేడిని ఉత్పత్తుల చేస్తుంది. అది జలమును ఇస్తుంది. ఆ మహామాత యొక్క ప్రాణ జలాలు.

కాంతి, జ్వాల, చల్లని, అగ్ని, వేడి, జలము, జీవన (ప్రాణ) జలాలు ఇవన్నీ విద్యుత్తుకు సంబంధించిన పదములు అగ్నికి సృజనాత్మక, పరిపాలక, నాశక శక్తులు వున్నాయి. వెలుతురు మన దివ్య పితరుల యొక్క తత్త్వము జ్యోతి, పదార్థము యొక్క మనస్సు.

విద్యుత్తు ఒకే జీవితము (The one life) యొక్క అభివ్యక్తి వ్యక్తిగత సాధనలో Brain waves యొక్క విద్యుత్ తమ స్వభావము అధ్యయనం చేయాలి. ముఖ్యం 'State' అని చెప్పబడుతున్న E E G ఫలితాలు (Electro Encephelo Graph)

వేడి, చల్లదనము అనేవి సాపేక్ష పదాలు ఈ వాక్యాన్ని ఒక "మంత్రం"గా ఉపయోగించుకొనవచ్చు అంటే మననము చేయుట పైన చెప్పిన పదాలు విద్యుత్(Electricity)అనే కర్మాధి దేవత Presiding diety over karma in its all pervasiveness) యొక్క లక్షణాలు ఆధునిక విజ్ఞానము కూడా మస్తిష్కం ద్వారా మనం పొందే స్పందనల ఆజ్ఞలు, విద్యుత్పరమైనవే (E. E. G.) దీనిని నిరూపిస్తోంది.

"జలము" అనే పదము ఆధ్యాత్మిక జగత్తులో తీరిన కోరిక (A desire which is allready ful-filled) కి సంకేతము అందు వల్లనే ఋషులు శాపాలు లేక వరదానాలు ఇచ్చినా, దాన దక్షిణాలు ఇచ్చినా పదార్థమునకు సుందరమైన లావణ్యం రావాలన్నా 'జలము' అవసరం

ఈనాడు విద్యుత్తును అనేక రకాలుగా ఉపయోగించుకొనగలుగుతున్న మనం ఒక పద్ధతి ప్రకారం "కర్మ సిద్ధాంతాన్ని" అవగాహన చేసుకుంటే పురాకృత కర్మలకు 'ప్రాయశ్చిత్తం' అతి సులువుగా చేసుకొనుటయే కాక ఆధ్యాత్మిక సాధనలలో ఉచ్ఛస్థాయిలకు చేరుకొనగలము

10. Father-mother spin a web whose end is fastened to spirit. The light of the one darkness and the lower one to its shadowy end, matter and this web is the universe spun out of the two substances made in one, which is svabhavat.

తల్లిదండ్రి ఒక సాలె గూడును అల్లుతారు. దీనిపై కొస, ఆత్మకి, ఒకే చీకటి యొక్క కాంతి బంధింపబడి వుంది. మరియు క్రింద కొస దానియొక్క ఛాయ అయిన పదార్థమునకు కట్టబడినది. ఈ రెండింటిలోను (ఆత్మ-పదార్థము) అల్లబడిన, స్వభావము వలె సాలెగూడు ఒకటి.

ఈ వాక్యము పునర్జన్మలు ఎలా ఏర్పడతాయో తెలుపుతుంది. విజ్ఞానంలో ఎక్కడ విద్యుత్ వుంటుందో అక్కడ ఆ క్షేత్రానికి లంబదిశలో అయస్కాంత శక్తి పని చేస్తోందని తెలుపుతుంది. Electricity ఉపయోగించి ఏ విధంగా కర్మలను తికమక పెట్టవచ్చో ఆయస్కాంతశక్తిని ఉపయోగించుకుని జన్మించ దలచిన పరిస్థితులను నిర్ధారించుకోవచ్చు. పైనున్న కొస పురుషుడు, క్రిందనున్న కొస ప్రకృతి పృథ్వియొక్క ఉత్తరదిశనుండి బ్రహ్మాండీయ శక్తులు ప్రవేశించి దక్షిణ ధృవంనుండి బయటకు వెళ్ళిపోతాయి. ఈ మధ్యకాలంలో పృథ్వి తనకు కావలసిన పవరును సమీకరించుకుంటుంది. ఈ విధంగా Electricity కి "రామ్'అనే శక్తి అని అనుకుంటే అయస్కాంత శక్తిని "కృష్ణచైతన్యంగా' గుర్తించవచ్చు.

ఈ రామకృష్ణ పరమహంస జీవితంలో ఈ విద్యుదయస్కాంత శక్తుల ప్రభావము వాటిని ఎలా ఉపయోగించుకోవాలో తెలుసుకొన



వచ్చును ఇక్కడ గుర్తించుకోవలసిన దేమంటే ఇది కూడా నిద్రాస్థితి వహిస్తున్నప్పటికీ నూతన సృష్టియొక్క నిర్మాణం ఉషోదయాన్ని వర్ణిస్తుంది ఏ విధంగా సాలీడు తన గూటిని అల్లుతుందో అరూప మానసిక స్థాయినుండి సరూప మానసిక స్థితిలోకి ఈ అల్లిక దిగుతుంది.

11. It expands when the breath of fire is upon it. It contracts when the breath of the mother touches it. Then the sons disassociate and scatter, to Rerorn in to their mothers bosom at the end of the great day, and re become one with her when it is cooling it becomes radient, and the sons expand and contracts through their own selves and hearts they embrace in finitude.

అగ్నియొక్క శ్వాస దీనిమీద పడినపుడు అది వ్యాపన చెందుతుంది. తల్లియొక్క శ్వాస దానిని స్పృశించినపుడు అది సంకోచిస్తుంది. అప్పుడు పుత్రులు విభజించబడి వెదజల్లబడతారు. తల్లి హృదయానికి తిరిగి చేరుతారు. ఆ రోజు పరిసమాప్తి చెందక ఆమెతో కలిసి ఏకమవుతారు. అది చల్లారుతున్నప్పుడు కాంతివంతమవుతుంది. వాటి కొడుకులను కూడా తమ ద్వారా హృదయం ద్వారా సంకోచ వ్యాకోచాలు చెందుతుంటారు. వారు అనంతాన్నే కౌగలించుకుంటారు.

శ్వాస అనేది స్పందన పింగళ శ్వాస (తండ్రి) శరీరము మీద లేక వస్తువు మీద పడినపుడు అది వ్యాకోచిస్తుంది. తల్లి కూడా శ్వాస స్పర్శ సంకోచాన్ని కలుగ చేస్తుంది. ఈ విధంగా ఆకాశం యొక్క (The one element) స్పందన (Pulsation) వాయువు ద్వారా అనేక పుత్రులు Aide products లో కూడా Sympathetic Vibrationగా అందివ్వబడుచున్నది.

ఈ ఇడా-పింగళ స్పందనలు తిరిగి-తిరిగి మళ్ళీ మూల స్థానం (తల్లి హృదయానికి) చేరుకుంటాడు. అదే ప్రక్రియ "శ్వసన ప్రక్రియ" వారి పుత్రులలో (Product) లో వారి హృదయాలలో కూడ జరుగుతుంది.

శ్వాస మానసిక స్థితి నియంత్రణ చేయుట అందరికీ తెలిసిందే. ఇంకా స్త ఉచ్ఛస్థాయి శ్వాసను అరచేతిలోని వస్తువు మీద ఉంది భౌతిక మార్పు కలగచేయటం, అనేక యోగుల జీవిత చరిత్రలో చదువుతూనే వున్నాము.

తండ్రి యొక్క శ్వాస — ఆత్మ
తల్లి యొక్క శ్వాస — పదార్థము

శ్వాస అనే పదము వేడి (heat) అనే భావనలో కూడా వాడుతారు వ్యక్తిగత సాధనలో అత్యంత భావనతో కూడిన లోమవిలోమ ప్రాణాయామము సృష్టియొక్క స్థితి ఇది కూడా అంతర్గతంగానే జరుగుతుంది. కనుకనే దానిని జాగ్రదావస్థకు పూర్వము వున్న నిద్రాస్థితి వర్ణన అనే అన్నారు.

పింగళ ద్వారా మనోకోశ అణువుల ద్వారా నిర్మించిన స్వరూపాన్ని "వ్యాకోచింపజేసి" ఇడా ద్వారా 'సంకోచింపజేసి' అవసరమైన స్వరూపాన్ని పొందించి అప్పుడు 'సరూప మానసిక స్థితి' ఆలోచనలను తీసుకోవాలి. అనేక సిద్ధ పురుషుల 'ధుని' - ఈ వేదిని, వారు ఇచ్చే విభూతి ఈ చల్లదనమును వారు ఉపయోగించే విధానం తెలుపుతుంది.

---

12. Then svabhavat sends fohat to harden the atoms. Each is a part or the web Reflecting the "self existant lord' like a mirror, each becomes in turn a world.

---



---

అప్పుడు స్వభావత్ ఫొహట్‌ను పరమాణువులను గట్టి చేయుటకు పంపిస్తుంది. ప్రతిది ఆ సాలెగూడు - (ప్రపంచం) యొక్క భాగమే "స్వయంగా ఉనికి గల భగవంతుని (Self existing world) ప్రతిబింబిస్తూ ఒక అద్దమువలె, ప్రతిది తన వంతుగా ప్రపంచంగా మారుతుంది.

---

బీజ రూపంలో సృష్టి మొత్తం ఏర్పడినా స్వభావత్ (కాలము) తన విశ్వ విద్యుత్ శక్తి (Fohat) ను, అదృశ్యస్థాయిలో ఉన్న "అణువుల" గ్రహగోళ కంచులను గట్టి పరచి "సరూప" స్థాయికి దింపుతుంది ఇక్కడ అపై స్థాయి, ప్రతిబింబాలుగా ప్రపంచాలు కాల పరిధిలో వాటి వాటి వంతు వచ్చినపుడు ఏర్పడతాయి.

ఆధునిక విజ్ఞానం కూడా మస్తిష్కం యొక్క క్రియలు (brain activities) విద్యుత్తు దృగ్విషయాలుగా గుర్తిస్తోంది.

## STANZA - IV

ఇందులో విశ్వం యొక్క "బీజం" గుప్తవిద్య చేతనత్వము గల దైవీ శక్తుల Heirarechy గా విడిపోవడం తెలుపబడినది. వీరందరూ ఆ ఒకే శక్తియొక్క అభివ్యక్తి చెందిన శక్తులు వీరు ప్రకటీ కృతమైన "విశ్వములు"కు దిశను ఇచ్చేవారు, నిర్మాణ కర్తలు, అంటే దానికి తెలపిన జ్ఞానము ఇచ్చి, మార్గదర్శక బాధ్యత తీసుకున్నవారు 'చేతనత్వము గల ప్రాణులు" (intelligent beings) ప్రకృతి యొక్క పరిణామ క్రమమునకు సమన్వయ పరుస్తూ, ఆ ఒకే నియమమును (one eternal law) ప్రకృతిలోని విభిన్న నియమాలుగా అభివ్యక్తి చెందిస్తారు.

వీరిని ధ్యానీ చోహానులు అని పిలుస్తారు. ప్రతి వర్గమునకు గుప్త విద్యలో విశిష్టపేర్లు ఇవ్వబడ్డాయి. భారతీయులు ఈ స్థితిని "దేవతల సృష్టి" Creation of God గా పేర్కొంటారు.

---

I. Listen yesons of the earth, to your instutors the sons of the fire, learn, There is neither first nor last, for all is one. Number issued from no nomber.

ఓ! పృథ్వీ పుత్రులారా! మీకు జ్ఞానము-శిక్షణ ఇచ్చే వారిని వినండి. వారు అగ్నిపుత్రులు. [a] తొలి తుది అనేది లేదు అని తెలుసుకోండి. ఎందుకంటే సంఖ్యలేని స్థితి నుండి అంతా ఒకే సంఖ్య బహిర్గతమైనది. (b)

---

అగ్నియొక్క పుత్రులు అనేదాన్ని సులభంగా వివరించలేము. గీతలో శ్రీకృష్ణుడు సంకేతంగాను గుప్తవిద్య పరంగా ఇలా అన్నాడు.



అగ్నిర్జ్యోతి రహశ్శుక్లః, షణ్మాసా ఉత్తరాయణం
తత్ర ప్రయాతా గచ్ఛంతి బ్రహ్మ బ్రహ్మవిదో - జనాః॥
ధూమో రాత్రిస్తథా కృష్ణః షణ్మాసా దక్షిణాయనం
తత్ర చాంద్రమసం జ్యోతిః యోగి ప్రాప్య నివర్తతే॥
శుక్ల కృష్ణేయా గతేహ్యేతే జగత శాశ్వతేమతే
ఏకయాత్యనా వృత్తిం మన్యయ వరతేపునః॥

అగ్ని, జ్యోతి, పగలు, శుక్లపక్షం ఉత్తరాయణం, అనే మార్గాలలో చనిపోయినవారు పరబ్రహ్మను పొందుతారు. తిరిగి పుడతారు.

ధూమం, రాత్రి, కృష్ణపక్షం, దక్షిణాయనం అనే దారులలో చనిపోయినవారు చంద్రాది లోకాలు చేరి తిరిగి పుడతారు.

అగ్ని=మనము జ్యోతి=భగవంతుని వెలుగు పగలు=సామూహిక జీవనం శుక్లపక్షం=రాత్రియందు భగవంతుని చూచేవారం ఉత్తరాయణం =భగవంతునిపై పు దీక్షగా కామం=కోరికలు రాత్రి=కోరికలతో ఆర్తిగా నిండి వెలుగు లేకుండ ఉండుట కృష్ణపక్షం=దేవుని గుడిలోని వెళ్ళి కోరికలు కోరడం దక్షణాయణం=భగవంతుని సన్నిధిలో చెడుపనులు చేయుట

ఈ ప్రపంచంలో శుక్లగతి, కృష్ణగతి, అనే రెండు శాశ్వత మార్గాలు గలవు.వాటిలో మొదటి దానివల్ల పునర్జన్మ రాహిత్యము రెండవ దానివల్ల పునర్జన్మ కలుగుతాయి.

పైన వాడిన 'అగ్ని" 'జ్యోతి' అహః శుక్లపక్షం 'Smoke' రాత్రి మొదలగునవి విశ్వస్థాయి మానసిక శక్తులతో సంబంధం కలవి. (Cosmo psiche powers) శంకరాచార్యుల ప్రకారం అగ్ని అనేది కాలధిష్ఠాన దేవత పితరులులేక చంద్ర దేవతలు (Luner Gods) మన పూర్వీకులు వీరు భౌతిక శరీర నిర్మాణానికి తోడ్పడ్డారు. అగ్నిష్వత్తులు, కుమారులు (7గురు రహస్య మహర్షులు)సూర్యాది దేవతలు Solar gods వీళ్ళని కూడా పితరులు అంటారు. వీరు లోపల వ్యక్తిని (Inner man) నిర్మిస్తారు. వీరిని అగ్నియొక్క పుత్రులు అని కూడా అంటారు. గుప్త

విద్యలో 'Minds' మనస్సులు అవబడే వీరు ఆది అగ్ని నుంచి ఉద్భవిస్తారు. (From primovdial fire) విష్ణువు చివరి అవతారమైన కల్కిగా తెల్లగుఱ్ఱం మీద అగ్నిజ్వాలల మధ్య వస్తాడు.

గుప్తవిద్యలో 2 రకాల అగ్ని గురించి వర్ణిస్తారు. మొదటిది ఆకార రహిత (formless) అదృశ్య [Invisrble] అగ్ని, ఇది కేంద్రస్థితమైన ఆధ్యాత్మిక సూర్యునిలో [Central spiritual sun] దాగి వుండి త్రివిధములుగా [meta physicals] చెప్పబడుచున్నవి.

వ్యక్త విశ్వములోనున్న రెండవ అగ్ని 7 రకములు గలదిగా విశ్వము, సూర్యమండలంలోను వ్యాపించి వుంది.

జ్ఞానాగ్ని వల్ల ఈ మాయామయ జగత్‌లోని కర్మలన్నీ దగ్ధమై పోతాయి. అందువల్ల వాటిని పొంది ముక్తి పొందిన వారిని 'అగ్ని పునీతులు' [Purified by fire] అంటారు.

7 ఇంద్రియాలను హోతలుగా వర్ణిస్తూ నారదుడు అనుగీతలో వాటిని ముక్తి కారకాలుగా తెలిపాడు. (b) Absolute పరమ తత్త్వం సంఖ్యలేని స్థితి[no number]కానితర్వాత చెప్పిన all in one number ఇటు కాలానికి అటుచోటు [Speace] కూడా వర్తిస్తుంది. అనగా ఎంత చిన్న విభాగాలు కాని, ఎంత పెద్ద విభాగాలు దేశ కాలాలకి, మనకి కాలమానంగా తీసుకున్న అది సంపూర్ణములోని ఒక భాగమే అవుతుంది.

ఈ విధంగా శరీర నిర్మాణం, అంతః శరీర నిర్మాణానికి కావలసిన దేవతలు క్రమపద్ధంగా ఉద్భవించారు.

**2. Learn what we, who descend from the primordial seven, we who are born from the primordial flame, have learned form our fathers**

ఆది జ్వాల నుండి పుట్టిన మేము, ఆది సప్తకము నుండి అవతరించిన మేము మా యొక్క తండ్రులు మంచి నేర్పుకున్నది. తెలుసుకో



అగ్ని దేవతల ఉత్పత్తి, వారి వివరణ కొనసాగుతున్నది.

(అగ్నిసూక్తం... ..... 1)

3. from the effulgency of light. The ray of the ever darkness sprang in space. The reawakened energes. The one from the egg The six and five then thee three, the one the four, the one, the five. the twice seven, the sum total and these are the essences, the flames, the elements the builders, the numbers, the arupa, the rupa, and the foree of divine man. The sum total and from the divine man emanated the forms' the sparks the sacred animals and the messengers of the saeired fathers with in the holy four.

కాంతియొక్క మిరుమిట్లు కొలిపే తేజస్సులో ఎల్లప్పుడూ అంధకారంలో ఉండే కిరణం చోటులోకి ఎగిసి శక్తులను తిరిగి మేల్కొలిపింది (ధ్యానీ చోహానులు) అండము నుంచి ఒకటి, ఆరు మరియు ఐదు (a) తరువాత మూడు, ఒకటి, నాలుగు ఒకటి అయిదు రెండు ఏడులు మొత్తం అంతా (b) ఇదే తత్త్వములు జ్వాలలు, భూతములు, నిర్మాణకర్తలు సంఖ్యలు (c) అరూప రూప శక్తి లేక దైవీ మానవుడు మొత్తం మరియు దివ్య మానవుని నించి ఆకృతిలో మెరపులో, దివ్య జంతువులు ఆవిర్భవించాయి. (d) పవిత్ర పితరుల వార్తాహరులు ఆ పవిత్ర నాలుగుతో వున్నాయి.

(a) ఇది గుప్తసంఖ్యా శాస్త్రమునకు సంబంధించినది. ఇది ఎంతో పవిత్రమైనది. గుప్తవిద్యను అర్థం చేసుకొనుటకు ఎంత అవసరమైనది. అంటే నిజానికి ఇది అదృశ్య శక్తుల వంశావళి(Heirarchies) అందులో ఈ శక్తుల సరిఅయిన సంఖ్యమీద ఈ ప్రపంచము యొక్క రహస్య నిర్మాణము జరిగినది. ఉదాహరణకి కుమారులు 4 అని చెపుతారు కానీ వారి వాస్తవిక సంఖ్య 7 ఎందుకంటే సనక, సనంద, సనాతన, సజాత, సనత్ కుమారులు చతుర్విధ రహస్యము నుండి ఉద్భవించాడు.

మంత్ర విద్యలో 1 నుండి 36 వరకు సంఖ్యలను బీజ సంఖ్య లన్నారు. ఈ బీజ సంఖ్యలో 36 తత్త్వములు 14 శక్తుల మీద ఆధారపడి ఆ దేవీ శక్తులను స్థూల విశేషములో ప్రకటితము చేస్తాయి.

సంఖ్యలలో 1, 3, 0, 7 చాల ప్రముఖ పాత్ర వహిస్తాయి. ఏ విధంగా అయితే ఏకాక్షరీ బీజ మంత్రమునకు అనేక అర్థాలు ఉంటాయో ఈ 'సంఖ్యా బీజములు' కూడా అనేక అర్థములు కలిగినవి. ఈ "అంక బీజములు' ప్రాకృతిక దైవీ శక్తులకు ప్రేరణ ఇస్తాయి.

'ఒకటి, అండము, అరు, మరియు ఐదు" 1,0,6, 5 అనే సంఖ్యను ఇస్తుంది. ఇది 7, 14, 21 అనే సంఖ్యలకు పలుకుతుంది. హిరణ్యగర్భుము నుంచి లేక ప్రజాపతి నుండి 3 (అనగా వైదిక త్రిమూర్తులు అగ్ని, వాయువు, సూర్యుడు) అవి 7 లేక 10 గా మారుతాయి. (b) "మూడు, ఒకటి, నాలుగు, ఒకటి అయిదు - (వీటి అన్నింటినే కలిపితే $2 \times 7$) - 3, 4 - 5 ని సూచిస్తుంది. ఇది ధ్యానీ చోహానుల సంఖ్యాత్మక వంశావళి (neumerical heirarchy) తెలుపుతుంది. అంతేకాక లోపల మరియు చుట్ట చుట్టబడిన inner and circumscribed ప్రపంచం గురించి తెలుపుతుంది.

లెక్కలలో కూడ 1 : 3 : 4 : 5 నిష్పత్తిని "π" గుర్తిస్తారు. రేఖ, త్రిభుజుడు, పంచకోశము, రేఖ, వర్గను' 1, 3, 5, 1, 4 అనే సంఖ్యను ఇస్తుంది.

(c) దేవతలు పితరులు, ఋషులు, సురలు, అసురులు, దైత్యులు ఆదిత్యులు, దానవులు, గంధర్వులు మొదలగు అనేక తత్త్వములో జ్యోతులు నిర్మాణ కర్తలు ఏర్పడతారు. వీటిన్నిటినీ ప్రాకృతిక natural శక్తులుగా గమనించాలి. వీటి మానవులతో అంట కట్టవద్దు.

(d) "పవిత్ర జంతువులు' గుప్తవిద్యలో జీవితపరిణామ క్రమంలో చాలా ప్రముఖపాత్ర వహిస్తాయి. సాధారణముగా ఇవి దేవతా శక్తులకు వాహనములుగా లేక ప్రకృతిలోని గుణాలు, ధర్మాలు, సిద్ధాంతములు (Concepts) కి సంకేతములుగా వ్యవహరిస్తాయి.



ఉదాహరణకి ఉక్క : కాలము, వేదములు, విశ్వాసము
నక్క : చిత్తులమారితనం
ఆవు : పవిత్రత; ఎద్దు, ధర్మము
కాకి : పితరులు

ఖగోళ శాస్త్రములో ఈ 'పవిత్ర జంతువులు' రాశి చక్రముయొక్క సంకేతాలుగా మారుతాయి.

4. This was the army of the voice the divine mother of the seven the sparks of the seven are subject to, and the servents of the first, the second, the third, the fourth, the fifth, the sixth, and the seventh of the seven these "SPARKS" are called spheres traingles, cubes, lines, and modellers, for thus stands the eternal nidana - the oeaohoo, which is.

ఇది శబ్దముల యొక్క సైన్యము ఏడుగురి దైవ తల్లి ఏడు యొక్క నిప్పురవ్వలు (Sparks of the seven) ఒకటి, రెండు, మూడు, నాలుగు, అయిదు, ఆరు, ఏడవ దానియొక్క ఏడు ద్వారా ప్రభావితమై, సేవకులు, అవుతాయి.

(a) ఈ "నిప్పురవ్వలు' అనే గోళకముల, త్రిభుజముల, ఘనములు రేఖలు, నిర్మాణకర్తలు అని అంటారు. ఎందువల్ల శాశ్వత నిదానము.

**OI-HA-HOO-Oeaohoo** యొక్క విభిన్న ఉచ్చారణలు.

ప్రకృతిలోని "తెలివి గల" (Intelligent) శక్తుల వర్ణన ఇవ్వబడి నది. ఇక్కడ ఇవ్వబడ్డ విభజన, మానవజాతి విభజనకి వీలుగావున్న ది. "శబ్ద సైన్యంలో" వాక్కు - శబ్దము యొక్క రహస్య స్వభావాలను

తెలుపుతుంది. ఇది దైవాలోచన (Divine thought) యొక్క పరిణామములు. మన ఆలోచనలు, మన వాక్కులు నిత్యము మనం వున్న పరిస్థితులను నిర్మిస్తూ వుంటుంది అన్నది అక్షరాల నిజం.

సంకేతం ఒక వస్తువను బహిర్గతం చేస్తుంది. ఆ వస్తువు ఒక రహస్య శక్తి యొక్క సంకేతం.

ఒక శబ్దము ఉచ్చరించినపుడు, ఒక ఆలోచన మేల్కొనబడి, వర్తమానంలోకి తీసుకుని రాబడుతుంది. మానవ వాక్కు ఆకర్షణ శక్తి, రహస్య ప్రపంచంలో జరిగే ప్రతి దానికి మూలం. ఒక నామాన్ని వుచ్చరించటం వల్ల ఒక ప్రాణాన్ని నిర్వచించుటయే గాక తద్వారా ఒకటి లేక అనేక రహస్యమయ శక్తులకులోను కావటం జరుగుతుంది. ప్రతి వ్యక్తి మాట అతనికి తెలియకుండానే వరముగనో, శాపంగానో పరిణమిస్తుంది. అందువల్లనే ఈనాటి "ఆలోచన'' శక్తుల మీద మన అజ్ఞానం అంతే గాక ''పదార్థము యొక్క స్వభావాలు తెలియకపోవుట మనకు చాలా చిక్కులు తెచ్చిపెడుతున్నాయి.

మనస్సు, శ్వాస, వాక్కు, 7 ఇంద్రియముల సంయోగము ఇదే సప్తవిధములైన "శబ్ద సైన్యములు''

మనస్సు, ఇంద్రియ భోగలాలనలో వుంటుంది. కాని ఆధ్యాత్మిక మనస్సు, లేక వ్యక్తిగతము – కాని (Im – Personel) మనస్సు భౌతిక వ్యక్తి యొక్క ఇంద్రియములను లెక్కలోకి తీసుకోవు.

ఆ తర్వాత సృష్టి నిర్మాణ క్రమములో దైవీశక్తుల [Heirarchy] ఏర్పడ్డాక అనగా 'అరూప' నుంచి మెల్ల మెల్లగా సరూప స్థితిపై పు నిర్మాణ కార్యక్రమములు మొదలవుతాయి.

విశ్వంలోని ధూళి [Cosmic Matter] నాలుగు రహస్యమయ భూతములుగా [Elements] 5వ భూతములో [Akasa] ఏర్పడ్డాయి ''చుక్కలు, రేఖలు, త్రిభుజములు ఘనములు, వృత్తములు చివరిగా



గోళకములు [Spheres]" – ఎందుకు, ఎలా? గుప్త విద్య-ఇది ప్రకృతి సర్వత్రా తన అభివ్యక్తి జ్యామితీయ రేఖలుగా చేస్తుంది. [Nature geometrises universally in all her manifestations] ఇది అనాదిలో నున్న నియమమే కాక ఈనాడు భౌతిక జగత్తు కూడా వర్తిస్తుంది. ప్రకృతి తన జ్యామితీయ్య ఆకృతులను సమీకరించుకుంటుంది. అక్కడ పొరపాటుకు కాని, ప్రమాదానికి కాని తావులేదు. జగతిలో విరామానికి తావులేదు.

---

*5.* 'Darkness,' the roundless, or the no number no nidana suabhavat

(I) The adi-sanat the number, for he is one.

(II) The voice of the lord suabhavat, the numbers for he is one and nine

(III) The 'formless square'

And these three enclosed with in the ( ) are the sacred four and the ten are the arupa universe. Then come the 'sons' the seven fighters, the one, the eighth left out and his breath which is the light maker

(OH-HA-HOO) అన్నది, చీకటి, సీమలు లేనిది, లేక అసంఖ్య (No Number) నిదాన, స్వభావాత్

I ఆది-సనాత్, ఆ సంఖ్య ఎందువల్ల అంటె అతడు ఒకడే(a)

II శబ్దముయొక్క ఉచ్చారణ, స్వభావాత్, సంఖ్యలో అతనే ఒకటి, తొమ్మిది కూడ

III రూప రహిత వర్గము

---

ఈ మూడు 'O' లో వున్నాయి. పవిత్రమైన నాలుగు మరియు 5ది అరూప ప్రపంచములు (b) అప్పుడు 'పుత్రులు' వస్తారు, ఏడు

గురు యోధులలో ఆ ఒకటి, ఎనిమిదవది వదలి వేయబడుతుంది. అతని శ్వాశ వెలుతురు ఇస్తుంది. (c)

(a) దేవతలు, వారి బాధ్యతలు, వారి స్వభావము చర్చించబడుతున్నాయి.

'ఆది సనాత్' అనగా మొదటిది, సనాతనమైనది. దీనిని బ్రహ్మ యొక్క పశ్యంతీపదముగా భావించవచ్చు. స్వభావాత్ అనగా ప్రకృతిలో అన్ని రకములుగా మార్పు చెందగలిగే రహస్యమయ తత్త్వము - అభివ్యక్తి చెందినపుడు 'సంఖ్యలు' తత్త్వములు అన్ని కలిసి వున్నప్పుడు ఉన్న సర్వోచ్ఛ స్థితిలో - ఒక సంఖ్య

(b) 'O' అంతులేని వృత్తము. శూన్యము మిగతా 9 సంఖ్యల తర్వాత ఉన్నప్పుడే సంఖ్య అవుతుంది. అప్పుడు తన విలువను, శక్తిని, వ్యక్త పరుస్తుంది.

శబ్దము (word లేని లోగాస్), వాక్కు (expression), ఆత్మ (source of consciousness) యొక్క కలయికలో 9 అంకెలను శూన్యములో వదిని 'decad' ఏదయితే సంపూర్ణ సృష్టిని తనలో ఇముద్చుకుని ఉన్నదో తయారు చేస్తాయి. [], O అన్ని మ్యాజిక్కులకి చాల శక్తివంతమైన స్వరూపాలు

పై వాక్యాలు చదువుతున్నపుడు, శక్తుల అభివ్యక్తీకరణ (expression of intelligent cosmic forces) ఎలా జరిగిందో తెలుపుతున్న వాక్యాలు గుర్తించుకోవాలి.

(c) "వదిలి వేయబడిన ఒకడు"-మన సౌరమండలపు సూర్యుడు ఋగ్ వేదంలో అదితి (అనంత ఆకాశం) లేక చీకటి, లేక దేవమూర్తుల నుంచి మన సృష్టిలోని సూర్యులు, గ్రహాల ఉత్పత్తి ఆయినాయిర అని తెలుపుతుంది. దీనిని అక్కడ ఇలా వర్గీకరించారు. "అదితి శరీరము నుండి 8 పుత్రులు ఉద్భవించారు. ఆమె 7 గురుతో దేవతల దగ్గరకు వచ్చింది. కాని 8వ దానిని, మార్తాండమును, పారవేసింది. "మార్తాండ మన



సూర్యుడు. ఆ 7 గురు పుత్రులను ఆదిత్యులు అంటారు. జ్యోతిష్య ప్రకారం 7 గ్రహాలలో ఈ సూర్యుడిని ఈ సంఖ్యలో నుంచి తీసివేస్తారు. ఈ 7 మానవులకు తమ నివాస స్థానములే చూపిస్తాయి. కాని తర్వాత స్థాయిలో ఉన్న సాధకులకు దర్శనము ఇస్తాయి.

పై వర్ణనలో 7 గ్రహములు సూర్యుని చుట్టు తిరుగుచూ ఒక సమతాస్థితిలో ఏర్పడినపుడు జరిగే దివ్యశక్తుల ప్రభావాన్ని తెలిపారు.

---

6. Then the second seven, who are the lipikas produced by the three. The rejected son is one. The 'son-suns' are countless

అప్పుడు రెండవ 7,ఎవరైతే లిపికులో, 3వల్ల ఏర్పడ్డారు. వదలి వేయబడ్డ పుత్రుడు ఒక్కటి. కాని "Son Suns" అనంతంగా వున్నారు. లిపుకులు అనగా వ్రాసేవారు, వీరు కర్మాది దేవతలు. కర్మఫలితాలను న్యాయబద్ధంగా అందించే ప్రాకృతిక శక్తులు ప్రాణమయ జగత (astral world) లో మనం చేసే ప్రతిచిన్న పని, ప్రతిచిన్న ఆలోచన అంకితమయి పోతుంది. ఈ దివ్యమైన అదృశ్య చిత్ర పటలేఖన తెర (Convas) నే జీవిత పుస్తకము అన్నారు. [Book of life]

---

ఉచ్ఛ మానసిక స్థితిలో (విశ్వమానవ కక్ష్యలో) వున్న ఆదర్శ ప్రపంచాన్ని ఈ లిపికులు ప్రళయం తర్వాత ప్రళయాలలో, ఇతర దేవతా శక్తుల సహాయంతో ఒక విశిష్టక్రమ పద్ధతిలో క్రింద తలాలకు దింపడానికి ప్రయత్నిస్తారు.

★

# STANZA - V

ఐదవ శ్లోకము ప్రపంచ నిర్మాణ ముఖ్యంగా సౌరకుటుంబ నిర్మాణము గురించి తెలుపుతుంది. మొదట కేవలం Cosmic matter (విశ్వ నిర్మాణ పదార్థము-మూల ప్రకృతి) స్పందన రహితంగా నిష్క్రియంగా ఉండటం, తర్వాత అగ్నిసుడిగుండం [Fiery whirl wind] తర్వాత నీహారికలు గుండా సౌరకుటుంబము, ఒక గ్రహము (Planetary chain) ఆ తర్వాత ఒక గ్రహము, ఇంకా ఇతర నిర్మాణములు పరిస్థితిని బట్టి వివరిస్తుంది.

1. The primordial seven, the first seven breaths of the dragon of wisdom, Produce in their turn from their holy circumgyrating breaths, the fiery.

ఆది పుస్తకము, ప్రజ్ఞ కేంద్రములు [Dragon of wissdom] మొదటి 7 శ్వాసలు, తమ ప్రయత్నము వల్ల పవిత్రమైన చక్రవాకములు సృష్టిస్తారు. Fiery whirlwind ఏర్పడుతుంది.

గుప్తవిద్య, పూర్ణ జాగరూకత గల దివ్యత్వాన్ని పొందాలి. అంటే ఆత్మిక, ఆది చేతనత్వములు (Spiritual primeval intelligences) పరిణామ దశలో మానవస్థాయి ద్వారానే పొందగలరు. మానవస్థాయి అంటే అది మనం కేవలం భౌతికస్థాయికే పరిమితి చేయబడకుండా, ఏ Plane స్థాయిలోనైనా ఉంటూ పదార్థము, ఆత్మ మధ్య కావలసిన సంతులనస్థితి ఏదైతే మనం Fourth round లో Fourth root race లో సాధించామో ఆ చేతనత్వములో ఆ తలాలలో [Planes] లో కలిగి ఉండాలి. ప్రతి వ్యక్తి దివ్యత్వాన్ని పొందే హక్కు స్వానుభవం ద్వారానే పొందాలి మానస పుత్రులు, ఋషులు, నిర్మాణకర్తలు, దేవతలు ఏ రూపంలో, ఏ స్థాయిలో ఉన్నా, ఆది వరకు మన్వంతరములలో మానవులే.



2. They make of him. The messenger of their will. The dgyu becomes fohat; The swift son of the divine sons whose sons are the lipikas Runs circular errands Fohat is the steed and the thought is the rider. He passes like lightning. Through the fiery clouds; Takes three five, and seven strides through. The seven regions above and the seven below He lifts his voice, and calls the innumerable sparks, and joins them.

వారు "దానిని" తమ సంకల్పమునకు వార్తాహరునిగా చేస్తారు. (a) Dgyo, Fohat గా మారుతుంది. దేవపుత్రుల వేగగతి గలిగిన పుత్రులు, వారి పుత్రులు 'లిపికులు' వృత్తాకార సందేశము ఇస్తారు. Fohat గుఱ్ఱం అయితే ఆలోచన అశ్వచాలకుడు అతడు మెరుపువలె అగ్ని మేఘాలలో తిరుగుతాడు. (b) పై 7 తలాలలో క్రింది 7 తలాలలో 3, 5 మరియు 7 అడుగులు వేస్తాడు. అతడు తన గొంతుకెత్తి అనేక నిప్పురవ్వలను పిలుస్తాడు. వాటిని అన్నిటినీ కలుపుతాడు.

(a) ఆది సప్తకములో [Primodial seven], Fohat (మూల ప్రకృతి)ని వాహనము చేసుకొని వారి సంకల్పముల వార్తాహరునిగా - అగ్ని సుడిగుండాలు [Fiery whirlwind] ఏర్పాటు అవుతాయి.

(b) "Dzyam becoms fohat"- Dzyam, ఒకటిగా ఉన్నా అంత రహస్యమయి జ్ఞానము, ప్రజ్ఞను కలిపి అంటారు. మన వేదాంతిక భాషలో దానిని పరబ్రహ్మతత్వం లేక సత్-చిత్-ఆనంద త్రిపుటి అనవచ్చు. మానవజాతి పరంగా Dzyam అందరి మహాత్ముల సంగ్రహిత చేతన (Collective consciousness of all Dzyam Budhas) అనుకోవచ్చు ధ్యానీ బుద్ధుల గురించి చాలా మందికి తెలియదు. కనుక కొంత వివరణ అవసరం. ప్రాచీసాధకుల ప్రకారం 5 గురు ధ్యానీబుద్ధులు ఉంటారు.

వీరిని మానసేతర స్థాయిలో (Celestial) ఉన్న బుద్ధులు అంటారు. వారి యొక్క నామ రూపాకృతి గలిగిన ప్రపంచంలో, అభివ్యక్తమయ్యే మానవ బుద్ధులలో (Human Buddhas) గుప్తవిద్య ప్రకారం ధ్యానీ బుద్ధులు ఏడుగురు ఇప్పటికి 5 గురు ప్రకటిత మయ్యారు. వారు 6వ మూలజాతి 7వ మూలజాతి భూమి మీద వికాసం చెందుతున్నప్పుడు ఆ కాలంలో అవతరిస్తారు. ఒక విధంగా ఈ 7 గురు భూమిమీద అవతరించబోయే బుద్ధుల యొక్క శాశ్వత నమూనాలు (Prototypes) అదే విధంగా భూమి మీద అవతరించే ప్రతి బుద్ధునకు ఒక దివ్య బుద్ధుని ప్రతిరూపం ఉంటుంది.

[c] Fohat దానికి గుప్తవిద్యలో చాలా ప్రముఖపాత్ర ఉన్నది. ఒక విధంగా దీనిని 'కోరిక' 'కామం' 'ప్రేమ' అనే పదాల అత్యున్నత స్థాయి భావంగా భావించవచ్చు. వాస్తవానికి అరూప స్థితిలో అభివ్యక్తి లేని స్థితిలో Fohat అనే పదానికి అర్థం వేరు, భౌతిక, వ్యక్తీకరణ [manifest] చెందిన లోకాలలోదని భావం వేరు.

అరూప స్థితిలో Fohat రహస్యమయ, విద్యుత్తమ ప్రాణమయ శక్తి ఇది సృజనాత్మక లోగాస్ యొక్క సంకల్పం వల్ల అన్ని రూపాలను ఒకేచోటికి చేర్చి వారికి కావలసిన మొదటి ప్రేరణ First Impulse ఇస్తుంది. కాలక్రమేణ ఈ మొదటి ప్రేరణ నియమంగా (Law) పరిణతి చెందుతుంది.

అభివ్యక్తి చెందని తలాలలో (planes) kosmas (విశ్వం) లో చేసే పని ఏమి లేదు. fohat ఒక abstract philosophical idea of desire మాత్రమే (తపోవైనః)

కానీ ఒకసారి నిద్రిస్తున్న "తండ్రి తల్లి" నుంచి "దివ్యపుత్రుడు" బయటపడితే fohat ప్రేరణ ఇచ్చే శక్తిగా మారి, ఒకటి - రెండుగా మరియు మూడుగా అగుటకు కారణమవుతుంది. ఈ త్రిపుటి అనేక స్వరూపాలు పొందుతాయి. అప్పుడు fohat భూత కణాలను (elementsal atoms) దగ్గరకు తెచ్చి, వారిని కలిపి ఒక సమూహ స్వరూపాలుగా చేస్తుంది.



Eohat ఆకాశం యొక్క ఏడు తత్వములలో [7 principles] తిరిగి అభివ్యక్తి చెందిన పదార్థము,లేక ఒక భూతము [one element] మీద, పైన చెప్పినట్టు పనిచేస్తుంది. దానిని అనేక శక్తి కేంద్రాలుగా విభజించి విశ్వ పరిణామ క్రమ నియమాన్ని మొదలు పెట్టిస్తుంది. విశ్వములో ఉన్న సార్వత్రిక మనస్సు (universal mind] ఊహ, కల్పనలకు అనుగుణంగా సౌరకుటుంబంలో విభిన్న వ్యవస్థల స్థితులను తెస్తుంది.

సౌరకుటుంబము కూడా ఈ agencies ద్వారా ఏర్పడ్డవే కనుక అది కూడ 7 తత్వములు కలిగి ఉంటుంది. తత్వముల విభజన అనేక మతాలలో అనేక రకాలుగా చేయబడి ఉంటుంది.

fohat ఆధ్యాత్మ వేత్తల చేత ఒక జీవించి ఉన్న సంకేతంగా ఒక శక్తిని ధారణ చేసే దానిగా మాత్రమే కాక, ఒక వ్యక్తిగా [entity] గా గుర్తిస్తారు అతను [fohat] పని చేసే శక్తులు cosmic [విశ్వ వ్యాప్తి] human (మానవజాతి) Terrestial [భౌతిక ప్రపంచంలో] అన్ని లోకాలలోనూ తన ప్రభావం చూపిస్తుంది.

భౌతిక జీవితంలో అతని [fohat] అయస్కాంత మరియు సక్రియ శక్తులుగా పనిచేస్తుంది. Magnetiser [అయస్కాంత శక్తిని ఉపయోగించు కొనేవాడు] యొక్క తీవ్ర కోరిక ద్వారా ఉత్పత్తి చేయబడుతుంది.

విశ్వస్థాయిలో సౌరమండలం నుంచి మిణుగురు పురుగు వరకు వస్తు నిర్మాణములో సృజనాత్మక నాదులలో భగవంతుని ఇచ్ఛకి - అనుగుణ్యంగా ప్రకృతి మార్పులకు కారణమవుతాడు. [fohat]

ఆధాత్మిక స్థాయిలో ఇది 'దేవతల రూపుదాల్చిన ఆలోచనలు' "Word made flesh"

మిగతా అనేక రూపాలలో Fohat - సూర్యశక్తి, Electrical vital fluid electricity, smasual sound of nature

భారతదేశములో Fohat విష్ణువుకి, సూర్యునికి సంబంధించిన శక్తి విష్ణు అనే పదం విష్ అనగా "సర్వత్ర వ్యాపించు" అనే ధాతువు నుంచి వచ్చింది. Fohat ని గూడా 'Pervader' వ్యాపించువాడు అని అర్థం.

అందువల్ల వ్యక్తి సాధనలో ఈ Fohatని గుర్తించి దానిపైన తన ఆలోచనల స్ఫూర్తి చేయించగలగాలి. కల్కిఅవతార ఉద్దేశ్యం సాధకులను ఈ స్థాయి తీసుకొని వెళ్ళే అతను కూడా Divine plan [దైవీ ప్రణాళిక] తన వంతు పాలు సార్థకం పంచుకోవాలి.

3, 5, 7 అడుగులు గుప్తవిద్య ప్రకారం మానవజాతి ఆక్రమించే గ్రహగోళాల సంఖ్యలో ఏవిధంగా బాహ్యజగత్తులో 7లోకాలు ఉన్నాయో, అంతర్ జగత్తులో కూడా 7 లోకాలు ఉంటాయి.

విష్ణు వామనావతారంలో 3 అడుగులు తీసుకున్న రహస్య కథ ఉన్నది. జ్యోతిష్య శాస్త్ర పరంగా ఈ మూడు అడుగులు సూర్యుని వివిధ స్థితులలో తెలుపుతాయి. పగలు, మధ్యాహ్నం, సాయంత్రం.

---

3. He is their guiding spirit and leader, When he commences work, he separates the sparks of the lower kingdom that float and thrill with joy in their radiant dwellings, and forms there-with the germs of wheels. He places them in the six direc ions of space, and one in the middle - the central wheel.

అతనే వారి మార్గదర్శకుడు, నేత. అతడు పని మొదలు పెట్టినప్పుడు నిమ్న రాజ్యముల (ఖనిజ అణువులు) నిప్పురవ్వలు వేరు చేస్తాడు. అవి ఆనందముతో కేరింతలు కొడుతూ తమ దివ్య నివాస స్థలాలలో ఉంటాయి. [మేఘములు] అక్కడ "చక్రములకు" విత్తనాలుగా ఏర్పడుతాయి. అతను వారిని ఆకాశంలోని ఆరు దిశలలో స్థాపించి, ఒకటి మధ్యలో – మధ్య చక్రము.



చక్రము (Wheels) శక్తి కేంద్రములు వీటి చుట్టూ ఆది - విశ్వ - ధూళి - కణములు (Primordial cosmic matter) విస్తృతి చెందుతుంది. అది 6 స్థాయిల గుండా "ప్రయోగించి" గోళాకృతి ధరించి చివరకు గ్రహములుగా (Globes) లేక గోళములుగా (Spheres) రూపొందుతాయి.

సుడిగుండములుగా గమనము [Whirl and Motions] సృష్టిలోని ఒక నియమము. ఇది నక్షత్రములకు, గ్రహాలకు, విశ్వాంతరాళాలలో జరిగే గమనమునకు గల నియమము. Evolution (పరిణామ క్రమములో) Spiral Evolution గురించి చర్చిస్తారు.

చోటులోని 6 దిశలు అనగా "Double Triangle" అరూప - రూప, ఆత్మ - పదార్థము యొక్క కలయిక ఈ విష్ణువు యొక్క సంకేతము Solomon's Seal; బ్రాహ్మణుల శ్రీ యంత్రము.

---

4. Fohat traces spiral cines to unite the sixth to the seventh – the crown; an army of the sons of light stands at each angle, and the lipikas in the middle wheel they say; this is good. The first divine world is ready, the first is now the second then the "Divine Arupa" Reflects itself in chhaya loka, the first garment of the anupadaka

Fohet సర్పిల శంఖాకార రేఖలు గీచి ఆరవ దానిని 7 వది అయిన Crown ను కలుపుతుంది. (a) ప్రతి కోణములోని కాంతి పుత్రుల సేన నిలబడి ఉంటుంది. లిపికులు మధ్య చక్రంలో b వారూ అంటారు. "ఇది బాగుంది" మొదటి దివ్య ప్రపంచం తయారు అయినది; మొదటిది రెండవది. అప్పుడు ఆ దివ్యమైన అరూప, ఛాయా లోకములో ప్రతిబింబిస్తుంది. అనుపాదక యొక్క మొదటి వస్త్రము c)

(a) సర్పిల రేఖలు–మనిషి, ప్రకృతిలోని తత్త్వముల క్రమిక పరిణామ క్రమము తెలుపుతుంది. మనిషిలోని 6వ తత్త్వము బుద్ధి [Intution] మనకు అర్థం కాకపోయినా, అది మనకు కేవలం ఒక శ్వాస అయినా, ఆత్మతత్వముతో పోలిస్తే అది ఒక భౌతిక పదార్థమే. నిజానికి ఆత్మ తత్వానికి అది వాహనము. Fohat తన దివ్యప్రేమ [Eros] ద్వారా, సంయోగపరిచే విద్యుత్ శక్తివల్ల, పరిశుద్ధమైన ఆత్మను [Pure Spirit] అనంతము [Obsolute] తో వేరుచేయలేని కిరణాన్ని, Soul తో కలపడానికి ప్రయత్నిస్తుంది. ఈ రెండిటి కలయికే Spirit - Soul మనిషి యొక్క [Monad జీవాత్మ - లేక పునర్జన్మలు పొందే కేంద్రము (??)] ఈ మొదటి ప్రపంచమే లిపికునకు రెండవ ప్రపంచము అవుతుంది.

(b) ప్రతి కోణము వద్ద ఒక మన్వంతర కాలంపాటు దేవతాశక్తులు దానిని నిర్దేశిస్తూ ఉంటాయి. ఈ దివ్య శక్తులకు సంబంధం ఉన్న సంఖ్యలను వివరించటం చాలా కష్టం. ప్రతి సంఖ్య - విశుద్ధమైన, స్పష్టమైన అనేక ఆలోచన సమూహాలను తెలుపుతుంది. అంతేగాక ఈ "ఆలోచన సముద్రములు" ఏ దేవదూతల వర్గానికి సంబంధించినవో దానిని బట్టి కూడా అర్థం చేసుకోవాలి.

సూర్య, అగ్ని, ఉపాసనలో చాలా గంభీరమైన ఆధ్యాత్మిక సత్తలు నిబిడీకృతమై ఉన్నాయి. భౌతిక విజ్ఞానానికి తెలిసిన పదార్థము అన్నింటిలో అగ్నిని విశ్లేషించుట కష్టం. గాలి, oxygen, Nitrogen మరియు అనేక ఇతర వాయువుల మిశ్రమం అని ఖచ్చితంగా తెలపగలం. ఈ ప్రపంచం, పృథ్వీని కూడా నిశ్చిత రసాయనిక పదార్థముల ద్వారా నిర్మించబడినదని చెపుతారు. నీరు Hydrogen, Oxygen ల రసాయనిక సంయోగం వల్ల ఏర్పడినదని తెలుసుకున్నారు. కాని అగ్ని అంటే ఏమిటి? చాలా గంభీరముగా జవాబు వస్తుంది. అది దహన క్రియ వల్ల ఏర్పడినది అని, అది వేడి, కాంతి, గతి మరియు భౌతిక, రసాయనిక శక్తుల సమ్మేళనం [Co-relation]

గుప్త విద్య అగ్నిని గురించి ఏమి తెలుపుతుంది? అగ్ని ఆ ఒంటరిజ్యోతి [One Flame] యొక్క అతి Perfect పవిత్రము



మాలిన్యము అంటని [un adultrated] ప్రతిబింబము, స్వర్గములోనూ, పృథ్వి మీద కూడా అది జీవితము, మృత్యువు. ప్రతి భౌతిక పదార్థము యొక్క ఆది, తుది కూడా అగ్నియే. అది దివ్య పదార్థము.

అగ్ని వల్ల అరూప - రూప ప్రపంచను ఏర్పడ్డాయి. ఒక జ్యోతితో, 7 జ్యోతులు; అక్కడ నుండి ప్రతి దాని నుండి 7 × 7

5. Fohat takes dive strides, and builds a winged wheel at each corner of the squrre, for the four holy ones and their armies

Fohat అయిదు అడుగులు తీసుకుంది (a) నాలుగు పవిత్రమైన వాటికి చెందిన వర్గము [Square] యొక్క ప్రతిమూల అది రెక్కలు కలిగిన చక్రమును నిర్మించింది .... వారి సైన్యమును కూడా (b)

(a) అడుగులు - అనగా మానవునిలో విశ్వంలో ఉన్న తత్వములు మూడుగా - ఆత్మ - మనస్సు - బుద్ధి 7 గా అయితే తత్వముల యొక్క మూడు కిరణాలు (Rays of essences) నాలుగు దృష్టి కోణాలు (Aspects)

Fohat అయిదు అడుగులలో - అనగా ఇక్కడ పైన ఉన్న అయిదు చేతనత్వ స్థాయిలో 6 వది, 7 వది కామ, స్థూల లోకాలు. (b) ప్రతి కోణములోను "రెక్కలు ఉన్న చక్రములు" .... నలుగురు పవిత్రమైన వారు వారి సైన్యము. వీరినే 'నలుగురు మహారాజులు' అని అంటారు. ఇవి ఉత్తర, దక్షిణ, తూర్పు, పశ్చిమ దిశలను పాలించే దిక్పాలకులు వీరిలో ప్రతి ఒక్కరికి విశిష్టమైన రహస్య లక్షణాలు ఉన్నాయి. వారు "కర్మ"తో కూడా సంబంధం కలవారు.

ఈ "నలుగురు" మానవజాతి రక్షకులు అంతేకాక భూమి మీద "కర్మ' యొక్క Agents 'లిపికులది' మానవజాతి మరణానంతరం

తర్వాత కాధ్యత హిందూ పురాణాలలో ఈ 'వలగురి' వర్ణన గంధర్వ, అసుర, కిన్నెర, నాగములుగా చేయబడింది.

నిర్మాణాత్మక కార్యక్రమములు చేపట్టే మూడు ముఖ్యమైన సమూహాలు ఉన్నాయి. ప్రతి సమూహము తిరిగి 7 ఉప - సమూహాలుగా ఏర్పడతాయి ఈ మూడు ముఖ్యమైన సమూహాలలోనికి కూడా లోతుగా మనము వెళ్ళలేము.

మొదటి సమూహము బ్రహ్మయొక్క మానస పుత్రులు ఆది ఋషి ప్రజాపతులు వారు ప్రతి మండలమును (System) నిర్మిస్తారు. దానిని పునర్నిర్మిస్తారు. ( Rebuild ) ఎందువల్లనంటే వారి కార్యక్రమము ప్రళయానంతరము, 'రాత్రి' తరువాత మొదలు అవుతుంది.

రెండవ సమూహము; మన గ్రహ మాలికలు [Planetany Cha'n] మాత్రమే నిర్మించేవారు.

మూడవ సమూహము ; మన మానవజాతికి అదిశక్తులు Lokapalas లో ముఖ్యులు (తూర్పు) ఇంద్రుడు, యముడు (దక్షిణము), వరుణుడు (పశ్చిమము), కుబేరుడు (ఉత్తరము)

"లిపికుడు" విశ్వానికి చెందిన ఆత్మ (Spirit) 'నిర్మాణకర్త' (Builders) మన యొక్క గ్రహముల అధిదేవత 'లిపికుల' గురించి పరమ గురువులకు కూడా స్పష్టమైన అవగాహన ఉండదేమో(?)

6. The lipikas circumscribe the triangle, the firts one, the cube, the second one, and the pentacle within the egg. It is the ring called "pass - not", for those who descend and ascend. Also for those who during the kalpa are progressing towards the great day "Be - with - Us". Thus were formed the rupa and the arupa: From one light seven lights; from each of the seven, seven times seven lights. The wheels watch the ring ......



లిపికుడు త్రిభుజాన్ని గీస్తాడు. మొదటి ఒకటి - ఘనము, రెండవ ఒకటి - పంచకోణము. అండములో (a) ఇది పైకి, క్రిందికి వెళ్ళేవారికి Ring pass not (హద్దు) ఎవరైతే ఈ కల్పములో ఆ గొప్పరోజు కొరకు (Be - With - Us) పెరుగుతున్నారో [b] ఆ విధంగా అరూప - రూప ఏర్పడినవి. ఒక జ్యోతితో, 7 జ్యోతులు; ఆ 7 లోని ప్రతి ఒక్క జ్యోతితో 7 × 7 జ్యోతులు - చక్రాలు - ఉంగరాన్ని చూస్తున్నాయి. "నాలుగు" నుంచి 'ఏడు' నుంచి మనస్సు నుంచి ఉద్భవించిన '10' గా, '12' గా "21" గా గల సమూహాలు అవుతాయి. ఇది మళ్ళీ అనేక ఉప సమూహాలుగా ఏర్పడుతాయి. (7,8 లేక 12 గల సమూహాలుగా)

(a) లిపికులు - కర్మను రాసే పుస్తకం రచయితలు వ్యక్తిగత 'అహం' (Ego) కు, పరమాత్మకు మధ్య ఒక దాటలేని హద్దుని నిర్మిస్తారు.

(b) లిపికులు ఏర్పరచిన హద్దు [Ring pan not] ఆ ఆత్మకు - పదార్థానికి మధ్య అవతరించిన ఆత్మలు తమ పరిణామక్రియలో క్రిందకు దిగుతున్న, పైకి ఎక్కుతున్న కల్పాంతము అయిన రోజు (Be with-us ఈ హద్దు దాటగలుగుతారు.

ఖగోళశాస్త్ర ప్రకారం, లిపికుడు △, 1 □, 1, 3, 4, 5, లో బంధించాడు దీని యొక్క పిదప 'లిపికులు' తప్ప మరే ఆత్మలు ఈ Ring pass not ని దాటలేరు.

The day of "Be with us" అనేది ఒక కల్పాంత ప్రమాణము అనగా $311040 \times 10^{9}$ సంవత్సరములు

# STANZA - VI

ఈ Stanza ప్రపంచ నిర్మాణక్రమం యొక్క తరువాత స్థాయిలను వివరిస్తుంది. పరిణామ క్రమంలో క్రమ క్రమంగా ప్రపంచము తన నాల్గవ కాలానికి [Fourth great perior] ఎలా వచ్చిందో తెలుపుతూ మరియు ప్రస్తుతమున్న కాలాన్ని వివరిస్తుంది.

1. By the power of the mother of mercy and knowledge - kuan – yin - the "Triple" of kuan - shih - yin, residing in kuan - T'ien, fohat the breath of their progeny, the son of the sons having called fourth, from the lower abyss, the the illusive form of hsien – chan and the seven elements :

కరుణ జ్ఞానము అనే తల్లి యొక్క శక్తివల్ల బ్రహ్మశక్తి ఉద్భవిస్తుంది. Kuan - yin (వాక్శక్తి) 3 మారుతుంది. దానినే Kuan - shih - yin అంటారు. అనగా తల్లి, భార్య, కూతురు, వాక్ యొక్క Fohat వారి వంశాంకురముల యొక్క శ్వాస, వారి పుత్రుల పుత్రులు అనంతలోయలలో నుండి బయటకు పిలువబడి మన ప్రపంచపు మాయవీ స్వరూపాన్ని, 7 భూతములను తయారు చేస్తారు.

వాక్శక్తికి ఆ పేరుతో ఎక్కడా పూజలు జరుగుచున్నట్లు తెలియుట లేదు. అసలు ఏ బాహ్య మతము కూడా ఒక స్త్రీని సృజనాత్మక శక్తిగా గుర్తించలేదు. కానీ వేదాంతుల దైవీ ప్రకృతి ఈశ్వరుని యొక్క కాంతి, పరబ్రహ్మము ఒకేసారి మాతృమూర్తిగా, కూతురుగా పరిచయ



మవుతూ ఉంటారు. ఎప్పుడైతే కరుణతో కూడిన జ్ఞానాన్ని ఉపాసించవలసి వచ్చిందో అప్పుడు మాతృశక్తి యొక్క ఆ ధా ర ము కావలసి వస్తుంది. మన రహస్య శాస్త్రవేత్తలు వాక్కుని 4 రకాలుగా చెప్పారు. మనం ఉచ్ఛరించే వాక్కు 'వైఖరి' అని పిలువబడుతుంది. వైఖరిలో నున్న ప్రతివాక్కు "మధ్యమ" తర్వాత 'పశ్యంతి' చివరిగా 'పరా' స్థితిలో ఉంటుంది. ఈ 4 తత్వాలు విశ్వంలోని 4 తత్వాలలో సరిపోతాయి దృశ్యమాన విశ్వము పరబ్రహ్మ యొక్క "వైఖరి" వాక్కు సూక్ష్మజగత్తులో ఇది పరబ్రహ్మ యొక్క కాంతిలో ఉంటుంది. ఇది ప్రపంచము యొక్క "మధ్యమ" వాక్కు శబ్దరూప పరబ్రహ్మం 'పశ్యంతి' అయితే పరబ్రహ్మము విశ్వం యొక్క "పరస్థితి" Fohat అనే పదానికి అర్థం దివ్య చేతనత్వం గల శక్తియని గుర్తించుకోవాలి.

వ్యక్తిగత సాధనలో ఈ వాక్యాన్ని సాధకుడు ఇలా అర్థం చేసుకోవాలి. అరూపస్థితిలో విశ్వప్రణాళికకు అనురూపంగా ఒకానొక దేశకాల పరిస్థితుల్లో అతను ఉంటాడు. ముందు దీన్ని గుర్తించాలి. ఆ తరువాత భౌతిక జగత్తులో తీసుకుని రావలసిన భౌతిక మార్పులకు అవసరమైన పశ్యంతి వాక్కును దర్శించాలి. అరూపస్థితిలోనున్న దేవతా శక్తుల సహాయంతో దానిని సరూప నుంచి ప్రాణమయ తలమునకు, ప్రాణమయ నుండి స్థూల జగత్తుకి తీసుకునిరావాలి.

SS ... Road Phone ...474

2. The swift and radiant one produces the seven laya centres, against which none will prevail to the great day "Be - with – us", and seats the universe on these eternal foundations, surrounding hsien – chan with the elementary germs.

వేగంగా చలించే కాంతి గలవాడు. 7 లయకేంద్రములను ఉత్పత్తి చేస్తాడు. (a) అవి ఆ మహారాజు "Be – with – us" వరకు తిరిగి ఉద్భవించవు. ప్రపంచాన్ని శాశ్వత పునాదుల మీద కూర్చోపెడుతుంది. సంపూర్ణ విశ్వాన్ని మౌలికమైన విత్తనాలతో చుట్టబెడుతుంది. (b)

(a) 7 లయ కేంద్రాలు 7 శూన్య బిందువులుగా అనుకోవచ్చు. ఈ స్థితిలో గుప్తవిద్య ప్రకారము పరిస్థితులను పొందిన లాభనష్టాలను బేరీజు వేసుకుంటాము. Fohat కి అనేక అర్థాలు ఉన్నాయి. రహస్యవాదుల ప్రకారము జీవితము, నియమము - ఈ రెండు కూడా Fohat యొక్క దిశ నిర్దేశంలో ఉంటాయి. (b) మౌలిక విత్తనాలంటే Monds సృష్ట్యారంభంలో లయస్థితిలో ఉన్నప్పుడు ఇది తన భౌతిక జగత్తులోకి పంపించిన జీవాత్మ యొక్క అనేక జన్మల అతితీవ్ర విమర్శనాత్మక దృష్టితో పరిశీలిస్తుంది. వ్యక్తిగత జీవితంలో సాధకుడు ప్రపంచంలో తన కున్న అనేక సంబంధ బాంధవ్యాలను విశ్వప్రణాళికకు ఏ రూపంలో ఉపయోగించుకొనవచ్చు. ఈ శూన్య బిందువులు రోజులో వచ్చినప్పుడల్లా జాగ్రత్తగా గమనించుకోవాలి.

3. of the seven - first one manipested, six concealed; Two manifested, five concealed; three manifested, four concealed; four produced, three hidden; four and one tsan revealed, two and one half concealed; six to be manifested, one laid aside. Lastly, seven small wheels revolving; one giving birth to the other.

ఆ 7 లో మొదటిది అభివ్యక్తీకరించబడింది. 6 గుప్తంగా ఉన్నాయి. 2 అభివ్యక్తీకరింపబడ్డాయి; 5 గుప్తంగా ఉన్నాయి, 3 బహిర్గతమయ్యాయి, 4 గుప్తంగా ఉన్నాయి; 4 ఉత్పత్తి అయ్యాయి, 3 దాక్కున్నాయి, 4 మరియు కొంత భాగము ప్రకటీకరించబడింది. 2½ గుప్తంగా ఉన్నది. 6 అభివ్యక్తీకరింపబడాలి; 1 ప్రక్కన పెట్టబడింది. (a) చివరిగా 7 చిన్న చక్రములు తిరుగుతూ ఉన్నాయి. ఒకటి ఒంకొక దానికి జన్మనిస్తోంది.



(a) పైది మహాప్రళయం గూర్చి చెబుతున్నప్పటికీ Law of Correspondences ప్రకారం మన పృథ్వి మీద 7 తత్వాల నిర్మాణము కూడా తెలుపుతుంది. అందులో 4 భూతాలు పరిపూర్ణ నిర్మాణతలో ఉన్నాయి. 5వ తత్వము 5వ రౌండు తరువాత ప్రకటీకృతమవుతుంది. ఈ తత్వాల నిర్మాణతలో Fohat వల్ల జరుగుతుంది. నిజానికి ఎన్ని ప్రపంచాలున్నాయో అన్ని Fohats ఉన్నాయి. ప్రతి Fohat తన ప్రపంచంలో సర్వత్ర వ్యాపించి ఉంటుంది. [Cmnipresent ప్రస్తుతము మన ప్రకృతికోసున్న లోకాలను అర్థం చేసుకొనడానికి ప్రయత్నిస్తే ఆ 7 తత్వాలు, ప్రక్క పేజీలో ఈయబడిన బొమ్మలో చూపినట్లు ఉంటాయి.

చిత్రంలో మహాపర నిర్వాణిక్, పర నిర్వాణిక్, నిర్వాణిక్ ఈ 3 ప్రస్తుతం సక్రియంగా లేవు. నిర్మాణిక్.

# PLANES OF NATURE

| | | | |
|---|---|---|---|
| 7 | ఆది మహాపరానిర్వాణ (MAHAPARANIRVANIC) | FIRST | TRIPPLE MANIFESTATION |
| 6 | అనుపాదక పరానిర్వాణ (PARANIRVANIC) | | SECOND |
| 5 | ఆత్మ నిర్వాణ (NIRVANIC) | ATOMIC SPIRIT | THIRD THREEFOLD SPIRIT IN MAN |
| 4 | బుద్ధి (BUDDHIC) | ATOMIC The Reincarnations Ego or Soul in MAN | INTUITION |
| 3 | అరూప (ARUPA) మనస్సు రూప (MENTAL) (RUPA) | ATOMIC | INTELLIGENCE CAUSAL BODY MENTAL BODY |
| 2 | కామ ప్రాణ VITAL (ASTRAL) | ATOMIC | ASTRAL BODY |
| 1 | స్థూల (Physical) | ATOMIC SUB ATOMIC SUPER ETHERIC GASEOUS LIQUID SOLID | ETHERIC DOUBLE DENSE BODY |

తలాలలో సక్రియత ఇప్పుడిప్పుడే మొదలవుతుంది క్రిందనున్న, బౌద్ధిక, మానసిక, ప్రాణమయ, భౌతిక తలాలు Fohat యొక్క ప్రభావంలోకి పూర్తిగా వచ్చాయి. ఆ తలాల అణువులు మనిషి యొక్క ఆలోచనకు సులభంగా లొంగుతాయి. పైన చెప్పబడిన వాక్యంలో Fohat పై నుండి క్రిందకు దిగే ప్రక్రియ ఆ 7 లో............ 1 ప్రక్కన పెట్టబడింది. వరకు తెలపబడింది.



I ప్రకృతిలోని లోకాలు లేక తలాలు [Planes of Nature]

ఈ పటములో [Fig I] మన Solar Logos (సూర్యుడు) 7వ లోకము అయిన తలములో ఉన్న మూడు శక్తులను (సృజన, పాలన, సంహారిక) (సత్, చిత్, ఆనంద) మూడు వృత్తాలుగా చూపించాము మొదటి దశలో అత్యధిక ఉచ్ఛ స్థాయి నుండి అసలు క్రిందకు దిగిరాదు.

రెండవ దశలో 6వ స్థాయి పరానిర్వాణిక కి దిగి ఆ స్థాయి కణాలను చుట్టూ నిర్మించుకుంటాడు.

మూడవ దశలో 5వ స్థాయి వరకూ వచ్చి అక్కడి పదార్థాలను చైతన్యము చేస్తాడు.


ఈ మూడు అభివ్యక్తీకరణ వేరుగా ఉన్న బిందువు గుండా పైకి వెళితే ఆ ఒకటి మూడుగా మారినట్లు తెలుస్తుంది. (one person becoming three) ఇక్కడ Person అనే పదానికి చాలా గూఢార్థము ఉన్నది. Per – Sona {Latin పదము – అంటే దేని నుంచి అయితే శబ్దము వస్తుందో) అందువల్ల ఒకే శబ్దము మూడు రూపాలు

5వ తలములో కూడా 7వ తలములో వలె ఆ Divine Spark త్రిపుటిగా భావిస్తుంది. రెండింటిలోనూ రెండవ దశ ఒక స్థాయి క్రిందికి, మూడవ దశ రెండుస్థాయిల క్రిందికి దిగి, ఆ స్థాయి పదార్థాలను కూడ గట్టుకొన గలుగుతుంది. ఇక్కడ కూడా ఒకటి మూడుగా మారుతుంది.

ఈ విభజన ఫలితాలు తర్వాత బొమ్మలో ఇంకా విశదీకరించబడినాయి. (See Figure - 2)

)—(

FIGIUR - 2




FIGIURE - 2

ఈ విభజన ఫలితాలు తర్వాత బొమ్మలో ఇంకా విశదీకరించ బడినాయి. [See Figure - 2]



I Out Pouring
మొదటి శక్తి బహిర్గమనము
(ఇది అరూపస్థితి కంటే క్రిందికి దిగలేదు)




బ్రహ్మ
ఆనంద
సూర్యుడు
ఆత్మ

II Out Pouring
రెండవ శక్తి బహిర్గమనము



విష్ణు
చిత్
చంద్రుడు
మనస్సు

III Out Pouring
మూడవ శక్తి బహిర్గమనము



శివ
సత్
పృథ్వి
శరీరము

## III Out Pouring : శివ

3వ దశ లేక శివతత్త్వము నుండి నిర్మాణ కార్యమునకు కావలసిన మొదటి శక్తి ప్రవాహము లభ్యము అవుతుంది. దీని ద్వారా 7 లోకాల లోనూ అక్కడ అవసరమైన మూలకణాలు నిర్మితమవుతాయి. ఈ మూల ప్రకృతి వల్ల ఆ లోకాలలో ఏ విధమైన నిర్మాణములు జరుగవలసి వున్నదో, ఆ విధమైన ముడిసరుకులు ఏర్పడతాయి దీని యొక్క అవతరణ, అన్నిటికంటే దిగువనున్న వృత్తము నుంచి (+) క్రిన్నగా దిగుతూ క్రిందకి వచ్చిన కొద్ది, ప్రతి దిగువ లోకాలలోనూ వెడల్పు అవటమే గాక ఇంకా వల్లబడింది. అనగా ఆత్మ ఇంకా ఇంకా మరుగున పడుతుంది అనే సూచన

ఈ విధముగా అన్ని లోకాలలోను భూతములను [Elements] సృష్టించుచున్నది. కనుక 3వ out pouring ని భూతనాథుడు అంటారు. కేవలం భౌతికదృష్టి కలవారికి ఉపాస్యుడు అయ్యాడు.

ఈ విధమైన పూర్ణమైన వర్ణన 3వ Stanza లోని 12 శ్లోకాలలోనూ కనిపిస్తుంది.

## II Out pouring : విష్ణు Fohat

పై విధంగా నిర్మించబడిన ముడి పదార్థాలు వున్న అన్ని లోకాంలోను రెండవశక్తి ప్రవాహము లేక మనసు [ఇది మాయను కలుగ చేస్తుంది] విష్ణు తత్వము ఇది మూడవ శక్తి ధారతో స్పందిస్తున్న అన్ని తత్వాల పదార్థములోనికి వెళ్ళి నిర్మాణ కార్యక్రమములో సహాయపడే దేవతలకు సహాయపడి, అడ్డు తగిలె శక్తులకు ఆనకట్టవేస్తుంది. 4వ Stanza లోని 3వ శ్లోకములో వివరంగా చెప్పారు. ఒక విధంగా మత్స్య, కూర్మ, వరాహ అవతార ప్రక్రియ "సముద్ర మంధన" ఈ విష్ణు Fohat యొక్క శక్తి ప్రవాహ ప్రభావాన్నే వర్ణిస్తుంది. అందువల్ల శివ శక్తులకు విష్ణువు శత్రువు.


ఒక Planetay Chain కి పట్టే కాలమును, ఈ శక్తి ప్రవాహము తీసుకుని, చిత్రములో ఎడమవైపు నుంచి అండాకార మార్గములో అత్యంత క్రిందికి దిగుతున్న కొద్ది ఎక్కువ వలుపుతో చూపబడింది. [అంటే ఆత్మిక కంపనాల తక్కువ స్పందన]

ఇంతవరకూ జరిగింది అర్థము చేసుకొనుటకు తర్వాత బొమ్మను ([Fig 3] ) చుద్దాము. ఇది ఇందాకటి బొమ్మ (Fig 2) కంటె భిన్నముగా వున్నా ఇది బాగా విశదపరుస్తుంది.

ఎడమవైపు ఉన్న స్తంభము తృతీయ శక్తి ప్రవాహము 7 లోకాలలో క్రిందికి దిగడం తెలుపుతుంది. పైన ఆత్మ, క్రింద పదార్థము పై నుంచి క్రిందకి దిగుతూ ఆ లోకాలలోని మూల తత్వాలను జీవింప చేస్తుంది. లేక మేల్కొల్పుతుంది. మనస్సు యొక్క ఉచ్ఛ లేక అరూప స్థితిలో దాని First Elemented Kingdom [1st E. K ]

)—(






మొదటి భూతము యొక్క సామ్రాజ్యము అన్నారు. ఈ స్థాయిలోనే రూప రహిత ఆలోచన [Abstract Thinking] సంభవము అయ్యే స్పందనలు మొదలు అవుతాయి. ఆపై స్థాయిలోని (బుద్ధి Intutional) స్పందన ఇంకా ఇంకా మానవజాతికి అందుబాటులో లేవు.

అనేక కోట్ల సంవత్సరాలకు ఈ ist E.K. స్పందనం ఇంకా క్రిందకు దిగి మానసిక తలములోని సదావస్థితి [Concrete thinking] కి

అనువైన స్పందనలకు 'మొద్దు' బారుతుంది. ఇది 2nd elemental kingdom E. K. లేక దృశ్యమాన అగ్ని యొక్క Essence మనకు భౌతికంగా కనిపించే అగ్నిజ్వాల కన్నా రెండు స్థాయిల పైన ఉన్న స్థితి తర్వాత అది కామ లేక ప్రాణ Astral – జల తత్వము, భౌతిక జల తత్వము కంటె ఒకస్థాయిపైన ఉన్న స్థితి దీనిని 3rd E.K. అంటాము. లేక Astral Plane లోని భూత సత్వము [Elemental Essence] అని అంటాము.

ఆ తర్వాత అది అనగా 3వ శక్తి ప్రవాహము (3rd Out Pouring) Planetary Chain యొక్క అత్యంత ఘనస్థితి (మన Earth Chain లో) ఖనిజ, పృథ్వి భూతమును జాగృతము చేస్తుంది. ఈ జాగరణ ప్రక్రియ పృథ్వీ తత్వమును ప్రాణమయము చేయుట – రకరకముల ఖనిజములు ఏర్పడుట – mineral అనే వర్గము (Square) ద్వారా చూపించబడినది. తరువాత ఖనిజములు Astral plane అనగా కోరికల జగత్తును స్పృశిస్తున్నట్లు చూపబడినది. ఖనిజముల కోరిక వాటి సంయోగ వియోగ లక్షణాల ద్వారా మనకి పరిచయం అవుతూనే ఉంటున్నాయి. కదా! ఉదాహరణకి Hydro chloric acid (HCL) అనే పదార్థంలో Hydrogen, Chlorine వుండటానికి ఇష్టపడ్డాయి. కానీ దానికి Zinc కలిపినపుడు Hydrogen Chlorine విడిపోయి Zinc Chloride ఏర్పడుతుంది. అంటే Chloride కోరిక (కామం) Hydrogen తో కలియుట కంటె Zinc తో కలియటం ఎక్కువ ఇష్టం అని తెలుస్తుంది కదా!

ఈ విధంగా "కామమయ జగత్తుకు ఎదిగిన జీవితము వృక్షజగ ద్వారా ఇంకాస్త కామమయ తత్వమును ప్రోది చేసుకుంటుంది. దీనినే పృథ్వితత్వములోనే ఉన్న సూక్ష్మ పృథ్వితత్వము (అన్నమయ తత్వము) యొక్క వర్గము (Square) గా చూపించబడినది. (ఖనిజ జగత్తులో ఇది త్రిభుజాకృతిలో చూపించబడినది వృక్ష జగత్తులో ప్రాణమయ లేక కామమయ త్రిభుజము కాస్త విశాలంగా చూపించ బడినది. అనగా ఖనిజముల స్థాయిలోనే "వృక్షముల" కామమయ స్పందన ఉన్న వాటి పరిధి పెరిగింది; విశాలమైనది. Upward growth లేదు. కానీ Expansion వున్నది. వికాస క్రమములో ఇంకొక మెట్టు ఎదిగి



2వ శక్తి ప్రవాహము జంతు ప్రపంచాన్ని నిర్మిస్తుంది. ఇది మానసిక తల "రూప" స్థితిని Just touch చేస్తుంది. జంతువులకు భౌతిక శరీరము అదుపులోకి వచ్చి ఎక్కడికి వడితే అక్కడికి వెళ్ళగలవు. అన్నమయ కోశ నిర్మాణము పూర్తిగా జరిగి కామమయ జగత్తు మొత్తము [అంటే ప్రజన క్రియ మీద అధికారము వచ్చినా అది ఇంకా త్రిభుజము అనగా ప్రకృతి ఆధీనంతోనే ఉన్నది] వాటి మానసిక అభివ్యక్తి కొంచెం కొంచెం నేర్చుకుంటాయి.

వికాస క్రమములో దిగువ area లలో పరిస్థితులు కేవలము అణువుల సముదాయముగా ఏర్పడితే, ఉన్నతి క్రమములో చేతనత్వము మెల్ల మెల్లగా పైన ఉన్న తలములో self conscious expression అభివృద్ధి పరచుకుంటుంది.

'□' – ఈ చిహ్నము ప్రజ్ఞ లేక self consciousness ని తెలుపుతుంది.

ఖనిజము : భౌతిక – అన్నమయ స్థాయిలో పూర్తి స్వప్రజ్ఞ ([ ]) తెచ్చుకొని, 'కామ' మయ జగత్తులో ప్రకృతి అధీనంలో ఉంటుంది (△)

వృక్ష : భౌతిక, అన్నమయ స్థాయిలో self consciousness ([ ]) కామ మయ జగత్తులో ప్రకృతి ఆధీనం (△)

జంతు : భౌతిక, అన్నమయ ([ ]) self consciousness, కామ మయ జగత్తు, అతి స్వల్పంగా మనోమయ తలంలో కేవలం ప్రకృతి ఆధీనం (△)

మానవ : ఇక్కడ భౌతిక, అన్నమయ (Etheric) కామమయ జగత్తులో వర్ణాకార Band వున్నాయి. అనగా వ్యక్తి భూతలాలలో లోకానికి చెందిన "సర్వోచ్ఛ" స్పందన నుంచి అతి "నీచ" స్పందనలు మొత్తం అన్నింటికి స్పందించగలడు. మనో

మయ జగత్తులో కూడా 'రూపస్థాయిలో' వర్ణము ఏర్పడు తుంది. కానీ ఇప్పుడు ఇంకొక క్రొత్త పరిణామము ఏర్పడుతుంది. అది తర్వాతస్థాయిలో త్రిభుజము ఏర్పడుతుంది. త్రిభుజము Fig 2 లో చూపించబడిన వృత్తంలోని త్రిభుజం (△) నిజాన్ని చాలా మందిలో అరూపస్థితి యొక్క శిష్ట స్థాయిని దాటదు. ఈ స్థితి షు శేష తో కారణ శరీరంలో (Causal Body) పునర్జన్మ తీసుకోగలిగే అహంకారం గా (Ego) ఏర్పడతాయి.

మెల్ల మెల్లగా మానవ చేతనత్వము రెండవ లేక మొదటి మానసిక స్థాయికి చేరుకోగలుగుతాడు.

దీనిని బట్టి వ్యక్తి ఇప్పుడిప్పుడే ఆ స్థాయిలో జీవించలేడు. చాలా చాలా మందిలో "కామ"మయ తరంగాలే ప్రభావితం చేస్తున్నాయి. అవి కూడా Rough గానే ఉన్నప్పుడు స్పందించ గలుగుతున్నాడు. ద్వితీయశక్తి ప్రవాహము ఈ విధముగా పైకి అభివృద్ధి చెందుతున్నట్టే మొదటి శక్తిధార బ్రాహ్మశక్తి ఉదిపై నుంచి క్రిందికి దిగుతుంది. కానీ ఇది బుద్ధిస్థాయి (Intutional plane) దాటి క్రిందికి దిగలేరు. ఒక అద్భుతమైన మహామేఘం క్రింద నుండి పైకి వచ్చే రెండవ శక్తి ప్రవాహంతో యోగము (Junction) ఏర్పరచుకోవటానికి అతి ఆత్రతతో ఎదురు చూస్తుంది. దీనిని Desent (అవతరణ) అంటే మానవులను పైకి తోస్తున్న శక్తిని (Ascent) అన్నారు. (Fig 2)

అందువల్లనే అత్రి (స్థూల, క్రమ, సరూపా క్లాని) అనసూయ (ఆలోచనలు, కోరికలు, లేని స్థితి) వల్ల ఏర్పడిన బ్రహ్మ - విష్ణు - మహేశ్వర అంశాలు గల పుత్రుడు దత్తాత్రేయ అవతారము ఈ యోగాన్ని (Descent - ascent) కలయిక తెలుపుతుంది. అందువల్ల ఈ అవతార స్పందనకు "రూపము" అయిన సాయి తత్వము ఇంత ప్రచారంలోకి వస్తుంది.



రామ కృష్ణుడు, బుద్ధుడు, శంకరుడు మొదలగువారు. ఆత్మ - బుద్ధి, స్థాయిలో ఈ అవతరణకు అతి తీవ్ర ప్రయత్నము చేశారు. ఆత్మ - బుద్ధి స్థాయిలో ఉన్న, 7+7=14 తలాలలో ఆ బ్రహ్మ చేతనను మెల్ల మెల్లగా క్రిందికి దిగే మార్గమును సులభతరం చేశారు. అందుకే అదృశ్య జగత్తుతో ఆలోచనా స్థితిని సాధ్యమని చెప్పిన శంకరుడు తీవ్రమైన సక్రియ జీవితం గడిపాడు. కానీ కర్మ యోగాన్ని బోధించిన శ్రీ అరవిందో 49 సంవత్సరాలు నిష్క్రియంగా ఒక చోట గడిపారు. ఎందువల్లనంటే ఆయన మనోమయ కోశం యొక్క ఉచ్చస్థితిని (Supra-mental des-cent) భౌతిక తలములోకి తేవడం వల్ల, బ్రహ్మ శక్తితో స్పందించిన మానసిక కణాలు, విరాట్ కామమయ, భౌతిక జగత్తులో దింపినట్లు వ్యక్తిగత క్రియ ఉండదు గదా! వారి ప్రకారము 23November 1926న Over mind (శ్రీ కృష్ణ చేతనత్వము) Sri Satya sai Baba's Birth day 28-2-1956 లో Super Mind వృధ్విపైన క్రిందికి దిగింది. అంటే స్పందించగల ప్రయత్నము చేసేవారికి ఆ స్థాయి బౌద్ధిక స్థాయి చేరుకొనుట సులభము అయింది.

శ్రీ రామకృష్ణ పరమహంస సాధన ఇంత విచిత్రమైనది. ఏ విధముగా అయితే శ్రీ అరవిందో జన్మదినము 15 th August ప్రాముఖ్యత ఉన్నదో (భారత స్వాతంత్ర్య దినము) అదే విధంగా February 17-18 పరమహంస జన్మదినము, కలియుగము యొక్క మొదలు అనాడే అయింది. ఆయనతో అంతం పొందాలి? అదే సాధన ఆయన చేసింది. ప్రతి దేవత యొక్క సాధన చేసి - సరూప స్థితిలో - ఇది వరకు అంటే కలియుగము ముందు అనేక మహాత్ములు సిద్ధింపచేసిన దేవతా మూర్తులకు తిరిగి ప్రాణప్రతిష్ట చేసి, ఏ మత పరమైన సాధన అయినా సరూప స్థితిలో అతి సులభంగా పొందగలిగే స్థితిని సాధించి - కలియుగములో భగవంతుని చూడలేము అనే అంధకార యుగానికి ఆయన సాధన సంపూర్ణ మానవ జాతిని "సరూప స్థాయి"లో అద్భుత వరదానమే గాక కలియుగానికి అంతిమ గీతిక పాడింది. అందుకే ఆయన రామ - కృష్ణ చేతనత్వముల కలయిక - పరమహంస

ఆయన సాధన సకల దేవతా శక్తులను సాధకులకు అతి సమీపముగా అందుబాటులో ఉన్న స్థాయికి తీసుకొని వచ్చింది.

అంతటితో ఆగక నిర్వికల్పస్థితి కూడా సాధించి సరూప స్థితి నుంచి అరూప స్థితి, ఆ పైన బుద్ధిగమ్య, ఆత్మస్థాయిలో కూడా పరిశోధన చేసి, శ్రీ అరవిందుల మార్గానికి, మొదటి మెట్టు వేశారు. వివేకానంద అతి ఉచ్ఛ స్థాయిలో అద్వైత ప్రతిపాదన చేస్తూ – కర్మ యోగానికి ప్రాముఖ్యత నిచ్చి ఆ "మాతృశక్తి అవతరణకు" మానవసేవ మార్గముగా తెలిపారు. వీరి ఇరువురి మార్గానికి ఒక వైజ్ఞానిక సాధన శ్రీ అరవిందో తెలిపారు.

మనోమయ కోశంలో జరిగే ఈ మార్పులకు వైజ్ఞానిక స్వరూపము 'అగ్ని విద్య" మనోమయ కోశము యొక్క తత్వము అగ్ని, దానిని మొదట స్క్రమ పద్ధతిలో 1875 సంవత్సరములో Blavatsky Theosphical Society స్థాపిస్తే, స్వామి దయానంద స్వరస్వతి అదే సంవత్సరలో గాయత్రి (త్రిపదా - భూః భువః స్వః - స్థూల, కామ, మనస్సు) తరంగాల ద్వారా 'అగ్ని'ని ఉపయోగించి సంపూర్ణ విశ్వ మానసిక తలాన్ని మార్చే ప్రయత్నాలకి, అగ్ని యొక్క పావక అగ్ని (Fire by Fiction వాజపేయ యజ్ఞము) తరువాత పవమాన (ద్వీప యజ్ఞము – Solar Fire) శుచి (యుగ యజ్ఞము Electric Fire) శ్రీ రామ శర్మ రూపొందించి సంపూర్ణ పృథ్వి గ్రహం యొక్క మనోమయ కోశంలో బ్రహ్మశక్తి అవతరణకు "అశ్వమేధము'' అరూప మనస్సు ప్రదేశానికి పభూతో నభవిష్యతి స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేగాక Fohat ని విశ్వకుండలిని జాగరణగా క్రిందికి దింపారు. సాయి పద్ధతి లోని "ధుని – భస్మము'' కూడా ఇదే వారి ద్వారా అగ్నిస్పర్శ పొందిన పదార్థములు, ఆ ఉచ్ఛస్థాయి స్పందనలు కలిగి ఉంటాయి. కనుక అమృతత్వ లక్షణాలు రోగనివారణ కలిగి 'విభూతి'గా ఉపయోగపడు తుంది.

ఈ విధముగా గురువులందరూ వారి స్థాయిలలో, అనాటి దేశకాల పరిస్థితులకు అనుగుణ్యంగా మిగతావారి ప్రయత్నాలను ముందుకు కొన సాగించారు. ఒకరికి ఒకరు సహాయపడ్డారు. కాని శిష్యులు అర్థం చేసు కుని వారి స్వభావాలకు సరిపోయేలా మారుతున్న ఈ Speed age లో కార్యక్రమములను మార్చుకుంటూ అప్పటి ఆతని మనస్సులోని ఆలోచన



ను బట్టి "గురు పరంపర" లోని ఎవరి కార్యక్రమాన్ని అయినా చేపట్ట వచ్చు కాని ఇప్పుడు కావలసినది. అంధాను సరణ కాక మనము ఏ సాధన చేసినా సామూహికముగా ఏ స్థాయిలో, ఏ లోకములో పరివర్తన కొరకు చేస్తున్నామో తెలుసుకోవాలి.

ఇది సూచన మాత్రమేనని, దీనిని ఆధారము చేసికొని ప్రతి దేశ కాల పరిస్థితిలోని గురువులు మహాపురుషులు లేక రాజ్యాధినేతలు, ఏఏ తలాలలో ప్రముఖంగా పని చేస్తున్నారో తెలుసుకొనవచ్చు.

1. సంకల్పము – ఆకాశతత్వము – ఆత్మ – ఆనందమయ కోశము ఆధ్యాత్మిక జగత్తులో ఉదాహరణలో C. V. V., Blavetsky, ఆది శంకరులు

2. బుద్ధి – Intution – వాయు తత్వము – విజ్ఞానమయ కోశము కార్యక్షేత్రము – క్రియాయోగము – బాబాజీ, మహాసయ, పరమహంస యోగానందం మొదలగువారు.

3. మనస్సు – (అరూపస్థాయి) – అగ్నితత్వము, అరవిందో, శ్రీమాతా
4. మనస్సు – (సరూపస్థాయి) – అగ్నితత్వము, దయానంద సర స్వతి, శ్రీరామ శర్మ ఆచార్య

5. ప్రాణమయ కోశము – జలతత్వము – శక్తి పంథా – శ్రీరామ కృష్ణ పరమహంస మొదలగువారు

6. పృథ్వితత్వము – స్థూల జగత్తు – సాయి తత్వము

ఈ విధముగా Theosophycal Society అందరి గురువుల పనిని అర్థము చేసుకొనే శక్తి ఇవ్వటమే కాక మనము గురువుల కార్యక్రమము లకు ఏ విధమైన చేయూత ఇవ్వగలమో స్పష్టముగా తెలుపుతుంది.

అప్పుడు మానవీయ చేతనత్వంలో Fig – 1 లో చూపించిన విధ ముగా ఆత్మ స్థాయికి ఎదుగుతుంది. ఇతడు సిద్ధి పొందిన వ్యక్తి (Spiritual) ఇతని సహజ చేతనత్వము ''బుద్ధి'' స్థాయిలో వుంది, త్రిభు

కోశ్కృతిలో ఇటు 'పృధ్వి వరకు అటు నిర్వాణ స్థాయి వరకు అవసరమైన రీతిలో, ఆ తలములో "పదార్థములను" దివ్య ప్రణాళికా బద్ధత (అందుకే త్రిభుజాకృతి) కార్యక్రమము చేపట్టబడును. క్రింద స్థాయి స్థూల, కామ, మనోమయ వికారాలకు అసలు స్పందించనటువంటి ఈ స్థాయి చేరుకోవడమే మానవజాతి లక్ష్యము ప్రకృతి యొక్క పరిణామ క్రమ పథక వ్యూహం

4. He builds them in the likness of older wheels, placing them on the imperishable centres How does fohat build them? He collects the fiery dust He makes balls of fire, runs, through them, and round them, infusing life three in to. Then sets them into Motion; Some one way, some the other way if they are cold, He makes them hot if they are dry he makes them moist. They shine: he fans and cools them. thus acts fohet from one twilight to the other, during seveu eternities.

అతను వాటిని పాత చక్రాలకు అనురూపంగానే నిర్మిస్తాడు వాటిని నాశ రహిత కేంద్రాలలో స్థాపిస్తాడు. (a) Fohat వాటిని ఎలా నిర్మిస్తుంది? అతను అగ్ని ధూళిని ఏకత్రితం చేస్తాడు. మంటలతో బంతులతయారు చేస్తాడు. వాటిలోంచి పరుగెడతారు వాటి చుట్టూరా తిరుగుతాడు వాటిని ప్రాణాలలో నింపుతాడు. ఆ తర్వాత వాటికి గతి ఇస్తాడు. కొన్నిటికి ఒకవైపు మరి కొన్నిటికి ఇంకొక వైపు అవి చల్లగా వున్నాయి. అతను వాటిని వేడి చేస్తాడు. అవి ఎండి పోయాయి. అతడు వాటిని తడి చేస్తాడు. అవి మెరుస్తాయి. వాటిని విసిరి చల్లారుస్తాడు. (b) ఆ విధంగా Fohat ఒక సంధ్యాకాలం నుండి ఇంకొక దాని వరకు 7 అనంత కాలాల పని చేస్తాడు.



(a) సృష్టిలో గ్రహగోళాలలో జీవిస్తున్న మినుగురు పురుగుకైనా, సూర్యునికైనా పుట్టడము, పెరగడము గిట్టడము ఒకే నియమం ప్రకారం జరుగుతాయి. పదార్థము శక్తులు మారవు. పరిపూర్ణత వైపు సార్థక ప్రయత్నము ప్రతి కొత్త అవతారలోను జరుగుతుంది.

నాశములేని లయకేంద్రములు అనేమాట మీద చాలా స్పష్టమైన అవగాహన వుండాలి. ఇప్పుడు మాత్రము ఒక విషయాన్ని చెప్పగలము ప్రపంచములు లయకేంద్రము మీదగాని, లయకేంద్రములో గాని లయ కేంద్రముల పైన గాని, కట్టబడవు. లయ బిందువు ఒక స్థితి అది ఒక గతిశాత్మకమైన బిందువు కాదు. అది ఒక భావనాత్మక ఊహ.

(b) Fohat అనేది నిర్మాణాత్మక విశ్వ విద్యుచ్ఛక్తి మెటాఫారికల్లీ Metaphorecelly ఈ శక్తి బ్రహ్మము యొక్క శిరస్సు నుండి రుద్రుడుగా ఆవిర్భవించింది 'తండ్రి యొక్క మేధస్సులోంచి, తల్లి యొక్క హృదయమ్ము నుండి ఆ తర్వాత తనని తాను స్త్రీ – పురుషునిగా Metamepharsier లో రూపాంతరం గాలించుకున్నారు. అనగా ధనాత్మక ఋణాత్మకగా విద్యుత్తుగా విభజించుకున్నాడు. అతనికి 7గురు పుత్రులు వారు అతని తమ్ములు ప్రతిసారి ఎప్పుడెప్పుడైతే అతని పుత్రులు తమ్ములు అతి దగ్గరగా వస్తారో అప్పుడప్పుడు Fohat మళ్ళీ పుట్టవలసి వుంటుంది. ఇలా జరుగకుండా వుండుటకు అతను అసమాన ప్రకృతి గల వారిని దూరంగాను ఉంచుతాడు. పైనచెప్పిన విషయాలు సహజంగానే ఘర్షణవల్ల ఉత్పత్తి అయిన విద్యుత్తుకు అసమాన పదార్థాల మధ్య ఆకర్షణ నియమము, సమాన ధనాత్మకత గల వాటిలో వికర్షణను తెలుపుతాయి.

ఆ ఏడుగురి 'పుత్రులు తమ్ములు' 7 రకాల విశ్వ అయస్కాంత శక్తిని సూచిస్తాయి. వీటిలోనున్న కొన్ని ముఖ్యమైన శక్తులు, విద్యుచ్ఛక్తి అయస్కాంత శక్తి, శబ్దము, కాంతి, వేడి, సంసంజకత (Cohesia) మొదలగునవి ఈ శక్తుల వెనుక గల వ్యక్తిత్వాల గురించి తెలుసుకొను మూర్ఖత్వమే అవుతుంది. గుప్తవిద్యపై శబ్దాల ప్రభావంలో దివ్య చేతనత్వము గల పనివారి పనితనాన్ని చూస్తుంది.

Fohat తయారు చేసే 7 లయకేంద్రాల గురించి తెలుపుతూ ఒక సనాతన పుస్తకం ఇలా తెలుపుతుంది. ఆ మహా శ్వాస ఆకాశంలో 7 రంధ్రాలను లయంలోకి తవ్వుతుంది. మన్వంతరము వరకు ఇవి అక్కడ తిరుగుతూనే వుంటాయి.

కొన్ని తత్వములు : వివరణ

| గుప్తవిద్య | వేదాంతము | తారక రాజయోగము |
|---|---|---|
| 1. స్థూల శరీరము | అన్నమయ కోశము | |
| 2. ప్రాణమయ శరీరము | | |
| 3. లింగ శరీరము (ప్రాణమయ శరీరమునకు వాహనము) | ప్రాణమయ కోశము | స్థూల ఉపాధి |
| 4. కామరూప శరీరము | | |
| A. కోరికలు, ఇచ్ఛలు | మనోమయ కోశము | |
| 5. మనోమయ శరీరము | | సూక్ష్మోపాధి |
| B. విజ్ఞానము | విజ్ఞానమయ కోశము | |
| 6. బుద్ధ శరీరము | ఆనందమయ కోశము | కారణోపాధి |
| 7. ఆత్మ | ఆత్మ | ఆత్మ |

మహాప్రళయంలో విభజనవున్న ప్రతిదీ గడ్డిపోచ నుండి దేవతల వరకు పూర్తిగా కొట్టుకుపోయారు. ఒకటి మిగిలింది అప్పటిలో చివరి మహాప్రళయం తర్వాత విశ్వముల నిర్మాణము వరకు వచ్చాము. ఇక రాబోయే Stanza లో మన పృథ్వి యొక్క పరిణామ క్రమము మన Solor System లో తెలపబడుతుంది. ఇది ఆధునికులకు విచిత్రంగా అనిపించినా తెలియ చేయవలసినదే.



# సౌరమండలము

విశ్వం మొత్తం అనేక సౌర సమూహాలతో నిర్మించబడినది. Law of Correspondencies ప్రకారము ఒక సౌరమండలము గురించి తెలుసుకుంటే వికాస శ్రేణిలో (Level of evolution) లో తప్ప విధానాలలో పెద్ద మార్పు వుండదు. అందువల్ల విశ్వం గురించి అంతా తెలిసినట్లే.

సౌరకుటుంబ పరిణామ క్రమం ప్రకృతి యొక్క ఏడు తలాలలోను జరుగుతుంది. ఇది ఏడు తలాలలోను జరుగుతుంది. ఇది ఏడు తలాలలోను 1 "ఆది" స్పందనలు గ్రహించి వాటిని ఒక విశిష్ట పద్ధతిలో 2. అనుపాదక 3 "ఆత్మ" (Spirit) 4 బుద్ధి (Intution) 5 మనస్సు (అరూప సరూప Mental) 6) కామ [Astral] లేక ప్రాణ Vital 7. స్థూల Physical స్థాయి ప్రకంపనాలను 'గ్రహించ' గలిగే స్వయం చేతనత్వము గల ప్రాణులుగా రూపొంది Descent తిరిగి ఆ 'ఆది' తత్వములో సత్ చిత్ ఆనందముల త్రిపుటిని ఆత్మ జాగరణ [Self awareness] స్థాయిలో పొందటానికి లేక గ్రహించటానికి [Ascehd] కావలసిన గ్రహములు అన్ని లోకాలలోను ఏర్పడ్డాయి.

ఆత్మ స్థితిలో వచ్చిన 'జనః' లోకానికి వచ్చిన 'గ్రహము' [Entity లేక Awareness లేక Consciousness] అంతర్గత పరిణామాలే పొందుతాయి. కనుక ఆత్మ, అనుపాదక, ఆది లోకాలలో గ్రహములను చూపించబడవు.

సత్యలోకము - ఆది (మహా పరనిర్వాణ) - సత్
తపోలోకము - అనుపాదక పరనిర్వాణ) - చిత్
జనాలోకము - ఆత్మ (Spirit) - ఆనంద
(ఈ 3 కలిపి ఒక త్రిపుటిగా వ్యవహస్తారు.)

ఆకాశము - ఆనందమయ కోశము

మహర్లోకము - బుద్ధి - (Intution) - వాయువు - విజ్ఞానమయకోశము

స్వర్లోకము - మనస్సు (Mental) అరూప Abstract

అగ్ని - మనోమయ కోశము
సరూప Concete
భువఃలోకము - కామ Abstract - జలము - ప్రాణమయ కోశము
భూలోకము - స్థూల లేక భౌతిక - పృథ్వి - అన్నమయ కోశము
(Physical) కొన్ని చోట్ల దీనిని (a) అన్నమయ కోశము (Etheric) (b) భౌతిక కోశము (Physical)

Planets (గ్రహములు) Rounds (పరిభ్రమణములు) Man(మానవుడు)

భగవంతుడు తిరిగి నిర్మాణానికి పూనుకున్నపుడు, ఉపయోగించు నియమాల గురించి మాట్లాడటం వృథా ఎందువల్లనంటే నియమములు, లేక "నియమము" శాశ్వతమైనది. సృష్టించబడనిది. భగవంతుడు అంటేనే నియమము నియము, నియమము అంటేనే భగవంతుడు అంతే గాక ఆ ఒకే శాశ్వత సనాతన నియమము ప్రకృతిలో సప్తవిధాలుగా వ్యక్తీకృత మవుతుంది.

7 గ్రహములతో కూడిన, లెక్కలేనన్ని వృత్తాకార ప్రపంచ శృంఖలాలు (Count less circulas chains of worlds composed of 7 globes)


ప్రపంచంలో నిర్మాణ క్రమములో క్రింది నాలుగు లోకాలలో (స్థూల, కామ, మనోబుద్ధి) వికాసము చెందుతాయి. పై మూడు స్థాయిలు Archytyped (అతర్కస్థితిని) సూచిస్తాయి. (ఆత్మ అనుపాదక, ఆది) అక్కడ వికాస క్రమము మనము అనుకున్న రీతిలో వుండదు.

ఈ 7 గ్రహములలో ఒక గ్రహము, ఆ గ్రహము అన్నింటిలోను అతి తక్కువ స్థాయిలో, అత్యధిక భౌతికత్వము గల మన తలము Plane లు లేక మన ఇంద్రియాలకు కనిపించే విధంగా వుంటుంది. మిగతా 6 గ్రహాలు మనకు దృగ్గోచరము కాని తలాలలో వుంటాయి.



ఉదాహరణకి మనకు భూమివలె, బుధుడు, శుక్రుడు, కుజుడు, గురువు శని మొదలగు గ్రహాలు కంటికి కనిపిస్తున్నాయి. దీనికి కారణము ఇది అంతా ఒకే తలములో (Being an the same existance) ఉండటమే కాని వీటి యొక్క ఉచ్ఛస్థాయిలోని ఇతర గ్రహాలు మన భౌతిక ఇంద్రియాలకు అందే స్థాయిలో లేవు. ఈ అదృశ్య గ్రహాలు ఒక విచిత్ర పద్ధతిలో మనిషిలోని 7 తత్త్వాలకు (Principles carrespond) అవుతాయి. ఈ 7 మూడు ఇంద్రియ గమ్య తలాలలోను (Material planes) ఒక ఆత్మిక తలములలోను (Spiritual plane) ఉంటాయి. ఇవి (7 తత్త్వములు) మానవుల్ని మూడు ఉపాధులుగా ఒక ఆత్మిక వాహనముగా ఉపయోగపడతారు.

మానవుని తత్త్వములు గ్రహముల విభజన



భూమిని (Earth) మిగతా గ్రహాలను Globes అంటారు. మన పృథ్వి 7 గ్రహముల శ్రేణిలో ఒకటి. ఈ 7 గ్రహముల శ్రేణిని శృంఖల Chain అంటారు. భూమి ఈ శృంఖల (Chain) లో ఉన్న గ్రహాల అన్నిటి కంటె ఎక్కువ సాంద్రత (Meterial లేక భౌతిక) గల గ్రహము

భూమి శృంఖల [Chain] కి సంబంధించిన భూమి + మిగతా 6 గ్రహముల విభజన ఇతర లోకాలలో ఈ విధంగా వుంది.

1) క్రింది మానసిక స్థాయి [సరూప] గ్రహాలు

2) కామస్థాయి గ్రహాలు

3) భౌతిక గ్రహాలు

అన్ని శృంఖలాల్లో Chains గ్రహముల కూర్పు పై విధం గానే ఉండదు.

సరూప స్థాయిలో ఉన్న గ్రహముల అంతకంటే క్రింద స్పందన లకు లొంగే (Tune) పదార్థము (Matter) లేదు అని అర్థము అనగా క్రింది స్థాయి మానసిక స్పందన వరకే గ్రహిస్తుంది. అలాగే "కామ" తలానికి చెందిన గ్రహములో అంతకంటె తక్కువ (Coarse లేక dense) కంపనాలను గ్రహించలేదు. అక్కడ భౌతిక పదార్థము వుండదు.

ప్రతి లోకములోను ఉన్న గ్రహానికి, దాని కంటె సూక్ష్మకణాలు గల (Finer Matter) సహచర గ్రహము (Counter part) పై లోకాలలో ఉంటుంది. ఉదాహరణకి భౌతిక గ్రహానికి కామ, సరూప, అరూప, బుద్ధి ఆత్మ "పదార్థము" లో కూడిన 6 సహచర కోశాలు మనిషికి వున్నట్లు గానే వుంటాయి.


కామమయ జగత్తులో వున్న గ్రహానికి సరూప మనస్సు నుండి ఉన్న పై 5 కోశాలు వుంటాయి.



దీనిని దిగువ చూపించిన విధంగా అర్థం చేసుకోవచ్చు

| | స్థూల గ్రహానికి | కాలమయ గ్రహానికి |
|---|---|---|
| | సహచర కోశాలు | |
| 1. ఆది | ○ | ○ |
| 2. అనుపాదిక | ○ | ○ |
| 3. ఆత్మ | ○ | ○ |
| 4. బుద్ధి | ○ | ○ |
| 5. ఉచ్ఛ లేక అరూప మనస్సు | ○ | ○ |
| క్రింద లేక సరూప మనసు | ○ | ○ |
| 6. కామ | ○ | ○ |
| 7. స్థూల | ○ | ○ |

కాని ఈ సహచర కోశాలు వేరుగా చోటులో స్థలము ఆక్రమించవు. గ్రహము ఆకాశంలో ఏ స్థలాన్ని ఆక్రమిస్తుందో అక్కడే మిగతా సహచర గ్రహాలు (లేక కోశాలు) వాటి స్పందన అవధిని బట్టి విస్తరించి ఉంటాయి. ప్రతి ఉచ్ఛ స్థాయిలో ఉన్న గ్రహము క్రింది గ్రహమును తనలో ఇముడ్చుకుంటుంది.




భౌతిక విజ్ఞాన విద్యార్థులకు స్థూల కణాలలో కూడ పదార్థము ఒక దానినొకటి స్పర్శించుకొనవు అని తెలుసు పరమాణువులో 99% శూన్య ప్రదేశమే. అందువల్ల ఇతర స్థాయిలోని కణాలు పరస్పరము కలిసి ఒకే చోట ఉండటానికి వీలౌతుంది [Inter penetration of different - grades of matter from physical to Adi] అందువల్ల నిజానికి పృథ్వి లాంటి భౌతిక గోళము (గ్రహము) వాస్తవానికి 7 పరస్పరము పంధింప బడిన [Inter penetratory] లోకముల కూటమి వీటినే 7లోకాలు అన్నారు అలాగే భూమిని 'ఆది' అనుకుంటే 7 క్రింది లోకాలు ఉన్నాయి. ఇవే 14 భువనాలు కాని మనకు పై 7 లోకాలలోనే ప్రస్తుత అధ్యయనంలో అవసరం వుంది.




| | ఊర్ధ్వలోకాలు | | అధోలోకాలు | |
|---|---|---|---|---|
| ఆది ↓ | సత్యం | — | పాతాళము | స్థూల ↑ |
| | తపః | — | మహాతలము | |
| | జనః | — | తలాతలము | |
| | మహః | — | రసాతలము | |
| | స్వః | — | సుతలము | |
| | భువః | — | వితలము | |
| | భూః | — | అతలము | |
| స్థూల | | | | ↓ (ఆది) |

ఈ అధో లోకాలలో మహా నాగరాజులు విహారము చేయు చుందురు. నాగము అనగా ఖనిజాదులలో జలము సహాయముగా ప్రవాహ రూపమున ప్రసరించు మహాచైతన్యములు

(ఆది) అధోలోకములో వీరికి కామ గమనము ఉంది. మన దేహమందు రక్తనాళములుగా పని చేస్తుంది.

భూ పద్మము :

పురాణాలలో భూమి దాని సహచరిత గ్రహములను ద్వీపములుగా వర్ణించారు.



పై చిత్రములో బిందువు గోళము వృత్తములు దాని సహచర ద్వీపములు. ప్రతి వృత్తము దాని మధ్యనున్న ఖాళీ ప్రదేశము సప్త సముద్రములు స + ముద్ర [With Seal] అనగా ఆ లోకపు లక్షణాలన్ని పుటికి పుచ్చుకున్న ఒక విశాల సజాతీయ స్థితి [Homogenlons Mass] ఈ సముద్రములో ఘనీభవించినటువంటి తత్త్వమును ద్వీపము అంటారు

1) బిందువు - జంబూ ద్వీపము-పృథ్వి జంబూ ద్వీపము తర్వాత మధ్య ప్రదేశము లవణ సముద్రము లేక విరాట్ భూతత్వము - అన్నమయ కోశము దీనిని ఉపయోగించుకొని లవణ సముద్రములో పృథ్వీ గ్రహము ఏర్పడింది.


2) దాని వెలపల వున్న వృత్తము కామమయ జగత్తు ఉన్న సహచర కోశము ప్లక్ష ద్వీపము దాని మధ్య వున్న ఖాళీ ప్రదేశము విరాట్‌జ్యోతి ప్రజ్వలన లేక యజ్ఞ విధానము ఖచ్చితమైన ఫలితాలనిస్తుంది.

క్షీరసాగరము విరాట్ బుద్ధిస్థాయి - క్రౌంచదీవము పురాణాలలో వర్ణింపబడిన సముద్ర మంథన సంఘటనల అతి పురాతన కాలములో బుద్ధిస్థాయి కంటె క్రింద తలాల ఏర్పడక ముందు ఆ తలములు ఏర్పడుటకు కావలసిన పరిస్థితులకు ప్రకృతిలో జరిగిన అద్భుత సంఘటనలకు పెరుగుట సముద్రము - (ఆత్మ) శాక ద్వీపము శుద్ధ జల సాగరము అనుపాదక స్థాయి

★



ఆదిశేషుడు




శేషుని లోక భూగోళ గర్భమైన పాతాళంలో వుండి చుట్టలు, చుట్టలుగా వ్యాపించి భూపద్మము యొక్క సప్త ద్వీపములు చివరి భాగంలో చుట్టూతా తన తేజస్సులో సర్వత్రా వ్యాపించి ఉండును. ఈ తేజస్సే పడగలు నారాయణ తత్త్వము [Fohat] 14 భువనాలలో వ్యాపించి దానిపై శాంతముగా పవళించి వుంటుంది. కామమయ జగత్ ఈ కణముల నుపయోగించి కామమయ గ్రహము ఆ జగత్తులో ఏర్పడింది. ఇది ఇక్షు సముద్రము. ఇది సరూప మూలకణాల - సముద్రము నుండి ఏర్పడుతుంది. సురాసముద్రము Christ వాటిని సురగా మార్చుతము సురాపానము వల్ల మానవ చేతనత్వము ఈ శాలలే ద్వీపము కంటె పై స్థాయికి ఎగరలేదు. అంటే

Mind కంటే పై స్థాయిలో నున్న ఉచ్చ స్పందనములు తట్టుకొనలేరు. అందువల్లనే సరూప మానసిక స్థాయి దాటాలంటే ఏ విధమైన సురాపానము పనికి రాదు. నేతి సముద్రము కుశద్వీపము ఋగ్వేదమున 164 సూక్తములలోని మొదటి సూక్తములో ఘృతపు అనగా నీపున నెయ్యి పులమ బడిన వాడు ఒకడు వున్నాడు. అతడు అగ్నియే ఇక్కడ సరూప స్థితిలోని దంతా అగ్నిలో హోమము చేయబడిన తరువాత కాల్చల

ద్వీపము నేతి సముద్రంలో అరూప స్థితిలో కుశ ద్వీపముగా మారుతుంది (An island of ideatious) యజ్ఞవిద్య అంటూ కూడా కుశ ద్వీపం నుండి అరూప స్థాయి ఆలోచనలను శాల్మలా, ప్లక్ష, జంబూ ద్వీపము స్థాయిలోకి తెచ్చుట, లేక జంబూ, ప్లక్ష, శాల్మలా స్థాయిలోని స్థూల సూక్ష్మ కారణ స్థితిలోని పదార్థముల రూపుమార్చి నూతన ఆలోచనలకు (విచారక్రాంతి) తగిన స్థితి అరూప మానసిక స్థాయిలో (కుశద్వీపంలో) కలిగించుట ఈ రహస్యమును తెలిసికొని గుప్తవిద్యలో ఒక శృంఖల [Chain] లోని గ్రహములు A, B, C, D, E, F, G గా గుర్తిస్తారు.

పృధ్వీ శృంఖలలోని ఈ 7 గ్రహాలు క్రింది విధంగా అమరి వుంటాయి.





## Rounds పరిభ్రమణములు !


ఒక శృంఖలలో 7 గ్రహములు ఉన్నా, అన్నీ ఒకేసారి సక్రియంగా వుండవు సాధారణముగా ఒక గ్రహమే శృంఖలలో సక్రియంగా వుండి, మిగతా అనిద్రాణ స్థితిలో వుంటాయి. మొదట A గ్రహము జాగృతమై తన పరిధిలో జీవిత పరిణామానికి తనవంతు పని పూర్తి చేస్తుంది అది లయము నొంది B గ్రహానికి తర్వాత "పని" కొరకు జీవిత



ప్రవాహాన్ని [Life Wave] ని అందజేస్తుంది. అప్పుడు B గ్రహము సక్రియత నొందుతుంది. అది లయస్థితి నొంది 'C' గ్రహానికి తదుపరి C పరిణామ క్రమానికి జీవిత ప్రవాహాన్ని అందజేస్తుంది. ఈ విధంగా 7 గ్రహాలు ఒకదాని తర్వాత నొకటి సక్రియత నొందే కాలమును ఒక పరిభ్రమణ [Round] అంటారు.




ఇలాగే G వరకు వచ్చిన "జీవన ప్రవాహము" కొంతకాలం లయ స్థితితో వుండి మళ్ళీ అదే శృంఖలలోని మొదటి గ్రహం A లోకి ప్రవేశిస్తుంది ఈ విధంగా 7 పరిభ్రమణములు పూర్తి అయితే ఒక శృంఖల [Chain] అంటారు. ఆ శృంఖలకు గ్రహములలో అతి ఎక్కువ భౌతిక (సాంద్రత) గల గ్రహము పేరుతో పిలుస్తారు. మన 7 గ్రహముల శృంఖలకు అందువల్లనే పృథ్వీ శృంఖల [Earth Chain] అని పేరు




పృథ్వీ శృంఖల యొక్క 7 పరిభ్రమణాలు ఇందు 49 గ్రహముల కాలము Globe Periodsవుంటాయి

శృంఖలలో Chains : ఒక శృంఖలలో 7 గ్రహాలు వాటికి 7 సక్రియ కాలములు ఉంటాయని అందువల్ల 49 గ్రహ - కాలములు, ఒక శృంఖలా కాలము Chain period అంటారు. అని తెలుసుకున్నాము. ఒక శృంఖల కాలము పూర్తి అయిన తర్వాత దాని గ్రహములు పూర్తిగా Disintegate అయి వాటి ద్వారా తిరిగిన "జీవిత ప్రవాహం" పరిణామాలను పొందు తరుచుకున్న కణములతో 7 నూతన గ్రహముల నిర్మాణం జరుగుతుంది.


మళ్ళీ ఈ నూతన 7 గ్రహాలలో 7 పరిభ్రమణాలు చెంది ఈ శృంఖల విలీనమైన మరియొక శృంఖల ఏర్పడుతుంది.

ఇలాగ 7 సార్లు 7 శృంఖలములో ప్రతి దానిలో 7 గ్రహములు ప్రతిసారి పరిభ్రమణ కాలములో సక్రియముగా వుంటాయి.

ప్రతి నూతన శృంఖల "ఆత్మ" స్థాయిలో మొదలయి 2, 3, 4, వ శృంఖలలో పూర్తి భౌతికతను సాధించి మళ్ళీ 5, 6, 7, శృంఖలలో మళ్ళీ ఆత్మ స్థాయికి చేరుకుంటాయి.



పృథ్వీ శృంఖల యొక్క 7 శృంఖలములను (Chains) దిగువ చూపబడినవి.




7 శృంఖలములను (7 Chains) ని కలిపి పథకము (Scheme) అంటారు. పైన పృథ్వీ పథకము (Erath Chain) యొక్క 7 శృంఖలములు చూపబడ్డాయి.

మొదటి శృంఖలములో

రెండు గ్రహములు — ఆత్మ పదార్థముతో
రెండు గ్రహములు — బుద్ధి పదార్థములో
రెండు గ్రహములు — అరూప మనః పదార్థముతో
ఒక గ్రహము — సరూప మనః పదార్థముతో

7 గ్రహాలు ఏర్పడతాయి.

ఇక్కడ 7 పరిభ్రమణములు చెంది
మొదటి శృంఖలా కాలము (Chine Period)
సమాప్త మయ్యాక 7 గ్రహాలు పూర్తిగా
అంతరించి రెండవ శృంఖలకు మూల కణాలుగా ఏర్పడుతాయి.

రెండవ శృంఖలలో
ఒక స్థాయి క్రిందకు దిగుతాయి. ఇందులో రెండు గ్రహాలు బుద్ధి తుల పదార్థము.

రెండు గ్రహాలు అరూప మనస్సు పదార్థము

రెండు గ్రహాలు సరూప మనస్సు పదార్థము

ఒక గ్రహము కామ పదార్థములోను 7 గ్రహములు ఏర్పడ్డాయి. 3, 4, శృంఖలా మాలలలో గ్రహములు ఇంకా క్రింది తలాలకు దిగుతాయి.

ఈ విధంగా వృద్ధి పథకములోని 7 శృంఖలాలలోని 49 గ్రహములను చూస్తే

4 ఆత్మ పదార్థము

8 బుద్ధి పదార్థము

24 { 12 అరూప (ఉచ్ఛ మనస్సు) పదార్థము

12 సరూప (క్రింది మనస్సు) పదార్థము }

8 కామ లేక ప్రాణ పదార్థము

5 భౌతిక పదార్థముతో

---

49 గ్రహములు ఏర్పడతాయి.

---

ఇక్కడ గమనించవలసినది ఏమిటంటే

[I]

1 నుండి 5 తలములలో - ఆత్మ, బుద్ధి, మనస్సు, కామ, స్థూల మొత్తం 49 గ్రహ కాలములలో 24 గ్రహ కాలములలో మానసిక స్థాయిలో వికాస క్రమం జరుగుతుంది. సుమారు సగ కాలము మనోమయ పదార్థములో Evolution జరుగుతుంది. మనోమయ తలమే రెండు భాగాలుగా విభజింపబడినది.

[II] ప్రతి శృంఖలలో, మనోమయ తలములో గ్రహాలు ఉన్నాయి ప్రతి శృంఖములలో (నాల్గవ దానిలో తప్ప)అరూప మరియు సరూప తలాలలో గ్రహాలు ఉన్నాయి.

దీనిని బట్టి వికాస క్రమములో, మనో తలము (Mental Plane) యొక్క ప్రాముఖ్యత తెలుస్తుంది. క్లుప్తంగా !



7 గ్రహాల కాలము (7 Glober Periods)

= ఒక పరిభ్రమణము One Round

49 గ్రహ కాలములు = 7 పరిభ్రమణములు

343 గ్రహకాలములు = 49 పరిభ్రమణములు = 1 శృంఖలా కాలములు

One Chain Period

= 7 శృంఖలా కాలములు

= 1 పరిణామ క్రమ పథకము (One Scheme of Evolution)

మొదటి మూడు శృంఖములలో ఆత్మ లేక జీవితము (Spirit of life) పదార్థలోని క్రిందకు దిగుతుంది ఈ కాలములో పదార్థము ఆత్మ మీద తన ఆధిక్యతను చూపిస్తుంది. (Matter dominater Spirit)

నాల్గవ శృంఖలలో ఆత్మ - పదార్థము సంతులన చెంది అనేక రకములుగా విభిన్న రూపాలు ధరిస్తుంది. ప్రతి మానవ శరీరంలో ఈ సంతులత కొరకు జరిగే ప్రయత్నాలను స్పష్టంగా గమనించవచ్చు.

చివరి మూడు శృంఖలలో (5, 6, 7) ఆత్మ ఆరోహణ మార్గంలో, తన ఆధిక్యతను పదార్థము మీద స్థాపించుకుంటుంది.

ఇటువంటి 10 పరిణామ క్రమ పథకాలు (10 Schemes of evolution) ఒక సౌర కుటుంబాన్ని నిర్మిస్తాయి.


ఇక్కడ గుర్తుంచుకొనవలసినది ఏమిటి అంటే, ఒక "పరిణామ క్రమ పథకం" లో 49 గ్రహాలు ఉన్నా, 7 గ్రహాలు మాత్రమే ఒక సారి సక్రియంగా ఉంటాయి. ఒక్కొక్క శృంఖలలో ఒక్కొక్కటి.

అందువల్ల ఒక సౌర కుటుంబంలో ఉన్న 10 పథకములలోనూ, మొత్తం 70 గ్రహాలు సక్రియంగా ఉంటాయి.

మన ప్రస్తుత సౌర మండలములోని, 10 పరిణామ క్రమ పథకాలు, వాటికి భౌతిక స్థాయిలో ఉన్న గ్రహముల పేర్లతో దిగువ ఇవ్వబడ్డాయి.

| సంఖ్య | పథకము Scheme | శృంఖల Chain | పరిభ్రమణము Round | భౌతిక గ్రహాల సంఖ్య |
|---|---|---|---|---|
| 1 | వల్కన్ | 3 | 6 (?) | 1 |
| 2 | శుక్ర | 5 | 7 | 1 |
| 3 | పృథ్వి | 4 | 4 | 3 |
| 4 | గురు | 3 | 2 | 1 |
| 5 | శని | 3 | — | 1 |
| 6 | యోరేనస్ | 3 | — | 1 |
| 7 | నెప్ట్యూన్ | 4 | — | 2 |
| 8 | | — | — | 0 |
| 9 | | — | — | 0 |
| 10 | | — | — | 0 |

మొత్తం సౌరకుటుంబమును, తన పది పరిణామక్రమ పథకాలలో 70 గ్రహాలతో కలిపి చూస్తే ఒక విచ్చుకున్న పద్మంవలె కనిపిస్తుంది.






భగవద్గీత నాలుగవ అధ్యాయం 1, 2, 3, శ్లోకాలలో జగత్ గురువు ఇలా అన్నాడు :

ఈ జ్ఞానమునే పూర్వం ఎప్పుడో సూర్యునకు బోధించాను సూర్యుడు మనువునకు చెప్పాడు. మనువు ఇక్ష్వాకునకు చెప్పాడు. ఇలా అనంత కాలముగా అనుశ్రుతముగా వస్తున్న యోగం, రాజర్షులందరూ ఎరిగినదే ఇటీవల అధికకాలం ఏర్పడ్డ పారంపర్యతా వినూతము వల్ల ఈ యోగం మరుగున పడింది. నీవు నా భక్తుడవు, హితుడవు కనుక ఈ రహస్య యోగమును నీకు చెప్పాను. ఇది ఉత్తమమైనదిగా తెలుసుకో.

---

5. At the fourth, the sons are told to create their images. One third refuses - two obey.

The curse is pronounced : They will be born in the fourth, suffer and cause suffering : This is the first war.

నాల్గవ దానిలో (Round) (a) పుత్రులు తమ వలె ప్రతిబింబములను తయారు చేయమని అడగబడినది. 2/3 వంతు అంగీకరించిరి. శాపము ఉచ్ఛారణ చేయబడింది. (b) వీరు నాల్గవ జాతిలో పుడతారు. బాధపడి, బాధ కలుగచేస్తారు. ఇది మొదటి యుద్ధము (c)

---

ఈ శ్లోకము యొక్క పూర్తి అర్థము, గుప్తవిద్య యొక్క Anthropogensis అవగాహన చెసుకుంటే గానీ కాదు. ఎందుకంటే ఈ శ్లోకానికి ఇంతకు ముందు చెప్పిన శ్లోకానికి మధ్య చాలా చాలా కాలం గడిచి పోయింది.

ప్రకృతిలో ఈ శ్లోకములో నాల్గవ అంకము మొదటిలో ఉంది. దీనికి ముందు మూడు అంకములు మళ్ళీ వెనుదిరిగి చూచుకోవాలి.

(a) ఇక్కడ "నాలుగు" అనే పదానికి 'Round' అని అర్థం చెప్పబడింది.

ఈ కాలంలోనే, తన నాగరికత, జ్ఞానము యొక్క అతి ఉచ్ఛ స్థితిలోనే నాల్గవ జాతి అయిన అట్లాంటియన్ జాతి భౌతిక - మానసిక-ఆధ్యాత్మికల మధ్య సరి చేయుటము (Adjustments) వల్ల రెండు విపరీత దిశలలో మానవజాతి విభజించబడినది.

1) దక్షిణ - లేక సవ్య (Right Hand) మార్గము

2) వామ - లేక అపసవ్య (Left Hand) మార్గము

ఈ విధముగా అప్పుడు White మరియు Black Magic కి విత్తనములు వేయబడ్డాయి. ఈ విత్తనములు కొంతకాలము నిద్రాణ స్థితిలో ఉన్నాయి. మన యొక్క ఈ అయిదవ జాతిలో మళ్ళీ మొలకెత్తాయి.

అప్పుడు పవిత్ర యువకులు (దేవతలు) తమను పోలిన జాతిని అభివృద్ధి పరచుటకు నిరాకరించారు. "వారు మాకు తగిన రూపముల్లో లేరు. వారు ఇంకా ఎదగాలి" అన్నారు.

వారు తమకంటె నిమ్నస్థాయిలో ఉన్న ఛాయలలో (Shadows or images) "రూపుట"కు ఒప్పుకోలేదు. ఆ విధంగా దేవతలలో కూడా స్వార్థ ప్రవృత్తి, అదిలోనే మొలకెత్తింది. వీరు కర్మ లిపికుల దృష్టిలో పతనము చెందారు.

అందువల్ల తర్వాత జన్మంలో వారు చాలా బాధలు పడవలసి వచ్చింది. ఈ శిక్ష దేవతల వరకు ఎలా వచ్చింది. అనేది Anthropogenises లో వివరంగా ఇవ్వబడింది.

ఆత్మానుభూతి ఒక విధమైన అచేతన బుద్ధాత్మక అనుభూతి (Negtive unconscious experience)అందుకే ఈస్థాయిని బౌద్ధులు శూన్యముగా వర్ణించారు. మన పరిణామ క్రమములో ఈనాడు మానవ జాతి సాధించగలుగుతున్నది. సమగ్రమైన స్వయం చేతన(complete or integral self conscious awareness) అందువల్ల ముక్తి లేక నిర్వాణము ఆత్మ యొక్క వికాస క్రమ యాత్రలోని భాగం కాకుండా మళ్ళీ తన మొదటి స్థితికి వెనుతిరిగి వెళ్ళటమే.



(b) శాపం ఉచ్ఛరించబడింది. అంటే ఒక వ్యక్తి లేక దేవుడు లేక ఉన్నతస్థాయికి చెందిన ఆత్మ దానిని ఉచ్ఛరించింది. అని కాదు చెడు ఫలితాలు ఇచ్చే కారణాలు ఏర్పడ్డాయి. అని ఆ కర్మల కారణాలు కొన్ని ప్రాణులు ప్రకృతి ధర్మాలను ఉల్లంఘించుట వల్ల, చెడు జన్మలు లభించుట అందువల్ల బాధలు సహజ పరిణామాలే శాపాలు కావు.

(c) అనేక యుద్ధాలు జరిగాయి ...... ...సవరించటానికి జరిగే తర్జన భర్జనలు ఆత్మికముగా విశ్వస్థాయిలో, ఖగోళస్థాయిలో వ్యక్తిగత స్థాయిలో ఈ Adjustments జరగటానిక అనేక "యుద్ధాలు" అనేక స్థాయిలలో జరిగాయి. జరగాలి.

శక్తులు లేక శుద్ధ సత్వములు (Pure essnce) సృష్టి చేయమని" అడుగబడ్డాయి. ప్రజనన ప్రక్రియ ప్రకృతిలో చాలా నిగూఢమైన రహస్యము అది ఒక దైవీ క్రియ, ఒక అతిగొప్ప ఆధ్యాత్మిక రహస్యము కొంతమంది దేవతలు ఈ విధముగా "భౌతిక" మానవ సృష్టికి ఒప్పుకోలేదు. వారు ఒక గుడ్డి నియమాన్ని పాటించక తమ వ్యక్తిగత ఇచ్ఛా స్వాతంత్ర్యము ప్రకటించి ఎదురు తిరుగుతారు అప్పటినుంచి మానవుడు దేవతలు కూడా "కర్మ నియమానికి" ఒకే లాగా లోనైయ్యారు.

నిజానికి ఈ తిరుగుబాటు చేసిన దేవతలే ఇప్పుడు కర్మఫలం సవరణకు భౌతిక మానవునికి దైవ మానవునిగా చేసే బాధ్యత తీసుకొనుటయే గాక ఈ సుదీర్ఘ మహాకల్ప ఆధ్యాత్మిక జీవితానికి నియమాలను ఇచ్చి అతడిని అజ్ఞానపు పాపం నుంచి ఉద్ధరించి, తద్వారా మృత్యువు నుండి రక్షిస్తారు. అదే పృథ్వి విశిష్టత (ఈ విధమైన పరిణామాలు ఇతర గ్రహ మాలికలో ఏర్పడలేదు. ??)

6. The older wheels roated downwards and upwards.........The mothers spawn filled the whole There were battles fought between the creators and the destroyers and battles fought for space; The seed appearing and reappearing continuously.

బడుతుంది కలుస్తాయి. ఏకత్రిత మవుతాయి. ఆకాశంలో పెదజల్లబడతాయి. ఈ విధముగా భావి ప్రపంచ విత్తనాలు తరచు ఢీకొని తోక చుక్కలుగా మారతాయి. తరువాత యుద్ధాలు చిన్న దెబ్బలాటలు మొదలవుతాయి. పెద్దవి చిన్న వాటిని ఆకర్షించుకుంటాయి. మిగతావి వికర్షించుకుంటాయి. చాలా నశిస్తాయి. మిగిలినవి శక్తివంతమైన సహచరుల ద్వారా మింగివేయబడతాయి. తప్పించుకున్నవి ప్రపంచాలుగా మారుతాయి.

పురాణాలలో ఆకాశంలో జరిగిన అనేక యుద్ధాలు పైన చెప్పిన సంఘటనల అలంకారిక (Metaphoric) వర్ణనలే.

"శబ్దము ఆకాశము యొక్క లక్షణము. అది వాయువును సృష్టిస్తుంది. దాని లక్షణము స్పర్శ ఆది ఘర్షణ వల్ల కాంతిని, రంగును సృష్టిస్తుంది."

భూమి యొక్క రెండు ధృవాలలో ఒకటి బ్రహ్మాండము నుంచి కావలసిన 'శక్తులను' గ్రహించి రెండవ దాని నుంచి అధికమైన శక్తిని బయటకు నెట్టివేస్తుంది. అది కనుక జరుగకపోతే భూమి ఎప్పుడో విభిన్నమైయ్యేది. ధృవ కేంద్రాల వద్ద శబ్దం కాంతిని నిరంతరము చూడవచ్చు.

7. Make thy calculations, O Lanoo, if thou wouldst learn the correct age of the small wheel Its fourth spoke is our mother. Reach the fourth 'FRUIT' of the fourth path of knowledge that leads to Nirvana, and thou shalt comprehend, for thou shalt see.........


నీ గణన చేసుకో ఓ లానూ! నీ యొక్క చిన్న చక్రము యొక్క నిజమైన వయస్సు తెలుసుకోవాలంటే (Chain) మన తల్లి (పృధ్వి) దాని యొక్క 4వ ఇరుసు (a) నిర్వాణానికి తీసుకు వెళ్ళె నాల్గవ జ్ఞాన మార్గములోని 4వ ఫలాన్ని చేరుకో, అప్పుడు నీకు అర్థము అవుతుంది. ఎందుకంటే నీవు చూడ గలుగుతావు కనుక (b)



పాత చక్రములు పైకి, క్రిందికి తిరిగాయి. (a) తల్లి యొక్క Spawn అంతటిని ఆక్రమించుకొంది. సృష్టి కర్తలు వినాశకారుల మధ్య యుద్ధాలు జరిగాయి. విత్తనాలు బహిర్గతమవుట, మాయమవుట నిరంతరము జరిగింది. (b)

(a) పాత గ్రహాలు ఉచ్ఛస్థితికి, ఉచ్ఛస్థితిలో ఉన్న గ్రహాలు తర్వాత Rounds లో క్రిందికి అలా గమనము జరుగుతూనే ఉంది.

మనిషి యొక్క 7 రకాల చేతనత్వ స్థాయికి, 7 లోకాలు లేక తలాలకి అంతర్గత (Corresponding) సంబంధం ఉన్నది.




వ్యక్తి తనలోని పై మూడు చేతనత్వ స్థితులను విశ్వంలోని ఆ మూడు సర్వోచ్ఛ లోకాలకు అనుసంధానము చేసుకోవాలి. దానికి ముందు తనలోని ఆ మూడు స్థానాలను సక్రియం చేసుకొని జాగృతం చేసుకోవాలి.

(b) విత్తనములు అంటే జగత్ విత్తనములు, జగత్తుల ఉత్పత్తి గుప్తవిద్య ఇలా చెప్తుంది.

కేంద్రియ సూర్యుడు Fohat ను ఆది ధూళి కణములను (Primordial dust) గోళములను తయారు చేయుటకు ప్రేరణ ఇస్తుంది. వాటికి ఒక దానికి ఒకటి ఢీకొనే మార్గాలలో దిశ లేక గతి ఇవ్వ

(a) చిన్న గ్రహము అనగా గ్రహమాలిక (Earth Chain) భూమి దీనిలో 4వ గోళము దీని మీది సూర్యుని యొక్క వేడిగా (ధనాత్మక) వున్న శ్వాస తిన్నగా ప్రభావము చూపిస్తుంది.

గ్రహముల యొక్క మూల భూతమైన మార్పులు క్రింది విధంగా వివరించవచ్చు.

1) సజాతీయ (Homogeneons) 2) మెరుస్తూ గాలివలెనున్న స్థితి (Goseous, acriform and radiant)
3) పెరుగువలె (Curd like nebulac) 4) సూక్ష్మ పరమాణువు వలె (atomic etherial) గతి మొదలవుతుంది అందువల్ల విభిన్నత్వము కూడా మొదలవుతుంది.
5) విత్తనము వలె, అగ్నివలె, [germinal fiery] - విభిన్నత్వం ఉన్నప్పటికి రాబోయే భూత ముల [Elements] విత్తవముల వలనే వుంటాయి. వీటికి భూమి మీద పూర్తిగా అభివృద్ధి చెందిన తరువాత 7 స్థాయిలలో ఏర్పడతాయి.
6) నాలుగు విధములు, శాష్పరూపము-భవిష్యత్ పృధ్వి;
7) చల్లగా ఆధారపడి వున్నది - జీవితము కాంతి సూర్యుని మీద

దీని వయస్సు పృధ్వి యొక్క జీవిత కాలము శిష్యుని గణించమని ఈ శ్లోకము చెప్తున్నది కాని మహాకల్పము గురించి కాని, చిన్న యుగముల గురించి కాని ఏ విధమైన అంకెలు బహిర్గతము చేయటానికి పరమ గురువులు ఒప్పుకోవడం లేదు. గనుక ఇది కష్టమైన పని

"పాత చక్రములు ఒక శాశ్వత కాలము Eternity మరియు సగము శాశ్వత కాలము తిరిగినాయి. అని మాత్రమే చెప్తుంది.'' మనకు ఒక Eternity అంటే బ్రహ్మయొక్క ఆయుష్షులోని 7వభాగమని తెలుసు కాలగణము కోసము గుప్తవిద్య ఇచ్చే కొన్ని సూత్రములు 1) సప్తవిధ విభజన 2) చక్రియ సిద్ధాంతము, (ఉత్పత్తి, స్థితి, లయమగుట) 3) వికాస పరిణామములోని ద్వంద్వము. ఇది చేతనత్వమును దాని వాహనములను కూడా ప్రభావితం చేస్తుంది.



1) సప్తవిధ విభజన :-

భౌతికము గాను, మానసికముగా కూడా సౌరమండలము నుంచి పరమాణువులు వరకు ఏడు ఏడు తలాలలో కాని రకములుగా కాని విభజించబడతాయి. Mondelief Ma er పరమాణువులలో ఈ వర్గీకరణ చేశారు. ప్రతి ఏడు పరమాణువుల తరువాత తిరిగి అదే రకము ఇంకా స్త పై స్థాయిలో అటువంటి లక్షణాలనే సూచిస్తుంది. పరమాణువుల ఈ సర్పిల [Spiral] గతి ఏడు పెద్ద చుట్టల [luring] తీసుకుని ఒక చిన్న మెలిక తీసుకుని (వీటిని Rare earth మూలకాలు అంటారు.) తిరిగి మూడు చుట్టలు తీసుకుని Uraniom దగ్గర ఆగిపోతుంది. ఒక విచిత్ర విధముల ఈ 7 అనే సంఖ్య జగన్నిర్మాణములో కనిపిస్తుంది. గ్రహ శృంఖలలు [Planetany Chains] గ్రహ భ్రమణములు [Rounds] గ్రహముల యొక్క మార్పు, గ్రహము మీద పరిణామము చెందెజాతులు ఏడు అనే సంఖ్య మీద ఆధారపడి యుంటాయి.

2) చక్రీయ సిద్ధాంతము : [The Law of Cycles]

ఈ నియమం ప్రకారం పైన చెప్పిన 7 విభజనలలో మొదటి మూడు క్రింది వైపుకు వెళ్ళే అధోగామి పరిణామములు అందచేస్తాయి. స్పష్టమైన ఆకృతి లేనివి, స్పష్టమైన ఆకృతి దాలుస్తుంది.

| | |
|---|---|
| ఇటువంటి 71 మహా యుగముల కాలము | 43, 20, 000 |
| ఒక మనువు యొక్క శాసన కాలము | ×71 |
| | 30,67,20,000 సం॥ |
| 14 మనువుల శాసన కాలము : | |
| 994 మహాయుగములు పడుతుంది. | ×14 |
| | 429,40,80,000 సం॥ |
| ప్రతి మనవు యొక్క కాలానికి మధ్య ఉన్న సంధి కాలము 6 మహా యుగానికి ఈ విధముగా 14 మనువులు పాలించే మహాయుగము, ఒక సహస్రము (1000) | 2,59,20,000 సం॥ |

ఒక కల్పానికి సమానము. అనగా బ్రహ్మ యొక్క

| | |
|---|---|
| ఒక పగలుకు సమానము. | 432,00,00,000 సం॥ |
| బ్రహ్మ యొక్క ఒక రాత్రి | 432,00,00,000 సం॥ |
| బ్రహ్మ యొక్క పూర్తి రోజు | 864,00,00,000 సం॥ |
| ఇటువంటి 360 రోజులు బ్రహ్మకు | ×360 |
| ఒక సంవత్సరము | 3110,40,00,00,000 సం॥ |
| ఇటువంటి 100 సం॥ బ్రహ్మ యొక్క కాలము । లేక మహాకల్పము | ×100 |
| | 311040,00,00,00,000 |

B) ఒక పరిభ్రమణ Round యొక్క కాలము

ఒక గృహ శృంఖలలో [One planetary Chain]

7 పరిభ్రమణాలకు పట్టే కాలము ! ఇది

| | |
|---|---|
| బ్రహ్మ యొక్క ఒక పగలుకు సమానము | 432,00,00,000 సం॥ |
| అందువల్ల ఒక పరిభ్రమణమునకు [One Round] పట్టే కాలము | ÷7 |
| | 61,71,00,000 సం॥ |

(c) ఒక గోళము లేక గ్రహము మీద పట్టే కాలము ।

One Globe Period :

ఒక Round కి ఇంకొక Round కి మధ్య సమాన కాల వ్యవధి గల "లయ కాలము" వస్తుంది. అందుచేత 7 గోళములలో కలిపి (అనగా ఒక పరిభ్రమణ యొక్క కాలములో) ప్రక్రియ పరిణామ కాలము [B]లోని కాల పరిణామమునకు సగం ఉంటుంది

| | |
|---|---|
| 7 గోళములలో ప్రక్రియ కాల పరిమాణము | 61,71,00,000 |
| | ÷2 సం॥ |
| అందువల్ల ఒక గోళము లేక | 30,85,50,000 సం॥ |
| గ్రహము యొక్క సక్రియంగా ఉండే కాలము | ÷7 |
| | 4,40,00,000 సం॥ |



స్తం జరిగే పరిణామక్రమ విశేషాలు క్రింది విధంగా తెలుపవచ్చు.

1) విశ్వం మొత్తం అనేక సమూహాలతో నిర్మించబడి వుంది.
2) సౌర సమూహాలు అనేక సౌరమండలములలో నిర్మించబడి ఉంటాయి.
3) సౌరమండలముల (మనలాంటి వ్యవస్థ) ఒక సూర్యుడు పది Planetary schemes (గ్రహ పథకము)తో ఏర్పడి ఉంటుంది భౌతిక గ్రహాలు ఆ గ్రహ పథకములోని అతి ఎక్కువ సాంద్రత గల గ్రహములు.
4) ఒక Planetary scheme ఏడు క్రమికChains[శృంఖలాలు] ప్రతి Chain లోను 7 గ్రహాలుంటాయి.
5) ఒక Chain లో 7 క్రమిక Rounds [పరిభ్రమణములు] ఉంటాయి.
6) ఒక Round లో 7 గ్రహాలుంటాయి.
7) ఒక గ్రహ కాలములో (Globe world Period లో) 7 మూల జాతులు (Root races) ఉంటాయి.
8) ప్రతి మూల జాతిలో 7 ఉపజాతులుంటాయి.
9) ప్రతి ఉపజాతిలో అనేక దేశాలుంటాయి.

(B) దీక్షకు (Initiation) నాలుగు శ్రేణులు చెప్పబడ్డాయి.

1) స్రోతవన్నా 2) సకృత్‌గామిన్ 3) అనగామిన్ 4) అర్హత్

మనము నాల్గవ పరిభ్రమణము Roundలో ఉన్నాము.నాలుగు నిర్వాణానికి మార్గాలు కూడా ఇవే. అర్హత్ స్థాయిలో భూత, భవిష్య, వర్తమానాలను చూడగలిగిన ఇంకా అతడు మూడు ఉచ్చ భూమికలను దాటాలి. ఈ స్థితికి చేరుతున్న వ్యక్తులు ఈ అయిదవ మూల జాతిలో ఉన్న సాధారణ యోగికి ఈ మూల జాతి చివరిలో, 6వ జాతి, 7వ జాతికి లభ్యమవుతుంది. అందువల్ల ఈ మన్వంతరము పూర్తి అయ్యే వరకు దీక్షా మార్గమున వెళ్ళేవారు లేకరులు ఇరువురు ఉంటారు.

ఒకే "మహాగురువు" యొక్క **Direct silent guidence** లో అందరు గురువులు, దివ్యబోధకులు, మానవజాతి శిక్షకులు తొలి మానవ జాతి మార్గదర్శకులూ అయ్యారు. 'మహాగురువు' స్వయంగా ఏమీ పొందవలసిన అవసరం లేక పోయినా, తనని తాను, కొంతమంది ఎన్నుకోబడ్డ వారికి సహాయ పడుటకు ఈ 'మహాయజ్ఞం' (Supreme sacrifice) చేసుకొని తనను తాను నిర్మించుకున్న పదవిలో మన్వంతరము వరకూ అలాగే ఉంటాడు. పురుషసూక్తం అదే చెబుతుంది. గీతలో కూడా జగత్ గురువు ఇలా అంటాడు.

న మే పార్థాఽస్తి కర్తవ్యం, త్రిషు లోకేషు కించన।
నానవాప్త మవాప్తవ్యం, వర్త ఏవచ కర్మణి

3వ అధ్యాయం 22 శ్లోకం

నాకు ఈ మూడు లోకాలలోనూ చేయవలసిన పని ఏదీ లేదు. నాకు చెందనిది, నాచే ఆశించబడేది లేదు. అయినప్పటికీ నేను ఎల్లప్పుడు కర్మనాచరిస్తూనే ఉన్నాను.

**Carlyle** కంటే బాగా మనము చెప్పలేము. 'విశ్వంలో ఒకే ఒక మందిరం ఉంది. అది మానవ శరీరం దాని కంటె పవిత్రమైన స్వరూపం లేదు. మానవ శరీరం మీద మనం చేయి వేసినపుడు స్వర్గమునే మనం స్పృశిస్తాము."

## STANZA – VIII

వికాస క్రమాన్ని తెలుపుతూ, జీవితము యొక్క పరిణామ దశను మొట్టమొదటి మానవ అవతరణ వరకూ ఈ Stanza తెలుపుతుంది

1. Behold the begining of sentient formless life.

First the divine, the one from the mother – spirit; Then the spiritual; The three from the one, the four from the one, and the five from which the three, the five, and the seven. These are the three fold, the four fold downward; The "Mind - Born" sons of the first lord; the shining seven.

It is they who are thou, Me, Him, O Lanoo, they, who watch over thee, and thy mother earth.

రూప రహిత **Sentient** జీవిత ప్రారంభమును చూడు (a) మొదట దివ్యమైనది [వాహనము] (b) మాతృ - ఆత్మ ద్వారా ఒకటి; (c) తర్వాత బుద్ధికి, మూడు నుంచి ఒకటి (d) ఒకటి నుంచి నాలుగు : (e) మరియు అయిదు (f) వాటి నుంచి మూడు, అయిదు, ఏడు (g) ఇది త్రివిధ చతుర్విధమైనది. క్రింది వైపుకు మొదటి ప్రభువు యొక్క మెరిసే ఏడు, మానస పుత్రులు, వారే నాను, నేను, అతను ఓ లానూ: వారే నిన్ను నీ తల్లి భూమిని చూస్తూ ఉన్నారు.

(a) సృజనాత్మక దైవ శక్తులు గుప్తవిద్యలో 7 [4+3], 12 గొప్ప సమూహాలుగా, Zodiac యొక్క 12 చిహ్నాలుగా నమోదుకా బడ్డాయి. ఇప్పుడు ఆ 12 లో అభివ్యక్తి చెందిన 7, 7 గ్రహాలకు సంయోగము చెంది ఉన్నారు. ఇవి అన్ని కూడా అసంఖ్యకమైన దివ్య, అర్ధ దివ్య, భౌతిక శక్తులుగా విభజించబడతాయి.

ముఖ్యమైన శ్రేణులు చతుర్విధ, బ్రహ్మ, పరాపస్య లేక అయిదు ధ్యానీ బుద్ధులుగా చెప్పబడతారు.

సర్వోచ్ఛ సమూహాల, దివ్యజ్యోతుల లేక దివ్య అగ్ని శిఖలు [Devine Flames] లేక అగ్ని సింహాలుగా [Fiery lions] జీవిత సింహాలుగా 'Lions of life' Zodiac యొక్క సింహరాశి ద్వారా నిక్షేపముగా నింపబడ్డాయి.

(b) మొదటి వాహనము ఆత్మ - పరబ్రహ్మ నుంచి వేరు అయిన బ్రహ్మ. మొదటి శ్రేణి శక్తులు దివ్యమైనవి. [Devine].

(c) రెండవ శ్రేణి Celestial beings ఆకాశ, అగ్ని తత్వము లకు ఆత్మ - బుద్ధికి సంబంధించిన వారు.

[d] మూడవ శ్రేణి - ఆత్మ - బుద్ధి - మనస్సు స్థాయిలకు సంబంధించి త్రిపుటిగా [Traids] గా వర్ణింప బడుతుంది.

పై మూడు శ్రేణులు అరూప స్థితికి సంబంధించిన ప్రాణులు [లేక చేతనత్వ శక్తులు]

[e] నాల్గవ శ్రేణి చేతనత్వములు - రూపస్థాయిలో సర్వోచ్ఛ మైనవి.

ఇక్కడ అగ్ని, నీరు, వాయువు అని చెప్పబడేవి. పృథ్వి మీద ఉన్న తత్వములు కావు వాటి యొక్క చేతనత్వములు [Spirit] లేక తన్ మాత్రలు



[f] అయిదవ శ్రేణి చేతనత్వములో చాలా రహస్యమైనవి. ద్వారా సంకేతించబడి - మానవుని represent చేస్తుంది. ఇది Zodiac లో మకరరాశికి సంబంధించినది. పై నుంచి క్రిందికి అది నుంచి మనస్సు అయిదవ తత్వము.

[g] ఆరవ శ్రేణి - ఏడవ శ్రేణి చేతనత్వము మనిషి క్రిందికి శ్రేణికి చెందినది. ప్రకృతిలో దేవదూతలు [Nature spirit] భూతములు [Elements] మొదలగునవి.

ఈ విధముగా "జీవన ప్రవాహము" లేక "తరంగము" [Life wave] 7 స్థాయిలలో క్రిందికి దిగుతుంది.

2. The one ray multiplies the smaller rays. Life precedes form, and life survives. The last atom of form Through the countless rays proceedes the life - rays, the one, like a thread through many jewels.

ఒకే కిరణము చిన్న కిరణములను పోషించి చేస్తుంది. రూపానికి ముందు జీవితము [Life] మరియు స్థూల శరీరము తర్వాత కూడా అదే జీవితము ఉంటుంది అనేక కిరణాలలో అదే జీవన - కిరణము [Life - Ray] ఒకటి, అనేక పూసలలోని సూత్రము వలె

ఒకే ఆత్మ అనేక 'జన్మలు' తీసుకుని సంఘాత్మగా వ్యవహరించటం తెలుపుతుంది.

3. When the one becomes two, the three-fold appears, and the three are one; and it is our thread, O Lanoo, the heart of the man-plant called saptaparna.

ఒకటి రెండు అయినపుడు, త్రిపుటి బహిర్గతమవుతుంది. [a] ఆ మూడు ఒకటే అదే మన సూత్రము [Thread] O **Lanoo** సప్తవర్ణుడని చెప్పబడే మానవ వృక్షం యొక్క హృదయం

ఇక్కడ పృథ్వీ శృంఖల 7 గ్రహాలలో జరిగే పరిభ్రమణాలు, తద్వారా సృజనాత్మక శక్తులు చేసే పని అర్థం చేసుకోవాలి.

మొదటి పరిభ్రమణంలో ఖనిజాల్లో రెండవ దానిలో వృక్షజాతి, మూడవ దానిలో జంతువుల్లో పరిణామ దశ చేరుకొని 4వ Round మధ్యలో మనిషి [ఇతని క్రింది మూడు శరీరములు జంతు స్థాయిలోనే ఉంటాయి.] మనస్సు క్రమంగా ఆధిపత్యం వహిస్తుంది. అప్పుడు స్థూల, కామ, మనస్సు కాక బుద్ధి, ఆత్మ, అనుపాదక, ఈ ఆరును Synthasize చేసి ఆది పైపుకు 4 పరిభ్రమణములలోని 5, 6, 7 మూల జాతులలో ఎదుగుతాడు. దీని వివరాలు గుప్తవిద్య యొక్క రెండవ భాగంలో చాలా వివరంగా చెప్పబడతాయి.

4. It is the root that root that never dies; The three – Tongued flame of the four wicks, The wicks are the sparks, that draw from the three - tongued flame shot out by the seven their flame; The beams and sparks of one moon reflected in the running waves of all the rivers of earth.



మూలము ఎప్పుడూ చనిపోదు. నాలుగు వత్తులు యొక్క మూడు జిహ్వలు గల అగ్నిశిఖ (a) … …వత్తులే నిప్పు రవ్వలు అవి మూడు జిహ్వల అగ్నిశిఖనుండి తీసుకోబడతాయి వీటి "మంట" అయిన 7 నుంచి బహిర్గతమవుతాయి. ఒకే చంద్రుడి కిరణాలు, రవ్వలు (Sparks) భూమి మీద ప్రవహించే నదులు తరంగాలన్నిటిలో ప్రతిబింబిస్తాయి.

(a) ఎప్పుడు చనిపోని మూడు జిహ్వల అగ్నిశిఖ అనగా నాశనము లేని ఆత్మ - బుద్ధి - మనస్సు అనే త్రిపుటి లేక ఇది వరకు "పరిభ్రమణములు" పొందిన ఫలితముల సారం నాలుగు వత్తులు అరిపోయే మరణించే క్రింది నాలుగు శరీరాలు.

[b] ఏ విధంగా ఒకే చంద్రుడు అన్ని తరంగాలలో ప్రతిబింబిస్తాడో – ఒకే జీవాత్మ అన్ని శరీరాలలోను ప్రతిబింబిస్తుంది.

5. The spark hangs from the flame by the finest thread of fohat. It journeys through the seven worlds of maya. It stops in the first, and is a metal and a stone;It passes in to the second and be hold - a plant the plant whirls through seven changes and becomes a sacred animal, from the combined attributes of these, manu, the thinker, is formed who forms him? the seven lives, and the one life who completes him the fivefold lha and who perfects the last body? fish, sin, and soma............

"నిప్పురవ్వ" (Spark) అగ్నిశిఖలో అతిసూక్ష్మ Fohat (మూల ప్రకృతి) యొక్క సూత్రములో వేలాడుతూ ఉంటుంది ఇది 7 మాయా ప్రపంచముల నుండి ప్రయాణిస్తుంది.

(a) ఇది మొదటి దానిలో అగ్ని ఒక లోహము మరియు ఒక ఖనిజము అయి రెండవ దానిలో ప్రవేశిస్తుంది. ఆశ్చర్యం! – ఒక యొక్క 7 రూపాలలో సుడి గుండాలలో (Spiral evolution whirls) తిరిగి ఒక పవిత్ర జంతువు [b]

వీటి అన్నిటి యొక్క సమ్మిళిత సంస్కారాలలో "మనువు" ఆలోచించేవాడు, తయారు అవుతాడు. ఎవరు ఇతనిని తయారు చేస్తారు? ఒక జీవితములోనే 7 జీవితములు [c] ఎవరు ఇతనిని పరిపూర్ణుడుగా చేస్తారు? పంచవిధ "ల్హా" (LHA) చివరి శరీరమును ఎవరు Perfect చేస్తారు? చేప, పాపము మరియు సోమ [d]

[a] మాయలోని 7 ప్రపంచములు అనగా ఒక గ్రహ శృంఖల లోని 7 గ్రహాల్లో వాటి 7 పరిభ్రమణాల్లో లేక 49 సక్రియ పరిణామము నుండీ స్థావరాలు ప్రతి Spark (జీవాత్మ)కి ప్రతి మన్వంతరం మందు తిరిగి తీరుతాయి. 'Fohat యొక్క సూత్రము' – అన్ని స్థాయిలలోనూ చేతనత్వము అనుభూతులను ఏకత్రితము చేసుకుంటూ – జీవితమును కొనసాగిస్తూనే ఉంటుంది. "అగ్ని శిఖలో వెళ్ళేడే రవ్వ" – జీవుడు, ఇతడు మనసు దార్వా – "ఆత్మ – బుద్ధి" స్థాయికి తగిన సంస్కారములతో వెళ్ళుదుతూ ఉంటాడు.

[b] ఈ శ్లోకములో జీవనము [Life] యొక్క లేక [Spirit] యొక్క పరిణామ క్రమము [Series of evolution] చాల స్పష్టంగా చెప్పబడినది.

మొదటి Round లో మొత్తం ఖనిజ జగత్తు రెండవ Roundలో వృక్ష జగత్తు, మూడవ దానిలో జంతు జగత్తు 4వ దానిలో మనిషి, 5 లో బుద్ధి, 6 లో దేవత్వము 7 లో ఈ 6 యొక్క అద్భుత సమన్వయం

ప్రస్తుత పరిణామ దశకు వస్తే 7 పరిభ్రమణాలలో – ఖనిజ జగతు (మొదటి గ్రహ శృంఖల) తర్వాత రెండవ గ్రహ శృంఖలతో వృక్ష



జగత్తు మూడవ గ్రహ శృంఖలలో జంతు జగత్తు మరియు మానవ (జంతుస్థాయి) శరీర నిర్మాణం జరిగింది. మెల మెల్లగా పురుషుడు (Spirit) ప్రకృతి (Matter) మీద అధికారం సంపాదిస్తున్నాడు.

నాల్గవ శృంఖలలో పురుషుడు ప్రకృతి భుజము మీద కెక్కి (శిరస్సు ద్వారా శరీరమును నియంత్రణతో తెచ్చుకొనుట) పరిపూర్ణ మానవుడిని తయారు చేస్తాడు.

మొదట 2½ మూల జాతులలో పితరులు తమ స్వరూపాలను జంతువులలో పంపి నెమ్మదిగా వాటి వికారమైన అతి పెద్ద నియంత్రణ చేయలేని ఆకారములను అనుకూలంగా 1) కోత కోస్తారు ఈ విధంగా తయారు అయిన కామమయ శరీరాలలో Moned (పురుషోత్తముడు) స్వాయంభూవ మనువు నుంచి దిగిన మూల మానవులు లేక ప్రజాపతులు ఒక్కొక్కపుడు ఒక మూల జాతిని తను ముందే ఏర్పరచుకున్న నమూనాకి ఎంత దగ్గరగా తీసుకరావడానికి ప్రకృతిలో అన్ని వర్గాల శక్తులను (See stanzaiv) ఉపయోగిస్తాడు.

ఎవరు ఈ మనువును తయారు చేస్తారు? జీవితము దానిని తినే జన్మల [Life and reincerntions] పాపము, చంద్రుడు ఇక్కడ పాపము [Sin] అనే మాట వాడుట ఆశ్చర్యమే కాని పాపము;చంద్రుడికి రహస్యమయ సంబంధము వున్నది.

"భూమి తన ఆరుగురు Sisters లో కనిపిస్తుంది. అంటుంది. వేదము ఇది పృథ్వి శృంఖలములలోని గ్రహాలు. మొదటి 3 పృథ్వులు అవరోహణ క్రమంలో వుంటాయి. నాల్గవది భూమి ఇది ఒక విధంగా పరిణామ క్రమంలో Turning point చివరి మూడు పృథ్విలో సూక్ష్మ పదార్థములతో నిర్మింపబడి Spirit ఉన్నత మార్గంలో [Ascent] వెళ్తుంది.

భూమి శృంఖల మొదటి పరిభ్రమణ ఒక తత్త్వము లేక భూతము [Element] తయారు చేసింది. ఒకే ఆయామం గల ఆకాశం [One dimensional space]

రెండవ పరిభ్రమణం - అగ్ని, భూమి [fire and earth] తయారు చేసి ఆ పరిస్థితులకు తగిన జీవులను తయారు చేసింది. ఆయామాల గల ప్రాణాలు ! (Two dimewsianel species)

ఈ విధముగా ప్రస్తుతం మనిషి 5 ఇంద్రియాలు అభివృద్ధి పరచుకొని, ఆరవది అయిన సహజ దివ్య దృష్టి [Normal clair voince] వైపు అగ్రగపరుడు అవుతున్నారు.

పరిభ్రమణములలోకి మళ్ళీ వస్తే అగ్ని వాయువు, నీరు, పృథ్వి అనే నాలుగు తత్త్వములు [Elements] ఇప్పటికి పృథ్వి యొక్క వికాస క్రమములో కలుపబడ్డాయి. (రావలసిన లేక రూపు దాల్చవలసిన తత్త్వములను గుప్తవిద్యలో Etheric one, etheric two, etheric three అని నామకరణం చేశారు. ఇవి స్థూల భౌతిక తత్వములే కాని వాటి స్పష్టమైన అభివ్యక్తి జరుగలేదు.)

మొదటి పరిభ్రమణలో మొదటి అగ్ని శిఖలలో మండుతూ తర్వాత కొంచెం చల్లబడి, మెరుస్తూ ఛాయామయ [shadows] శరీరాలు గల దేవతా శక్తులు జంతువులు మున్నగునవి ఏర్పడ్డాయి.

రెండవ పరిభ్రమణలో మెరుస్తూ ఇంకా స్పష్ట భౌతికత వైపు మొగ్గు చూపిస్తూ మూడవ పరిభ్రమణలో మానవ జాతిగా రూపొందారు. వీరు 3వ పరిభ్రమణలో ఆకాము అనే మూలకమును [తత్త్వము] గుర్తించడం నేర్చుకున్నారు.

ఈ తత్త్వములు ఆ కాలములో, ఇప్పుడున్నట్లు కాక, అతి సూక్ష్మ కణాలతో మనం వూహించలేని లక్షణాలతో వుండేవి అసలు A, B, C గ్రహాలు భౌతికమైనవి కావు.

D గ్రహములో (పృథ్వి) Law of Correspondence, (అనురూపతల సిద్ధాంతము) ప్రకారము జరిగి పోయిన మూడు పరిభ్రమణాలలో ఇది వరకు జరిగిన వికాసక్రమము ఆ గ్రహములలో జరిగిన పరిణామాలు కూడ D గ్రహమునకు తన 4వ పరిభ్రమణలో అందివ్వబడతాయి.



పృథ్వీ గ్రహ శృంఖలలో [Earth planetary Chain] సరూప స్థాయిలోని గ్రహము (A) యొక్క ప్రాకాట్యం (Appearnce) వల్ల అంధకారంలో ఉన్నవి. వెలుగులోకి వస్తాయి. అంధకారం నుంచి వెలుగు ఏర్పడినది. కాని ఈ సంఘటన వల్ల మానవ జాతి అరూప స్థాయి నుంచి క్రిందకు దిగింది. కనుక అప్పటి వరకు ఉన్న అతీంద్రియ శక్తులను కోల్పోయింది.

సరూప మానసిక స్థాయిలో [The plane of concrete mind] కన్ను గ్రహించలేనిదే అంధకారం "చెవి" వినలేనిది నిశ్శబ్దం.

దీని తర్వాత 5వ పరిభ్రమణంలో ఆకాశం, ఒక తత్త్వంగా రూపొంది ఒక వాహనం, భౌతిక పదార్థంగా ప్రకటీకృత మవుతుంది. ఇప్పుడు వాయువులాగ అప్పుడు ఆకాశం అనుభవంలోకి వస్తుంది.

రాబోయే రోజులలో రసాయన శాస్త్రము జీవ నిర్మాణ శాస్త్రము చాలా అద్భుతమైన రహస్యాలను కనిపెట్ట బోతున్నారు.

వైజ్ఞానికులు మనము అనేక జీవరాసులు [bacteriatl] మధ్య జీవిస్తున్నాము. అని తెలుపుచున్నారు. గుప్తవిద్య ప్రకారం ప్రకృతి లోని అన్ని కణాలకు జీవము ఇచ్చే జీవము తీసుకునే లక్షణాలుంటాయి వాటి మధ్య ఏర్పడిన అనేక రకాల సంఘటన విఘటనల [Permation & Combinations] వల్ల సృష్టినిర్మాణం జరుగుతుంది. శక్తులు ప్రాణులు తమ పనులను నియమ బద్ధంగా కొనసాగించుటకు కారణమవుతుంది.

(d) కాని దీని అంతటికి చంద్రునకు సంబంధం ఏమిటి? చేప, పాపము చంద్రుడు అనే పదాలకు, జీవాలకు ప్రాణులకు ఏమి సంబంధం వుంది?

చేప, పాపము, చంద్రుడు (Fish, Sin, Moon) మనిషిలోని అమృతత్త్వ స్థాయిలోని త్రిపుటి - జీవాణువులలో కలసి అనేక రకాల "కోశాలు", లేక "శరీరాలను" ఏర్పాటు చేసుకుంటుంది. చంద్రుడు ఔషధములలోను కూడా రసకారకుడు స్త్రీలమీద తమ ప్రభావం వల్ల 'జన్మ'కు కారణం అవుతున్నాడు.